అక్టోబర్ - 2018 రూ.15/-


మహాత్మ గాంధీ

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

## 5 oct World Teachers' Day 2018

**THE RIGHT TO EDUCATION MEANS THE RIGHT TO A QUALIFIED TEACHER**



## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## విద్యాశాఖామంత్రితో ఫ్యాప్టో చర్చలు



## మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై ఆర్థిక కార్యదర్శి యం.రవిచంద్రకు ప్రాతినిధ్యం









## మధ్యంతర కౌన్సిల్ - ఏలూరులో







## NFWT జాతీయస్థాయి వర్క్‌షాప్ - కన్యాకుమారి






## రచయితల అభినందన సభ






# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

అక్టోబర్ - 2018

సంపుటి-44 సంచిక : 10



## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు** ప్రధాన సంపాదకులు

**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు

**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు

**సిహెచ్.శ్రీహరి** సంపాదకవర్గ సభ్యులు

**కె.నాగమల్లేశ్వరరావు** సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| ప్రజల స్వరాజ్యం సాధించే దిశగా... | - 05 |
| ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు | - 06 |
| సుశిక్షితులైన టీచర్లతోనే విద్యాహక్కు | - 07 |
| నవయుగ కవి చక్రవర్తి జాషువా | - 08 |
| మన చదువుల్లో కొరవడిన.... | - 09 |
| జాతీయ మహిళా ఉపాధ్యాయుల వేదిక | - 10 |
| యుటియఫ్ మధ్యంతర కౌన్సిల్ | - 11 |
| ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య.... | - 13 |
| ఛలో అసెంబ్లీ | - 14 |
| ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఆందోళన | - 15 |
| జిల్లా కేంద్రాల్లో ధర్నాలు | - 16 |
| ఓటర్ల నమోదుపై వర్క్‌షాప్ | - 17 |
| అక్రమ అరెస్టులకు నిరసనగా | - 21 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| డిఇఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు | - 24 |
| సదస్సులు - సమావేశాలు | - 31 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 38 |
| జి.ఐ.ఎస్. లెక్కింపు పట్టి | - 41 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**
A/c No.**34640201002 5027**
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 9494112533
: 0866-2973763

Website : **www.aputf.org.**
E-mail : **ikyopadhyaya1975@gmail.com**


# పరీక్షల సంస్కరణలు నీటిమీద రాతలేనా?

విద్యా విధానంలో మూల్యాంకనము కీలకమైన అంశము. విద్యార్థి నేర్చుకున్న దానిని అంచనావేసి విద్యార్థి స్థాయిని మెరుగుపర్చుకోవడానికి దోహదపడేదిగా మూల్యాంకనం ఉండాలి. కాని దురదృష్టవశాత్తు మన మూల్యాంకనం ఆ విధంగా ఉండటంలేదు. మార్కులే జీవిత పరమావధిగా, మార్కులు రాకపోతే ఆ విద్యార్థి ఎందుకు పనికిరానివాడుగా నిర్ణయించబడటం విచారకరం. ముఖ్యంగా విద్యారంగం కార్పొరేటీకరణ అయిన తర్వాత మార్కుల ప్రహసనం మరింత ఊపందుకుంది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో పాఠశాల విద్యలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) అమలులో వుంది. మార్కులకోసం అనారోగ్యకర పోటీ లేకుండా గ్రేడుల రూపంలో మూల్యాంకన ఫలితాలు ఇవ్వడమనేది దీనిలో ఒక అంశం. కార్పొరేట్ శక్తులు దేనినైనా తమకనుకూలంగా మార్చుకోవడంలో సిద్ధహస్తులు. మార్కుల స్థానంలో గ్రేడుల కోసం విద్యార్థుల మీద ఒత్తిడి పెరిగిపోయింది.

గ్రేడుల కేటాయింపులో ఇంటర్నల్ మార్కులు కీలకమైన అంశంగా ఉన్నాయి. విద్యార్థి ప్రాజెక్టుపని, వ్రాతపని, తరగతిలో స్పందన, ఫార్మేటివ్ పరీక్ష మార్కులను మదింపుచేసి 20 మార్కులకు ఇంటర్నల్ మార్కులు కేటాయించడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఖచ్చితమైన మూల్యాంకనం చేయబడి ఇంటర్నల్ మార్కులు కేటాయించబడుతున్నాయి. గ్రేడ్‌లతో వ్యాపారంచేసే కొన్ని కార్పొరేట్ పాఠశాలల్లో ఏ వెరపు లేకుండా విద్యార్థులందరికి ఇంటర్నల్‌లో పూర్తి మార్కులు రావడం గమనార్హం. అంటే ఆయా సంస్థల్లోని విద్యార్థుల అందరి స్థాయి ఒకేరీతిగా ఉందనుకోవాలా? కేవలం 10 జి.పి.ఎ. కోసం ఆ యాజమాన్యాలు ఆడుతున్న నాటకమా?

సాక్షాత్తు విద్యాశాఖమంత్రే ఎస్ఎస్‌సి ఫలితాలు విడుదల చేసిన రోజు ప్రైవేట్ పాఠశాలల్లో 10 జిపిఏ పొందిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని, ఆ విధంగా జరగడానికి కారణాలను ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారు. విచారణ కమిటీ వేశారా అంటే అదీ లేదు. విచారణ జరపకుండా అడ్డుకున్నది ఎవరు? అనేది పాలకులు బయటపెట్టాలి. కార్పొరేట్లు ప్రభుత్వంలో ఉంటే విచారణ కమిటీలు నిష్పక్షపాతంగా పనిచేయలేవని కాబోలు అసలు కమిటీలే వేయలేదు. పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకువస్తామని ప్రగల్భాలు ప్రకటనలకే పరిమితమైనాయి.

పరీక్షా విధానంలో సంస్కరణలు రావాలని, అంతర్గత మార్కులు తొలగించాలని, ఎస్ఏ-1 పరీక్షలలో ఆబ్జెక్టివ్ విధానం తొలగించాలని యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో ఎస్ఏ-1 పరీక్ష విధానంలో ఆబ్జెక్టివ్ పద్ధతి రద్దు చేయడం జరిగింది. అంతవరకు ఆహ్వానించదగినదే. అయితే అంతర్గత మార్కుల విషయంలో ప్రభుత్వ వైఖరే అనుమానాస్పదంగా వుంది. కార్పొరేట్ల ఒత్తిడికి తలొగ్గినట్లు కనిపిస్తోంది. గతంలో ఎఫ్ఏ పరీక్షల ఆధారంగా కేటాయించిన ఇంటర్నల్ మార్కులు ఇప్పుడు ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షల మధ్య విభజించి కేటాయిస్తామని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి పిల్లి కాదు మార్జాలం అన్న చందంగా వుంది. ఏ విధంగా అంతర్గత మార్కులు ఉన్నా అవి కార్పొరేట్ సంస్థలు తమకనుగుణంగా వాడుకొంటాయని తెలియందికాదు.

ఒక ప్రక్క కేంద్ర ప్రభుత్వం డిటెన్షన్ విధానం తీసుకువచ్చి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్యను దూరంచేసే ప్రయత్నం చేస్తుంటే, మరొక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని కునారిల్ల చేయడంలో దొందూదొందేగా వ్యవహరిస్తున్నాయి.

పరీక్షా విధానంలో సంస్కరణలు విద్యావేత్తలతో చర్చించి సమగ్రంగా తీసుకురాకపోతే ప్రభుత్వ మెడలు వంచి అయినా తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జాతీయం అంతర్జాతీయం

### పెట్రో ధరలపై దేశవ్యాప్త ఆందోళనలు

సెప్టెంబర్ 10న వామపక్షాలు, ఇతర పార్టీలు దేశవ్యాప్త బంద్‌కు పిలుపుఇవ్వడం తో పెట్రోల్ డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైలురోకో, రాస్తారోకో, ప్రదర్శనలు, ధర్నాలు జరిగాయి. పంజాబ్, బీహార్, కర్నాటక, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్, జార్ఖండ్, ఒరిస్సా రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. 21 ప్రతిపక్ష పార్టీలు ఈ బంద్‌కు మద్ధతు తెలిపాయి.

నేడు పెట్రోల్ ధర లీటరుకు 90 రూపాయలకు చేరింది. పెట్రోలు, డీజిల్ ధరలపై నియంత్రణ ఎత్తివేసిన నాటినుండి క్రమేపీ ఆయిల్ ధరలు పెరిగి సామాన్యుడి నెత్తిన భారం పెరగడం, ఆయిల్ కంపెనీలకు లక్షలకోట్లు ఆదాయాలు రావడం జరుగుతూ వుంది. 2014లో అంతర్జాతీయంగా ఆయిల్ ధర తగ్గినప్పటినుండి మోడీ ప్రభుత్వం తగ్గుదలను ప్రజలకు చేరనీకుండా ఎక్సైజ్ సుంకాలు పెంచడం మొదలుపెట్టింది. 2014-18 మధ్యకాలంలో ఎక్సైజ్ సుంకం 9 రెట్లు పెంచడం జరిగింది. 2018 బడ్జెట్‌లో ఎక్సైజ్ సుంకం, అదనపు ఎక్సైజ్ సుంకం కలిపి 8 రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కానీ రోడ్డు పన్ను పేరుతో లీటరుకు 8 రూపాయలు పెంచారు. ఎంత దగా! డీజిల్ రేట్ల పెరుగుదల ట్రాక్టర్లు, పంపుసెట్లు ఉపయోగిస్తున్న వ్యవసాయ దారులకు రోకటి పోటయింది. రవాణా ఖర్చులపై ఆయిల్ ధరల పెంపు పడడంతో సరుకుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. జిఎస్‌టి పరిధిలోకి పెట్రో ఉత్పత్తులు ఇకనైనా తీసుకురావాలనే డిమాండ్ ఊపందుకొన్నది.

### రైతులు మళ్ళీ మళ్ళీ రోడ్లపైకి

వ్యవసాయ సంక్షోభాన్ని రైతులు భరించగలిగినంత వరకూ భరించారు. భరించలేక, చితికిపోయి, బతకలేక పోరాటబాట పట్టారు. చారిత్రాత్మక నాశిక్-ముంబాయి రైతు మహార్యాలీ తర్వాత రైతులు మళ్ళీ మళ్ళీ రోడ్డెక్కుతున్నారు. ఈసారి ఉత్తరాఖండ్ హరిద్వార్ నుండి నేరుగా ఢిల్లీవైపుకు కదిలారు. కిసాన్ క్రాంతి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23న ప్రారంభమైన ర్యాలీ 30వేలమందితో ఉత్తర్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల మీదుగా అక్టోబరు 2కు ఢిల్లీలోని కిసాన్ ఘాట్ చేరుకొనేందుకు సాగింది. కానీ అక్టోబర్ 2న పోలీసులు బారికేడ్లు, జల ఫిరంగులతో రైతులను అడ్డుకొన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న తమను అడ్డుకోవడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భారత్ కిసాన్ యూనియన్ నేత నరేష్ మాట్లాడుతూ "మమ్మల్ని ఇక్కడ (యుపి-ఢిల్లీ సరిహద్దు దగ్గర) ఎందుకు ఆపారు? క్రమశిక్షణతో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్నాం. మా సమస్యల గురించి ప్రభుత్వానికి కాక ఎవరికి చెప్పాలి. పాకిస్తాన్‌కో, బంగ్లాదేశ్‌కో వెళ్ళిపోవాలా" అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ "రైతులను నగరంలోకి ప్రవేశించ నివ్వండి. వారిని ఎందుకు అడ్డుకొంటు న్నారని" పోలీసులను ప్రశ్నించారు.



సిహెచ్.శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని, ఋణాలు మాఫీ చేయాలని, పదేళ్ళు పైబడిన ట్రాక్టర్లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఈ ర్యాలీ చేపట్టారు.

### వెల్ డన్ స్కాట్‌లాండ్!

ఋతుకాల దారిద్ర్యం (Period Poverty) నుండి బాలికలను, మహిళలను విముక్తి చేసే గొప్ప పథకాన్ని స్కాట్‌లాండ్ ప్రభుత్వం ప్రారంభించింది. 6.8 మిలియన్ల డాలర్లు కేటాయించి స్కూళ్ళు, కాలేజీలు, యూని వర్శిటీలో ఆడ పిల్లలకు ఉచిత నాప్‌కిన్స్ అందించ నుంది. 3,95,000మందికి నెలనెలా ఎదుర్కొనే ఇబ్బంది నుండి ఉపశమనం కలుగించనుంది. గార్డియన్ పత్రిక ఈ విషయమై "25% మహిళలకు నెలనెలా Sanitory Productsను ఉపయోగించే స్థోమత లేదని" చెప్పడం గమనార్హం. ప్రపంచానికి దారిచూపే ఇటువంటి పని చేసిన మొట్టమొదటి ప్రభుత్వం స్కాట్‌లాండ్. వెల్‌డన్ స్కాట్‌లాండ్!!

### ఎందుకు ఫిన్‌లాండ్ విద్య అత్యుత్తమం?

Miracle of Educationగా వున్న ఫిన్‌లాండ్ విద్య ఎంతగొప్పదో నాలుగు మాటల్లో చెప్పాలంటే ...

1 యుఎస్ తో సహా అనేక దేశాల్లో పిల్లలకు తరచూ పరీక్షలుం టాయి. కానీ ఫిన్నిష్ విద్యార్ధులకు ప్రైమరీ విద్య మొత్తానికి ఒక పరీక్ష, సెకండరీ (హైస్కూల్) విద్య మొత్తానికి ఒకే ఒక పరీక్ష (National Mericulation) మాత్రమే ఉంటాయి. స్కూల్లో చేసే మూల్యాంకనం అంటే జీవిత సమస్యలు ఎలా అధిగమిస్తా వని ప్రశ్నించడమే. ఆ సమస్యలు ఏవంటే... హింస, యుద్ధం, ఉద్యోగంపోతే, జంక్‌ఫుడ్, సెక్స్, డ్రగ్స్, డైటింగ్, రాజకీయ సమస్యలు, సంగీతం...

2. అందరూ పిల్లలకు రాత్రికి కూడా చేసే హోంవర్క్ ఉంటుంది. ఫిన్నిష్ విద్యార్ధులకు దాదాపుగా హోమ్‌వర్క్ వుండదు. ఎక్కువ సమయం ఆటపాట ల్లోనే.

3. ప్రాథమిక పాఠశాల నుండి పట్టభద్రుల, మాస్టర్స్, డాక్టరేట్ విద్య వరకు ఫిన్‌లాండ్‌లో ఎలాంటి ఫీజులు లేవు.పూర్తి ఉచితం.


4. టీచర్లను సామాజికంగాను, ఆర్థికంగాను తక్కువగా చేసే ధోరణి అనేక దేశాల్లో వుంది. ఫిన్‌లాండ్‌లో దీనికి వ్యతిరేకం. టీచర్‌కు తక్కువ పని గంటలు, ఎక్కువ జీతం.

# ప్రజల స్వరాజ్యం సాధించే దిశగా...



ఎం.వి.ఎస్.శర్మ
మాజీ ఎమ్మెల్సీ

ఆధునిక భారత రాజకీయ చరిత్రలోనే సమున్నత శిఖరం బాపూజీ. అనేక రాజ్యాలుగా, సంస్థానాలుగా విడివిడిగా ఉన్న భారత ఉపఖండ ప్రజలను బ్రిటీష్ ఏలుబడి ఒక వలసరాజ్యంగా తన పెత్తనంలోకి ఇరికించుకుంటే ఆ ప్రజలందరినీ కదిలించి ఏకోన్ముఖంగా నడిపించి తెల్లదొరల పాలనను అంతం చేసినది మన జాతీయోద్యమం. స్వరాజ్యం నా జన్మహక్కు అన్నాడు తిలక్. 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనేది భారతీయులందరి ఉద్యమ నినాదంగా ముందుకు తెచ్చినది భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల బలిదానం. కార్మికులను, రైతులను, విద్యార్థులను, మహిళలను సంఘటితపరచి ఉద్యమ పథంతో అనుసంధానం చేయడంలో ఎర్ర జెండాది కీలకపాత్ర. మితవాద, అతివాద కూటములుగా కాంగ్రెస్ ఉండేది. మరోపక్క అణగారిన దళిత వర్గాలని చైతన్యపరుస్తూ అంబేద్కర్ ముందుకొచ్చాడు. ఈ భిన్నమైన ఉద్యమ స్రవంతులన్నింటినీ ఏకోన్ముఖంగా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నడిపించడంలో బాపూజీ కీలకమైన పాత్ర పోషించారు. వేరువేరు భాషల, భిన్న సంస్కృతుల ప్రజలందరినీ గాంధీ ఇచ్చిన పిలుపులు – అది విదేశీ వస్తు బహిష్కరణ గాని, ఖద్దరు ధారణగాని, ఉప్పు సత్యాగ్రహంగాని, క్విట్ ఇండియా గాని – కదిలించాయి. ఒకవైపు సంస్థానాల అధిపతులు, టాటా, బిర్లా వంటి పారిశ్రామికవేత్తలు, ఇంకోవైపు సామాన్య రైతులు, మహిళలు, యువజనులు, దళితులు, మైనార్టీలు – అందరినీ ఆకట్టుకోగలిగేలా ఆయన జాతీయోద్యమాన్ని నడిపించిన తీరు గాంధీజీని తిరుగులేని నాయకుడిగా చేసింది.



గాంధీజీ నమ్మిన ఆదర్శాలు సత్యం, అహింస వంటివి అంతర్జాతీయంగా మార్టిన్ లూథర్‌కింగ్ (జూనియర్), నెల్సన్ మండేలా వంటి గొప్ప నాయకులకు సైతం ప్రేరణగా పని చేశాయి. ఈ ఆదర్శాలను గాంధీ ప్రబోధించడానికే పరిమితం కాలేదు. వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేశాడు. అందుకే ఆయన మహాత్ముడు.

స్వాతంత్ర్యానికి ముందు ఈ దేశ సంపన్న వర్గాలకి గాంధీ వంటి గొప్ప నాయకుడి అవసరం ఎంతైనా ఉంది. బాపూజీ లేకుండా జన సామాన్యాన్ని కదిలించగలిగే నాయకుడు వారికి ఇంకొకరు లేరు. ఐతే స్వతంత్ర్యం వచ్చాక అదే గాంధీజీ నాయకత్వం వారికి అవసరం లేకపోయింది. అధికారం చేపట్టిన కాంగ్రెస్ నేతలు తమ 'స్వంతబాగు' చూసుకోవడం పెరిగిపోయింది. అవినీతి, ఆశ్రిత పక్షపాతం జాస్తి అయింది. ఇటువంటి పెడధోరణులను గాంధీజీ సుతరామూ అంగీకరించరు. అందుకే వారు గాంధీని పక్కనబెట్టారు. హిందూ–ముస్లిం–క్రైస్తవ – బుద్ధ–జైన్–సిక్కు తదితర మతాల ప్రజలందరినీ ఒక్క తాటిమీద నిలపగలిగేది లౌకిక విధానం మాత్రమేనని గాంధీజీ ప్రబోధించేవారు. ఇది మతోన్మాదులకు కంటగింపు అయింది. దేశం మూడు భాగాలుగా విభజించబడిన నేపథ్యంలో చెలరేగిన మత మారణహోమాన్ని చల్లారనివ్వకుండా మరింత రెచ్చగొట్టాలనుకున్నది ఆరెస్సెస్. గాంధీజీ వారి ప్రయత్నాలకు ప్రధాన ఆటంకం. అందుకే ఆ మహాత్ముడిని గాడ్సే కిరాతకంగా కాల్చిచంపాడు.

**నేడు ఆ గాడ్సే ఆరాధకులే అధికారంలో ఉన్నారు. గాంధీజీ 150వ జయంతి నాటికి గాంధీజీ హంతకుల అనుయాయులు రాజ్యం ఏలడం కన్నా ఈ దేశానికి దౌర్భాగ్యం ఇంకేముంటుంది?**

**ఇటువంటి పరిస్థితి రావడానికి కారణం ఏమిటి?**

గాంధీజీ విధానాలంటే కేవలం శాంతి, సామరస్యం, సత్యం, అహింస మాత్రమేనని అనుకోరాదు. ఆధునిక భారతదేశం అభివృద్ధి చెందాలన్న గాంధీ ఆకాంక్ష చాలముఖ్యం. మనం విద్యపరంగా, టెక్నాలజీపరంగా స్వంత కాళ్లపైన నిలవాలని గాంధీ భావించారు. సామ్రాజ్యవాదుల ముందు "దేహీ"అని నిలబడ రాదని గట్టిగా చెప్పాడు. కాని మన పాలకులు, మరీ ముఖ్యంగా, 1980 తర్వాత విదేశీ ఆర్థిక పెత్తనానికి దాసోహమవడం ఎక్కువైంది. ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు తలవొగ్గడం, మేధోపరమైన పేటెంటు హక్కులను వదులుకోవడం, మన స్వంత పరిశోధనలకు మంగళం పాడెయ్యడం మన పాలకుల విధానంగా మారింది. 'స్వదేశీ' అన్నది గాంధీ నినాదం అయితే అమెరికా, స్విట్జర్లాండ్, సింగపూర్, జపాన్ భజన నేటి పాలకుల నినాదం. దేశం ఆర్థికంగా బలపడాలంటే గ్రామస్వరాజ్యం రావాలన్నాడు గాంధీ. రైతు, నేతన్న, కమ్మరి, కుమ్మరి తదితరుల సంక్షేమాన్ని గ్యారెంటీ చేస్తూ, దేశ పునర్నిర్మాణంలో వారంతా భాగస్వాములయ్యేలా మన ఆర్థిక విధానాలు ఉండాలన్నాడు గాంధీ. భూమి, ఖనిజం, నీరు, అడవి, చివరికి అంతరిక్షంతోసహా అన్నింటినీ తామే స్వంతం చేసుకోవాలనే బడా కార్పొరేట్ల దోపిడీకి బాటలు వేయడమే తమ పని అనుకుంటున్నారు నేటి పాలకులు. దళితుల, అణగారిన తరగతుల, మహిళల అభ్యున్నతి గాంధీ విధానం. ఆ తరగతుల వారిపై పెత్తనాన్ని, పీడనను తీవ్రతరం చేయడం నేటి మనువాద పాలకుల స్వభావం. ఈ దేశంలో ప్రతీ పిల్లవాడికీ, అమ్మాయికీ చదువు నేర్పే బాధ్యత ప్రభుత్వానిదేనన్నాడు గాంధీ. చదువును వ్యాపారంగా మార్చి సొమ్ములు చేసుకునేవారే నేడు పాలకులు. పత్రిక ప్రజల గొంతుకగా ఉండాలని, అది సత్యానికి కట్టుబడి వుండాలని గాంధీ అన్నాడు. ప్రజలకు అవాస్తవాలు, కట్టుకథలు చెప్పి మభ్య పరచడమే మీడియా పని అనుకుంటున్నారు నేటి పాలకులు.

అందుకే గాంధీ వాదాన్ని, గాంధీయిజాన్ని నిలువు లోతున పాతి పెడుతున్నారు పాలకులు. గాంధీ స్ఫూర్తిని, జాతీయతను, జాతీయ సమైక్యతను, స్వాతంత్ర్య పోరాట వారసత్వాన్ని బతికించుకుని, బలోపేతంచేసి మరో జాతీయోద్యమంవైపుగా భారత ప్రజలను నడిపించాల్సిన బాధ్యత మనదే. ప్రతీ ఉపాధ్యాయుడూ, ఉపాధ్యాయురాలు ఆ కర్తవ్యసాధనలో తమవంతుగా ఏమి చేయాలో నిర్ణయించుకుని ముందుకు కదలాలి. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిజం చేయాలి. ☯

# MLC ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి

## ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లకు UTF విజ్ఞప్తి

శాసనమండలిలో 1 ఉపాధ్యాయ, 2 గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు 2019లో ఎన్నికలు జరగనున్నాయి.

**ఉపాధ్యాయ నియోజకవర్గం :** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం

**గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలు :** 1. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి
2. కృష్ణా, గుంటూరు

ఈ నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు ది.01.10.2018 నుండి జరుగుతున్నది. అర్హతల ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఓటర్ నమోదు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) విజ్ఞప్తి చేస్తున్నది. దరఖాస్తు ఫారాలు ఆయా జిల్లాల యుటియఫ్ కార్యాలయాలు, బాధ్యులవద్ద లభిస్తాయి. ఆన్‌లైన్‌లో కూడ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ క్రింది పేర్కొన్న సూచనలు పాటిస్తూ దరఖాస్తు ఫారాలు వెంటనే మీ మండలంలోని సంబంధిత అధికారు లకు అందజేయండి.

**ఉపాధ్యాయ :**

1. పాత ఓటర్ల లిస్టు రద్దయ్యింది. అందరూ కొత్తగా నమోదు కావాలి.
2. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన (Specified) మన రాష్ట్రంలోని హైస్కూల్, అంతకంటే పై స్థాయి విద్యాసంస్థల్లో పని చేస్తుండాలి.
3. 01.11.2018కు ముందటి ఆరు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలు పై సంస్థల్లో వరుసగా గానీ, విడిగా గానీ పనిచేసి వుండాలి. ఈ అర్హతవుండి పదవీ విరమణ చేసిన వారికి కూడా ఓటు హక్కు వుంటుంది. కేడర్‌తో, విద్యార్హతతో నిమిత్తం లేదు.
4. నియోజకవర్గ పరిధిలో నివాసం వుండాలి. శాసనసభ ఎన్నికల ఓటర్ల జాబితాలో పేరు ఉంటే ఆ వివరాలు ఇవ్వాలి. EPIC కార్డు వుంటే ఆ వివరాలు కూడా ఇవ్వాలి. కానీ ఇది తప్పనిసరి కాదు. పనిచేస్తున్న ప్రదేశంగాక నివాసమే ఓటు హక్కుకు ప్రాతిపదిక. నివాసం ఆధారంగానే పోలింగ్ బూత్ నిర్ణయింపబడుతుంది.
5. దరఖాస్తులో ఫోటో తప్పనిసరి.
6. గ్రాడ్యుయేట్లు అయిన టీచర్లకు పట్టభద్రుల ఓటు హక్కు కూడా వుంటుంది.
7. ఒక విద్యా సంస్థలోని ఓటర్ల దరఖాస్తులన్నీ ఆ సంస్థ అధికారి ద్వారా ఓటర్ల నమోదు అధికారికి పంపవచ్చు. సంస్థ అధికారి నుంచి సర్వీసు ధృవీకరణ పత్రం జతపరచాలి.
8. నమోదు చేయించుకొన్న తర్వాత రశీదు జాగ్రత్త పరుచుకోవాలి.
9. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా అర్హులే. పార్ట్ టైం టీచర్లకు, లెక్చరర్లకు ఓటు హక్కు లేదు.
10. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొనేవారు ceoandhra.nic.in వెబ్‌సైట్ నందు e-registration-council-form19లోకి వెళ్ళి నమోదు కావాలి. ఫోటో, సర్టిఫికెట్ స్కాన్‌చేసి అప్‌లోడ్ చేయాలి. పోస్టు ద్వారా కూడా దరఖాస్తు పంపుకోవచ్చు.
11. అందరు MROలు, MPDOలు, MEOలు మున్సిపల్ కమీషనర్లు ఓటర్లు నమోదు అధికార్లుగా వుంటారు.

**పట్టభద్రులు :**

1. పాత ఓటర్ల లిస్టు రద్దయ్యింది. అందరూ కొత్తగా నమోదు కావాలి.
2. భారత దేశంలోని ఏ విశ్వ విద్యాలయం ఇచ్చిన డిగ్రీ, డిప్లొమా లేదా వీటితో సమానమైన విద్యార్హతలున్న వారందరూ ఓటర్లుగా అర్హులు.
3. 01.11.2018కు 3 సం॥లు ముందు డిగ్రీ పొంది వుండాలి. అంటే 01.11.2015కు ముందు డిగ్రీ పొందినవారే అర్హులు. విద్యార్హతను పరీక్షా ఫలితాలు ప్రకటించిన నాటినుంచీ లెక్కిస్తారు.
4. నియోజకవర్గంలో నివాసం వుండాలి. శాసనసభ నియోజక వర్గంలో ఓటరుగా ఉంటే ఆ వివరాలు ఇవ్వాలి. కానీ ఇది తప్పనిసరికాదు.
5. దరఖాస్తుతో 'ఫోటో' తప్పనిసరి.
6. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల్లో, ప్రభుత్వ కార్పొరేషన్లలో పనిచేస్తున్న వారు తమ సంస్థ అధికారి ద్వారా ధృవీకరణ పత్రం జతపరచి, సంస్థలోని వారందరి దరఖాస్తులు ఒకేసారి ఎన్నికల ఓటర్ల నమోదు అధికారికి పంపవచ్చు. వీరు డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలు జతపరచనక్కర్లేదు. అధికారికి గెజిటెడ్ హోదా వుండాలి.
7. డాక్టర్లు, ఆడిటర్లు, లాయర్లు, ఇంజనీర్లు తదితర ప్రొఫెషనర్లు రిజిష్టర్ ఆఫ్ మెడికల్ ప్రాక్టీస్, రూల్స్ ఆఫ్ అడ్వకేట్స్, రిజిష్టర్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్, రిజిష్టర్ ఆఫ్ ఇంజనీర్స్ తదితరాల ద్వారా తమ అర్హతను ధృవీకరింపచేసుకోవచ్చు.
8. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న వారు, ఇతరులు (విద్యార్థులు, నిరుద్యోగులు మొ॥) డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్సు కాపీని నోటరీ చేత గానీ, గెజిటెడ్ అధికారి చేతగానీ అటెస్టు చేయించి దరఖాస్తుకు జతపరచాలి. వీరు వ్యక్తిగతంగా ఓటర్ల నమోదు అధికారికి దరఖాస్తు అందించి రశీదు పొందాలి. ఈ అధికారికి ఒరిజినల్ సర్టిఫికెట్ చూపించాల్సి వుంటుంది.
9. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొనేవారు ceoandhra.nic.in వెబ్‌సైట్ నందు e-registration-council-form18లోకి వెళ్ళి నమోదు కావాలి. ఫోటో, సర్టిఫికెట్ స్కాన్‌చేసి అప్‌లోడ్ చేయాలి.
10. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులు మొత్తం (bulk)గా సమర్పించే వీలులేదు. వ్యక్తిగతంగా తమ దరఖాస్తును మాత్రమే సమర్పించాలి. ఒక కుటుంబంలోని (ఒకే అడ్రసుగల) ఒకే ఇంటిలోని ఓటర్ల దరఖాస్తులన్ని ఆ కుటుం సభ్యుడొకరు నమోదు అధికారికి ఇచ్చి రశీదులు పొందచ్చు.
11. అందరు MROలు, MPDOలు, MEOలు మున్సిపల్ కమీషనర్లు ఓటర్లు నమోదు అధికార్లుగా వుంటారు.
12. రాజకీయ పార్టీలు, ప్రజా సంస్థలు, సంఘాలు, అపార్టుమెంట్ అభివృద్ధి కమిటీలు దరఖాస్తులు సేకరించి సమర్పించే వీలు లేదు.

# సుశిక్షితులైన టీచర్లతోనే విద్యాహక్కు


## 2018 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందేశం



**నాగటి నారాయణ**
విద్యా పరిశోధన విశ్లేషణ కేంద్రం

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి యేటా అక్టోబర్ 5న జరుగుతున్న విషయం తెలిసిందే. "సుశిక్షితులైన ఉపాధ్యాయు లతోనే విద్యాహక్కును అమలు చేయాలి" అనేది ఈసారి (2018) చర్చకు చేపట్టిన విషయం (థీమ్). ఈ సంవత్సరం వరల్డ్ టీచర్స్ డేకి ఓ ప్రత్యేకత కూడా వుంది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన (1948) చేయబడి 70 సంవత్సరాలు గడుస్తోంది. అందులో విద్యను ప్రాథమిక హక్కుగా పేర్కొనటం జరిగింది. బాలబాలికలందరికీ సమానంగా, నిర్బంధంగా విద్యను అందించాలని సూచించింది. అయినా అనేక దేశాల్లో అది యింకా అసంపూర్తిగానే అమలు జరుగుతున్నది. సుశిక్షితులైన ఉపాధ్యాయులు తగినంతమంది లేక పోవటం వలన విద్యాహక్కు అనేకమందికి అందని ద్రాక్షగానే మిగిలి పోతోంది.

ప్రపంచ వ్యాపితంగా దాదాపు 30కోట్లమంది బాలలు యింకా బడికి దూరంగానే వున్నారు. 2030 నాటికి సార్వత్రిక పాఠశాల విద్యను సాధించాలనే ఐక్యరాజ్య సమితి లక్ష్యం నెరవేరాలంటే యింకా 6.9 కోట్లమంది ఉపాధ్యాయులు కావాలని యునెస్కో అంచనా వేసింది. పేదలు, బాలికలు, వికలాంగులు, వలసలు గల వారికే ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా వున్నది. సుశిక్షతులైన ఉపాధ్యాయులు సరిపడినంత మంది లేకుండా అందరికి సమానంగా విద్యను అందించటం సాధ్యం కాదని కూడా యునెస్కో (ఐక్యరాజ్య సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ) చెప్పింది. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి కూడా విద్యాహక్కు సాధనకు ఒక ముఖ్యమైన షరతుగా వున్నది. అల్పాదాయ దేశాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో 41మంది విద్యార్థులకు ఒకరు చొప్పున మరియు సెకండరీ స్కూల్స్‌లో 23మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఉపాధ్యాయు లున్నారు. అదే అధికాదాయ దేశాల్లో 14 మరియు 13మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఉపాధ్యాయు లున్నారు. మన దేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి సగటున ప్రైమరీలో 1:24 మరియు సెకండరీలో 1:27గా వున్నట్లు యు-డైస్ నివేదికలు తెలియజేస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి 1:30కంటే మించ కూడదనే విద్యాహక్కు చట్టం నిబంధనకన్న తక్కువే వున్నట్లు అనిపిస్తుంది. కానీ ఎనిమిది రాష్ట్రాల్లో నిబంధనకంటే ఎక్కువగా వున్నది. బీహార్‌లో 57మంది ఉత్తర్‌ప్రదేశ్‌లో 45మంది, జార్ఖండ్‌లో 44మంది, పశ్చిమబెంగాల్‌లో 39మంది, మధ్యప్రదేశ్‌లో 35మంది, ఒరిస్సాలో 33మంది, గుజరాత్‌లో 32మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులున్నారు. అవి ఎనిమిది రాష్ట్రాలే అయినా దేశంలోని మొత్తం విద్యార్థుల్లో సగంమంది ఆ రాష్ట్రాల్లోనే వుంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైమరీ స్కూల్స్‌లో 1:26 మరియు సెకండరీ స్కూల్స్‌లో 1:25గా టిపిఆర్ వున్నట్లుగా విద్యాగణాంకాల ద్వారా తెలుస్తున్నది.




అధికాదాయ దేశాలతో పోల్చుకుంటే అల్పాదాయ దేశాల్లో ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా వున్నది. విద్యాభ్యాసంలో నాణ్యత, ప్రమాణాలు సరిగా లేకపోవటానికి తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవటం ముఖ్యమైన కారణం. 1-5 తరగతుల్లో 30మంది విద్యార్థులకు ఒక్కరు చొప్పున మరియు 6-8 తరగతుల్లో 35మందికి ఒకరు చొప్పున ఉపాధ్యాయులు వుండాలనే విద్యాహక్కు చట్టంలోని నిబంధనే సమంజసంగా లేదు. ఆ నిష్పత్తిని 1:20 మరియు 1:30గా నిర్ధారించాలనే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) సూచన సమంజసంగా వున్నది.

అవసరమైనంతమంది లేకపోవటంతో పాటు పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో సగంమందికి బోధనా సామర్థ్యం సరిపడా లేకపోవటం మరో ముఖ్య సమస్యగా వుంది. వెనుకబడి వున్న మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ఉపాధ్యాయులలో చాలామంది ఉపాధ్యాయ శిక్షణ లేకుండానే పనిచేస్తూ వుండటం మరియు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారు గణనీయంగా వుండటం బోధనా సామర్థ్యాన్ని నీరు గారుస్తోంది. మన దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2.5 లక్షల మంది మరియు ప్రైవేట్ స్కూల్స్‌లో 5.6 లక్షలమంది మొత్తం 8 లక్షలమంది అన్‌ట్రైన్డ్ టీచర్స్ పనిచేస్తున్నట్లు యేడాదిక్రితమే కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖామంత్రి ప్రకాష్ జవదేవకర్ పార్లమెంట్‌లో ప్రకటించారు. కానీ దాదాపు 15 లక్షలమంది అన్‌ట్రైన్డ్ టీచర్స్ కొనసాగుతున్నట్లు హిందుస్తాన్ టైమ్స్ పత్రిక పేర్కొన్నది.

విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(2) ప్రకారం వారందరినీ ఈపాటికే ఉద్యోగాల నుండి తొలగించాల్సింది, కానీ చట్టానికి సవరణచేసి వారు 2019 ఏప్రిల్ నాటికైనా శిక్షణ పొందాలని గడువు పొడిగించటం జరిగింది. వారికోసం ఎన్ఐఓఎస్‌లో ఇన్‌సర్వీస్ శిక్షణ పొందే ఏర్పాట్లు చేయటం జరిగింది. కాగా ప్రభుత్వరంగ ఎలిమెంటరీ స్కూల్స్‌లో 17.51 % అంటే 9,07,585 మరియు సెకండరీ స్కూల్స్‌లో 14.78% అంటే 1,06,906 మొత్తం 10.15 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా వున్నట్లు కూడా జవదేకర్ రాజ్యసభకు లిఖిత పూర్వకంగా తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిక్షణనివ్వాల్సిన పోస్టులలో 65% ఖాళీగా వున్నట్లు చెప్పారు. ఇంత భారీ సంఖ్యలో ఉపాధ్యాయుల కొరత వలనే విద్యాహక్కు, నాణ్యమైన విద్య అందనంత దూరంలో వుండిపోతుంది. ఇలాంటి పరిస్థితి అత్యధిక దేశాల్లో కొనసాగుతోంది. ఈ పరిస్థితి మార్చాలనే సంకల్పంతోనే సుశిక్షుతులైన ఉపాధ్యాయులను సమకూర్చాలని ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నినాదంగా యివ్వబడింది. ఇందుకోసం అంతర్జాతీయ సమాజం సముచిత చర్యలు చేపట్టాలని సూచించటం జరిగింది.

అందరికీ నాణ్యమైన, సమానమైన విద్య అందించాలంటే పాలకులు చిత్తశుద్ధితో విద్యారంగంలో అన్ని ఖాళీలను సుశిక్షుతులైన ఉపాధ్యాయులతో నింపాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆ మేరకు తగిన చర్యలు చేపట్టాలి.



# నవయుగ కవి చక్రవర్తి జాషువా



పి. ప్రేమ్ కుమార్
గుంటూరు

**రాజు మరణించే నొక తార రాలిపోయె**
**కవియును మరణించే నొక తార గగనమెక్కె**
**రాజు జీవించె రాతి విగ్రహములందు**
**సుకవి జీవించె ప్రజల నాలుకలయందు**

అని ఫిరదౌసి కావ్యంలో కవి 'గొప్పతనం' గూర్చి అద్భుతంగా వ్రాసిన మహాకవి "గుఱ్ఱం జాషువా" సెప్టెంబర్ 28 ఆయన 123వ జయంతి సందర్భంగా ఆ మహాకవిని ఒకసారి మననం చేసుకుందాం.

గుఱ్ఱం జాషువా 1895 సెప్టెంబర్ 28న వీరయ్య, మంగమ్మ దంపతులకు జన్మించారు. తల్లిదండ్రులు వేరువేరు కులాలు కావడం, అందునా తల్లి దళిత కులానికి చెందడం వలన మూఢాచారాలతో నిండిన ఆనాటి సమాజపు వివక్షలు. అవమానాలు ఎన్నో ఎదుర్కొన్నాడు. ఆనాటి ఉపాధ్యాయులు తన తోటి పిల్లల నుండి వేరు చేసి తనను ఒంటరిగా ఓ మూల ఎందుకు కూర్చోబెడుతున్నారో పిల్లలు తనతో ఎందుకు ఆటలాడటంలేదు అని తెలిసీ తెలియని వయస్సులో బాధపడేవాడు. కులం పేరిట హేళన చేసిన వారిపై తిరగబడేవాడు.

సృజనాత్మకశక్తి పట్టుదల మెండుగా వున్న జాషువా అనేక ఆటుపోటుల మధ్య విద్యాభ్యాసం పూర్తిచేసి అనంతరం నెలకు రూ.3 లతో సినిమా వాచకుడిగా, తదనంతరం గుంటూరులోని "లూథరన్" చర్చి వారి పాఠశాలతో "తెలుగు పండితులు"గా పనిచేశారు. 2వ ప్రపంచ యుద్ధంలో యుద్ధ ప్రచారకుడిగా పనిచేశారు. మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేశాడు.

'జాషువ' 19వ శతాబ్దం చివరి దశలో సామాజిక ప్రయోజనం కోసం 'భావ కవిత్వం' రీతినుండి ప్రక్కకు జరిగి మూఢాచారాలతో తులతూగుతున్న ఆనాటి పెత్తందార్ల అధర్మాలకు అడ్డుకట్టగా నూతన భావాలతో తన రచనలు కొనసాగించాడు. దళితులపై జరుగుతున్న వివక్షను తన రచనల ద్వారా ధైర్యంగా ఎదుర్కొన్న దళిత వైతాళికుడు జాషువా. చీత్కారాలు, అవమానాలు ఎదుర్కొన్నచోటే సత్కారాలు పొందిన కవి దిగ్గజుడు గుఱ్ఱం జాషువా. సంఘ సంస్కరణే ఆయన కావ్య లక్షణం వర్గ సంఘర్షణ, ఆర్థిక వ్యత్యాసాలు, దోపిడి వర్గాలపై తిరుగుబాటుచేసిన అభ్యుదయ కవి జాషువా. సామ్రాజ్యవాద ఆనవాలలపై కొరడా ఝుళిపించిన కవి జాషువా.

జాషువా అనేక రచనలు చేశాడు. కోకొల్లలుగా ఖండకావ్యాలు రాశారు. వీటిలో గబ్బిలం, ఫిరదౌసి, బాపూజి, కొత్త లోకం, ముంతాజ్ మహారాణి నా కథ, కాందిశీకుడు, ఆంధ్రమాత, నేతాజీ, కోకిల, గిజిగాడు, రుక్మిణీ కళ్యాణం మొదలైనవి.

జాషువా రచనలు అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దురహంకార చర్యలను తుదముట్టించే దిశలో సాగాయి. దళితులకు తిండిబట్టలతోపాటు స్వేచ్ఛజీవనం కూడా దుర్భేద్యంగా వున్న ఆనాటి కాలంలో

**'కఠిన చిత్తుల దురాగతములు ఖండించి**
**కనికారమొల కించు కలము నాదే**
**అందుకే**
**నిమ్నజాతుల కన్నీటి నీరదములు**
**పిడుగులై దేశమును కాల్చివేయునని హెచ్చరించి**
**గర్జించాడు, శాసించాడు.**
**మత పిచ్చిగాని, వర్ణోన్నతి గాని, స్వార్థచింతనము**
**నా కృతులందుండదని స్పష్టపరిచాడు**
**ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము**
**నిప్పులలో కరిగిపోయె**
**ఇచ్చోటనే రాజాన్యుని వేలిముద్రలు అంతరించే**

ఈ పద్యం ద్వారా అందరూ సమానమనే తత్వాన్ని, ఆలోచనను రేకెత్తించేలా సమాజమార్పుకు ప్రయత్నం చేశారు.

**విశ్వ నరుడను నేను నాకు తిరుగులేదు**
**అని వీర కవిత్వాన్ని యావత్ ప్రపంచానికి**
**అక్షర పూలమాలగా అందించాడు**

అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, తద్వారా క్రైస్తవ మతానికి దగ్గరైన జాషువాను, క్రైస్తవుడై వుండి హిందూమత రచనలు చేస్తున్నాడని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా మతాన్ని మించినది 'మానవత్వం' అని నాస్తికత్వం వైపు జరిగారు. అందుకే ఆయన రాసిన సత్యహరిశ్చంద్ర కాటిసీను పద్యాలలో "అస్పృస్యత సంచరించుటకు తావే లేదు" అంటూ వైరాగ్యంతో స్మశానం గూర్చి రాయటం ఆయన ఆవేదనకు అద్దంపడుతుంది.

ఆంధ్రవిశ్వ విద్యాలయం "కళాప్రపూర్ణ" భారత ప్రభుత్వం "పద్మ విభూషణ" పురస్కారంతో పాటు కవి కోకిల, కవి విశారద, కవి దిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి, మధురశ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ బిరుదలందు కున్నారు. కేంద్ర సాహిత్య అవార్డు పొందారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా నియమితులయ్యారు.

విజయవాడలో గండ పెండేరము తొడిగి అంబారిపై పగటిపూట దివిటీలతో ఊరేగించిన ఘనత ఆయనకాక ఏ కవికి దక్కింది!

ప్రస్తుత తరుణంలో కులంపేరిట, మతంపేరిట, ఆఖరికి 'ఆవు' పేరిట జరుగుతున్న అత్యాచారాలు అమానవీయ హత్యాకాండలు, వాటికి కారణభూతులైన ముష్కరులు, ఆ ముష్కరులకు వంతపాడుతున్న పాలకులు, ఇలాంటి అన్యాయాలను, దోపిడీలను, వివక్షలను తమ కలంతో, గళంతో ప్రశ్నిస్తున్న సామాజిక, సాహిత్యకారులను తుదముట్టిస్తున్న నేటి సమాజంలో జాషువాను తెలుసుకోవడం, జాషువా రచనల ద్వారా, స్ఫూర్తిని పొందడం, సామాజిక, ఆర్థిక అసమానతలపై ఆలోచింపచేసే బోధనలు చేయడం, అణగారిన ప్రజలకోసం జరిగే పోరాటాలలో భాగస్వామ్యమవటం, హక్కులకోసం ఆసాంతం అసమాన పోరాటాలకై గళమెత్తుతున్న గళాలకు తోడవటం సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయులుగా మన అందరి కర్తవ్యంగా భావిద్దాం.

# మన చదువుల్లో కొరవడిన నైపుణ్యాలు



సి. వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

చదువులు పూర్తిచేసుకొని జీవన రంగంలోకి అడుగుపెట్టే యువతీ యువకులు తప్పనిసరిగా రెండు నైపుణ్యాలు సంపాదించుకొని ఉండాలి. (1) వృత్తి నైపుణ్యం (2) జీవన నైపుణ్యం. వృత్తి నైపుణ్యం జీవనోపాధి కోసం, జీవన నైపుణ్యం సమాజంలో సంతోషంగా బ్రతకడానికి.

**వృత్తి నైపుణ్యం :**

వృత్తి నైపుణ్యం అంటే ఏమిటి? ఏదైనా ఒక పనిలో ప్రత్యేకమైన నేర్పుగల్గిఉంటే అదొక నైపుణ్యం. ఆ పనిని బ్రతకడానికి ఉపాధిగా చేసుకొంటే అదొక వృత్తిగా మారిపోతుంది. ఒకప్పుడు ఈ వృత్తి పనులు కులవృత్తుల పేరుతో పరిమితంగా ఉండేవి. ఈనాడు అప్పడాలు చేయడం దగ్గరనుండి అంతరిక్ష కార్యకలాపాల వరకు వేలాది వృత్తులు ఏర్పడ్డాయి. ఇవన్నీ ఎక్కడ నేర్చుకొంటున్నారు?

మనుషుల అవసరాలు గమనించి అనేక పనులు ఎవరికి వారు వృత్తులుగా చేసుకొని బ్రతుకుతున్నారు. తమ ఉపాధిని తామే సృష్టించుకొంటున్నారు. నూటికి తొంబై పనులు బడిలో చదువులతో సంబంధంలేనివే. తాము చదువుకొన్న చదువుకూ చేసే పనులకు ఎలాంటి సంబంధం ఉండడంలేదు.

ఒక్క మీడియా రంగాన్నే చూద్దాం. సినిమా, పత్రిక, టివీ ఎలక్ట్రానిక్ రంగాల్లో పనిచేసే లక్షలాదిమంది, కుతూహలంకొద్దీ అవసరంకొద్దీ అందులో చేరి నైపుణ్యం సంపాదించుకొంటున్నారు. అలాగే వ్యాపారంగంలో పనిచేసేవారు, పరిశ్రమల్లో పనిచేసేవారు టూరిజంలో, నిర్మాణరంగంలో పనిచేసే వారు కోట్లాదిమంది ఉన్నారు. వీరిలో నూటికి తొంబైమంది మన చదువుల ద్వారా వృత్తి నైపుణ్యం పొందినవారుకాదు. ఆయా రంగాల్లో పనిచేసే వారికి ఆ సంస్థలు లేదా పరిశ్రమలు ఒకటి రెండు సంవత్సరాలు శిక్షణ ఇచ్చుకొంటున్నాయి.

వైద్యం, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్, ఐటిఐ, ఐఐటి వంటి వృత్తి శిక్షణాలయాల్లోనూ, ఉపాధ్యాయ శిక్షణా సంస్థలలోనూ వృత్తి విద్యలు నేర్చుకొంటున్నారు. ఇక్కడ కూడా చేస్తూ అనుభవపూర్వకంగా నేర్చుకోకుండా పాఠశాల విద్య మాదిరి పుస్తక జ్ఞానంతోనే సరిపుచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్‌లో నూటికి 20మంది కూడా ఉద్యోగ అర్హత సంపాదించలేకున్నారు. సర్టిఫికేట్లు సంపాదించుకుంటున్నారేగాని సాధనచేసి నేర్పు సంపాదించలేకున్నారు.

ఈనాడు ప్రపంచం ముఖ్యంగా భారతదేశం ఒక విచిత్రమైన పరిస్థితి ఎదుర్కొంటూ ఉంది. ఒక పక్క డిగ్రీలు చేతిలో పెట్టుకొని ఉద్యోగాలు వెదుక్కొంటున్న లక్షలాదిమంది నిరుద్యోగులు, మరో పక్క నిపుణులైన పనివారు లేక లక్షలాది ఉద్యోగ ఖాళీలు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. దీనికి ప్రధాన కారణం మన పాఠశాల విద్యలోని డొల్లతనమే. సరైన బోధకులు, వసతులు లేని కళాశాలలు.

ఏమీ తెలియని అజ్ఞానపు ఆదిమ సమాజంనుండి నేటి వైజ్ఞానిక ప్రపంచం ఆవిర్భవించింది. ఇదంతా ఆకాశం నుండి ఊడిపడలేదు. మనుషుల్లో ఉన్న తార్కిక జ్ఞానంవల్లనే ఇది సాధ్యమయింది.

మనిషి మెదడు ఎంతో అద్భుతమైనది. అది నిరంతరం ఆలోచిస్తూనే ఉంటుంది. మెదడును నిరంతరం కదిలించేది సందేహం. ప్రశ్న. దానికి సమాధానం దొరికే వరకు వెదుకులాడేది తర్కం (చర్చ). ఈ ఆధునిక వైజ్ఞాన ప్రపంచానికి ప్రశ్న తర్కం రెండూ రెండు చక్రల్లాంటివి.

ఎక్కడ ప్రశ్న ఉంటుందో అక్కడ తర్కం ఉంటుంది. ఎక్కడ తర్కం ఉంటుందో అక్కడ జ్ఞానం ఉద్భవిస్తుంది. ఎక్కడ జ్ఞానం ఉంటుందో అక్కడ అభివృద్ధి, ఆనందం ఉంటాయి.

మన పిల్లల్ని జ్ఞానం సంపాదించుకోవాలని బడికి పంపుతాం. ఆ బడిలో పిల్లలు ప్రశ్నించరు. ప్రశ్న లేదుగాబట్టి తర్కం (చర్చ) ఉండదు. ప్రశ్న తర్కం ఉండవుగాబట్టి అక్కడ జ్ఞాన నిర్మాణం జరగదు. ఇందువలన అభివృద్ధి ఆనందం రెండూ ఉండవు.

అయితే బడిలో ఏమి జరుగుతుంది. సహజంగా పిల్లల్లో ప్రతిదీ తెలుసుకోవాలనే కుతూహలం ఉంటుంది. ఈ కుతూహలం నశించిపోతుంది. పిల్లలకు అర్థం చేసుకొనే శక్తి ఉంటుంది – జవాబులు బట్టీపడతారు గాబట్టి అర్థం చేసుకొనే శక్తి వినియోగం లేక అణిగిపోతుంది. పిల్లల్లో ఉన్న నేర్పు ఓర్పు నశించిపోయి పెరిగి పెద్దవారవుతూ దేన్నీ నేర్చుకోలేరు. నేర్చుకోలేకపోవడమనే ఈ జబ్బు బడిలోనే వచ్చింది. అర్థంచేసుకోవడం కష్టమని తర్కబద్ధంగా ఆలోచించడం భారమని తర్కరహితంగా ఆలోచిస్తారు. సమాజంలో జరిగే అనేక అనర్థాలకు అస్తవ్యస్త పరిస్థితులకు ఈ బడిలో చదువులే కారణం అంటే ఉలిక్కిపడవసరం లేదు. భయం, నిస్సహాయత, హత్యలు ఆత్మహత్యలు, ఘోరాలు, నేరాలు వీటితో మన చదువులకు ఏమీ సంబంధం లేదంటారా? వీరి పరిస్థితి ఇలా ఉంటే వృత్తి నైపుణ్యాలు సంపాదించి ఉద్యోగాల్లో చేరి జీవనం సాగిస్తున్నవారి పరిస్థితి మరోరకంగా ఉంటున్నది. వీరు డబ్బులు సంపాదించుకోగల్గుతున్నారేగాని సంతోషంగా ఆరోగ్యంగా బతకలేకపోతున్నారు. దీనికి కూడా కారణం మన చదువులే. మన చదువుల ద్వారా ఎలాంటి జీవన నైపుణ్యాలు నేర్చుకోలేకపోతున్నారు.

**జీవన నైపుణ్యాలు :**

జీవన నైపుణ్యాలు అంటే ఏమిటి? ఒక్క మాటలో చెప్పాలంటే పరిసరాలతో సర్దుబాటు చేసుకోవడం. లేదా పరిసరాలనుతనకనుగుణంగా మార్చుకోగలగడం అంటే కుటుంబంలో సమాజంలో తన పాత్ర ఏమిటో తెలుసుకొని దానికి తగినట్లు జీవించడం. సమాజంలో జరుగుతున్న ఆర్థిక రాజకీయ సాంఘిక మార్పులను

(తరువాయి 12వ పేజీలో)

# జాతీయ మహిళా ఉపాధ్యాయుల వేదిక

# ద్వితీయ సమ్మేళనం విజయవంతం




జాతీయ మహిళా ఉపాధ్యాయుల వేదిక 2వ జాతీయ సమ్మేళనం కన్యాకుమారిలో 2018 సెప్టెంబర్ 8,9 తేదీల్లో జరిగింది. తమిళనాడులోని ఎస్‌టిఎఫ్‌ఐ భాగస్వామ్య సంఘాలు ఈ సమ్మేళనానికి అతిథ్యం ఇచ్చాయి. 15 రాష్ట్రాల నుండి 210మంది ప్రతినిధులు పాల్గొనగా ఆంధ్రప్రదేశం నుండి 23మంది హాజరయ్యారు.

**ప్రారంభ సభ :**

ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమ్మేళనం ప్రారంభానికి ముందు ఎస్‌టిఎఫ్‌ఐ ఉపాధ్యక్షురాలు, వేదిక కన్వీనర్ యం.సంయుక్త ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. తమిళనాడు రాష్ట్ర వేదిక కన్వీనర్, టిఎన్‌పిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మణిమేఘలై అతిథులను, ఆహ్వానించగా ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు ప్రొ॥ డి.లేఖ స్వాగతోపన్యాసం చేశారు. ప్రాథమిక ఉపాధ్యాయ, అధ్యాపకులంతా ఒకే వేదికపైకి రావలసిన సమయం ఆసన్నమైందని, మనశక్తి యుక్తుల్ని గుర్తించి గళం విప్పితేనే మన ఉనికికి సార్థకత అని ఆమె అన్నారు. అధ్యక్షత వహించిన యం.సంయుక్త మాట్లాడుతూ వివిధ మేనేజిమెంట్లలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సమీకరించి చైతన్యపరచాలని, సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని బలోపేతం చేయడమే మన కర్తవ్యం అన్నారు.

ఐద్వా జనరల్ సెక్రటరీ మరియం ధావలే ప్రారంభోపన్యాసం చేశారు. మహిళా ఉపాధ్యాయుల వేదిక ఏర్పాటు, సమ్మేళనంలో వారిని భాగస్వాములను చేయడం ద్వారా ఎస్‌టిఎఫ్‌ఐ ఒక గొప్పపని చేస్తున్న దన్నారు. సామాజిక మార్పులో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. తరగతి గదిలో భవిష్యత్తరాన్ని తయారు చేయగలశక్తి ఒక్క ఉపాధ్యాయులకే ఉన్నదని, మా ఉపాధ్యాయులు నాకు నేర్పిన ప్రశ్నించే తత్త్వమే నన్నీస్థాయిలో నిలిపిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వాతావరణం రోజు రోజుకు క్షీణించి పోతున్నదని, సామాజిక, ఆర్థిక అసమానతలతో ఇక ఎంతమాత్రం వేగలేమని ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వీధుల్లోకి వస్తున్నారన్నారు.

ప్రజల కనీస హక్కులైన విద్యా, వైద్యం కూడా ప్రైవేట్‌పరం అయితే సమానత్వం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. భేటి బచావో భేటి పఢావో అని నినదిస్తూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచ కుండా ప్రైవేట్, కార్పొరేట్లకు పట్టం కడుతుంటే ప్రాథమిక విద్యకూడా అందుకోలేక బాలికలు ఇంటిపట్టున ఉండాల్సివస్తుందన్నారు. చదువుకు దూరంకావడంతో బాల్య వివాహాలు, బాల్యంలోనే సంతానవతులు కావడంతో అనారోగ్యం బారిన పడతారని, ఇది సమాజ పురోగమనానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన "మన్‌కీ బాత్" ద్వారా అబద్ధపు ప్రచారాలు, మూఢ విశ్వాసాలను ప్రబోధిస్తూ జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నేటి విద్యార్థులకు విషయ బోధనతోపాటు ప్రశ్నించడం నేర్పాలని, హేతుబద్ధమైన జ్ఞానమే విద్యార్థుల భావి జీవితానికి మార్గదర్శనం చేస్తుంది. శాస్త్ర విజ్ఞానాన్ని అందిస్తూ అభివృద్ధికి కారకం అయిన సైన్సు గురించి చెప్పాలని అన్నారు. మూఢత్వంతో ఎదిగే విద్యార్థులు స్త్రీ, పురుష సమానత్వాన్ని కానీ, ప్రజాస్వామ్య దృక్పథాన్ని కానీ అంగీకరించరన్నారు. వారికి సవాళ్ళను స్వీకరించే సన్నద్ధత ఉండదన్నారు. ఈ దేశాన్ని, మన ప్రజాస్వామ్యాన్ని మతోన్మాదుల చేతుల్లోకి పోకుండా ఈ వ్యవస్థను కాపాడుకోవడంలో ఉపాధ్యాయులంతా భాగస్వాములవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షులు అభిజిత్ ముఖర్జీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో కనీస అవసరాలు, బోధకుల నియామకం వంటివి చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్నాయని, సగ భాగంగా ఉన్న మహిళా ఉపాధ్యాయులు ఉద్యమంలోనూ, పోరాటాల్లోనూ అగ్ర భాగాన నిలవాలని, మహిళా ఉపాధ్యాయుల వేదిక అన్ని ప్రాంతాలకూ విస్తరించాలని అన్నారు.

ఎస్‌టిఎఫ్‌ఐ జాయింట్ జనరల్ సెక్రటరీ హరికృష్ణన్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సదస్సును విజయవంతం చేయడంలో తమిళనాడు ఉపాధ్యాయ సంఘాల పాత్ర ప్రశంసనీయమంటూ మహిళలకు చట్టసభల్లో 50% సీట్ల కొరకు పోట్లాడాలని అన్నారు. ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులు కె.రాజేంద్రన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి నిధులు ఇవ్వకుండా నియామకాలు చేపట్ట కుండా వాటికవే మూతపడేట్లు చేస్తున్నదని, ఇప్పుడు దేశ విద్యా రంగానికి కేరళ మోడల్ అవసరమైందని అన్నారు. రాష్ట్ర జాబితాలో ఉండాల్సిన విద్య, ఉమ్మడి జాబితాలో కేంద్రీకృతం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదన్నారు.

ఎస్‌టిఎఫ్‌ఐ కోశాధికారి ప్రకాశ్ మహంతి మాట్లాడుతూ ఒడిశా, రాజస్తాన్, మధ్యప్రదేశ్ లాంటి అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వ బడులు వేలకొద్ది మూసివేస్తున్నారనీ, అందరికీ విద్య నినాదంగానే మిగిలిపోయే ప్రమాదం ఏర్పడిందనీ అన్నారు.

ఈ సభలో ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, ఎన్ఎఫ్‌డబ్ల్యుటి కో-కన్వీనర్ కె.విజయగౌరి పాల్గొన్నారు.

**ప్రతినిధుల సభ :**

మధ్యాహ్నం 3 గం॥ల మహిళా విభాగం కో-కన్వీనర్లు పి.డి. శ్రీదేవి, చారులత అధ్యక్షతన ప్రతినిధుల సభ జరిగింది. కన్వీనర్ యం.సంయుక్త రిపోర్టును ప్రవేశపెడుతూ కార్యకలాపాలను వివరించారు.

**బహిరంగ సభ :**

యం.సంయుక్త అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సహాయ కార్యదర్శి యు.వాసుకి ప్రధానోపన్యాసం చేశారు. కేంద్రంలో ఎన్‌డిఏ పాలనలో ముచ్చటగా మూడు 'సి'లతో (సెంట్రలైజేషన్, కమ్యూనలైజేషన్, కమర్షియలైజేషన్) ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. ఉన్నత విద్యారంగంలో యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ ఎత్తివేసి హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషన్

(తరువాయి 12వ పేజీలో)

# స్థానిక సమస్యలపై పోరాటం - నిర్మాణాలపై కేంద్రీకరణ

# యుటియఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ పిలుపు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు 2018 సెప్టెంబర్ 8,9 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జరిగాయి. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ప్రారంభ సభలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రభుత్వ విద్యారంగానికి వ్యతిరేకంగా కార్పొరేట్ విధానాలకు అనుకూలం గా ఉన్నాయని అన్నారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, కాషాయీకరణ పెరుగు తున్నాయని, డిటెన్షన్ విధానం ద్వారా పేదలకు విద్య దూరం చేయనున్నారని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రం ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికలు రాష్ట్రాల స్వేచ్ఛను హరిస్తాయని, ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని దామాషా పద్ధతిలో ఎన్నికలు జరిగితే అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉంటుందని అన్నారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి కార్యదర్శి నివేదిక, భవిష్యత్ కర్తవ్యాలు ప్రవేశపెట్టారు.

రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు ఆర్థిక నివేదిక, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ రిపోర్టు, సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు స్టడీ సర్కిల్స్ నివేదిక, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు ఐక్యఉపాధ్యాయ పత్రిక నివేదికలు ప్రవేశపెట్టారు.

13 జిల్లాల ప్రతినిధులు నివేదికలపై చర్చల్లో పాల్గొన్నారు. చర్చల అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయించడమైనది.

సెప్టెంబర్ 27,28, 29 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో స్థానిక సమస్యలు మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సమస్యలపై ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించడమైనది.

ఫ్యాప్టో కార్యక్రమాల్లో భాగంగా సిపిఎస్ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని నిర్ణయించడమైనది.

మండల / పట్టణ స్థాయి నిర్మాణాలు అక్టోబర్ 15లోగా, జిల్లా శాఖల నిర్మాణాలు నవంబర్ 15లోగా, రాష్ట్ర సంఘ నిర్మాణం డిసెంబర్ రెండవ శని, ఆదివారాల్లో పూర్తి చేయాలని నిర్ణయించడ మైనది.

- దసరా సెలవుల్లో యువ కార్యకర్తలకు, మహిళా కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించాలని, స్టడీసర్కిల్స్ రెగ్యులర్‌గా నడపాలని తీర్మానించడమైనది.

రెండవ రోజు 9వ తేదీన మధ్యాహ్నం జరిగిన విద్యా సదస్సులో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యారంగంపై ఉపన్యసించారు. బ్రిటిష్ కాలంనుండి నేటి పాలకుల వరకు విద్యావిధానం పట్ల అనుసరిస్తున్న వైఖరి వల్లనే అందరికీ విద్య అందడంలేదని సవివరంగా తెలియజేశారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం చేయడంలేదని అన్నారు.

విద్యా సదస్సుకి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఉద్యమాల ఆవశ్యకత గురించి వివరించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సిపిఎస్ ఉద్యమం, అనుభవాలు వివరించారు. సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ చక్కని ఏర్పాట్లు చేసిన పశ్చిమగోదావరి జిల్లాశాఖకు రాష్ట్ర సంఘం అభినందించింది.

## 2019 డైరి కొరకు సూచనలు, సలహాలు పంపండి

**యుటియఫ్ డైరి** ఉపాధ్యాయులకు కరదీపికగా అత్యంత ఆదరణ పొందుతున్న సంగతి మీ అందరికి తెలిసిందే. ప్రతి సంవత్సరం నూతన అంశాలను జోడిస్తూ వినూత్నంగా తీసుకు రావడం జరుగుతుంది. అదే విధంగా 2019 డైరి కూడా మరింత ఆకర్షణీయం గా, విషయ పరిపుష్టంగా తయారు చేయుటకుగాను మీ సలహాలు, సూచనలు పోస్టు ద్వారా లేదా మెయిల్ ద్వారా అక్టోబర్ 31లోగా అందించవలసిందిగా కోరుచున్నాము.

**ఉత్తరాల ద్వారా...**

**"ప్రచురణల విభాగం'** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com** కి పంప వచ్చు.

**- ప్రచురణల కమిటీ**

(10వ పేజీ తరువాయి)

**జాతీయ మహిళా ఉపాధ్యాయుల వేదిక**

ఆఫ్ ఇండియా (హెచ్‌ఇసిఐ) పెట్టడం ద్వారా సామాజిక విలీనం కాక సామాజిక వెలికి దళిత, ఆదివాసీ, మైనార్టీ, ఓబిసిలను గురి చేస్తున్నారన్నారు. విజ్ఞాన గనులుగా, చర్చా వేదికలుగా ఉండాల్సిన విశ్వ విద్యాలయాలు పోలీస్ క్యాంపులుగా మార్చివేశారన్నారు. అన్యాయానికి, అత్యాచారాలకు గురవుతున్న వారికి అండగా మేధావులు, ఉపాధ్యాయులు నిలవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు ఉద్యమాల్లోకి రావడం నేటి అవసరమన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ ఉపాధ్యక్షులు కె.రాజేంద్రన్, ఎస్‌టిఎఫ్ఐ కోశాధికారి ప్రకాశ్ మహంతి సందేశాలు ఇచ్చారు.

రెండవ రోజు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంపై ఐద్వా సహాయ కార్యదర్శి తపస్వీ ప్రహరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మట్టిముద్దల్లాంటి పిల్లలను అద్భుత మూర్తులుగా తీర్చిదిద్దగల నేర్పరులని, అందమైన మూర్తులుగానే కాదు, వారిలో మానవీయతను పరిమళింపచేయగల నిష్ణాతులు, జాతి నిర్మాతలని అన్నారు. విద్యార్థులు అభ్యుదయ పథంలో పయనించ కుండా కులం, మతం, జెండర్ పేర్లతో పక్కదోవ పట్టిస్తున్న తీరు కనిపిస్తున్నదని, ఈ భావజాలం అంటకుండా కుటుంబం, పాఠశాలల్లో ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకోవడం అవసరం ఉందన్నారు.

వేదిక కన్వీనర్ యం.సంయుక్త ప్రవేశపెట్టిన అప్రోచ్ పేపర్ ప్రవేశపెట్టారు. సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ నుండి కె.విజయగౌరి తీర్మానం ప్రవేశ పెట్టారు. చర్చల్లో ఆంధ్ర ప్రదేశ్ నుండి సిహెచ్.పద్మావతి, సుభాషిణిలు పాల్గొన్నారు. చర్చల అనంతరం యం.సంయుక్త చర్చలను సమీక్షిస్తూ వివిధ రాష్ట్రాల్లో విద్యారంగ, మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎఫ్. డబ్ల్యు.టిని బలోపేతం చేయాలని, సమస్యలను గుర్తించి వివిధ రూపాల్లో ఆందోళనా పోరాటాలను రూపొందించుకోవాలని అన్నారు. అనంతరం యం.సంయుక్త చైర్మన్‌గా, పి.డి.శ్రీదేవి కన్వీనర్‌గా నూతన కమిటీ ఎన్నికైంది. ఆంధ్ర ప్రదేశ్ నుండి యన్.అరుణకుమారి, కె.విజయగౌరి, బి.శ్రీదేవి కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు.

**సమ్మేళనంలో ఆమోదించబడిన తీర్మానాలు :**

1. సమాన పనికి సమాన వేతనం.
2. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి.
3. చట్ట సభల్లో 33% మహిళా రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి.
4. విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం నాన్ డిటెన్షన్ విధానాన్ని కొనసాగించాలి.
5. మహిళా ఉపాధ్యాయులకు 2 సం॥ల శిశు సంరక్షణ సెలవును అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేయాలి.
6. మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను కట్టడి చేయాలి. బాధితులకు రక్షణ కల్పించి తక్షణ న్యాయం అందించాలి.

**భవిష్యత్తు ప్రణాళిక :**

జాతీయ మహిళా ఉపాధ్యాయుల వేదికను అన్ని రాష్ట్రాల్లో జిల్లా / మండల / బ్లాక్ స్థాయిలలో విస్తృత పరచడం, విద్యారంగ, సామాజిక, ఆర్థిక అంశాలపై నిరంతర చర్చాగోష్టులు, వర్క్‌షాపులు తదితర కార్యక్రమాల నిర్వహణకై భవిష్యత్ ప్రణాళికను సమావేశం ఖరారు చేసింది.

రెండు రోజుల సమ్మేళనం విజయవంతం చేయడంలో అహరహం శ్రమించిన తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీని, ఆహ్వాన సంఘాన్ని సమావేశం అభినందించింది.

**కవిత**

# గురువు

– యర్రాబత్తిన మునీంద్ర, నెల్లూరు

పద్యం : (1) గురువుగారి గుండె గూటిలో తలచిన
దేదియున శిశువు మెదడును మెరిసె
అట్టి గురువు గుణము అల్పులు కాంచక
కాని బుద్ధి తోటి ! కించపరచు !!

ఆటవెలది పద్యం : (2) కఠినముగను తోచును క్రియన్ కాంచగా
యెడద వెన్నపూసయే స్పృశించి చూడ
కరుణ లేని వారు కాలేరు గురువులు
సేవయందు మేటి ! సాటిలేరు !!

ఆట వెలది పద్యం : (3) యుక్తి గలదు వీరి యత్నమందు అమిత
శక్తి గల్గు వాక్కు శరమువోలె
దూసుకొచ్చు చుండు దురిత చేష్టలపైకి
ముక్తినిచ్చు దైవమయ్యె గురువు !!

(9వ పేజీ తరువాయి)

**మన చదువుల్లో కొరవడిన నైపుణ్యాలు**

గమనిస్తూ మెళకువతో ఉండడం. అందరితో కలిసి బ్రతకడానికి సన్నద్ధం కావడం. ఎదురయ్యే సమస్యలకు బెంబేలెత్తిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కోగలగడం. శాస్త్రీయమైన ఆలోచనలు కల్గి మూఢ నమ్మకాలకు దూరంగా ఉండడం. చట్టాలను గౌరవిస్తూ తోటి మనుషుల ఎడల సమ ధర్మాన్ని పాటిస్తూ జీవించడం.

ఇవేమీ చేతగాక భయపడిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బాబాలవెంటా, ఆశ్రమాల చుట్టూ తిరుగుతూ ఒంటరులై బ్రతుకు తున్నారు.

చదువుకునే రోజుల్లో మార్కుల కోసం, ర్యాంకులకోసం పోటీలు పడి చదివి, చుట్టూ ఉన్న సమాజాన్ని మర్చిపోయారు. గెలుపుకోసం పరుగుల పోటీలో తమను తాము మరిచిపోయారు. పక్కవాళ్ల మీద అసూయపడడం నేర్చుకున్నారు. తిరిగి చూసినేర్చుకోవలసిన వయస్సులో బయటి ప్రపంచాన్ని చూడలేకపోయారు.

వ్యాపారంలో లాభంకోసం ప్రాణాలనైనా ఫణంగా పెట్టడానికి సిద్ధ పడినట్లు, పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్నా పర్వాలేదుగాని ఆటపాటలు మాత్రం వద్దు అనే స్థితికి మన చదువులు దిగజారాయి. బడిలో పిల్లలు ఆడే ఆటపాటలే సమాజంలో కలిసి సంతోషంగా బ్రతకడానికి పునాదిగా పనిచేస్తాయి అనే సంగతి మర్చిపోయారు.

అత్యంత దురదృష్టం ఏమిటంటే బడిలో నేర్చుకొన్నదేదీ మనుషుల కు ఉపయోగపడడం లేదు. మన చదువుల్లో విజ్ఞానం లేదు. మన చదువుల్లో వృత్తి నైపుణ్యం లేదు. మన చదువుల్లో జీవన నైపుణ్యం లేదు. బడిలో నేర్చుకొన్నదేదో అది మర్చిపోతాం.

బడిలో నేర్చుకొన్నదంతా మర్చిపోయి తర్వాత మిగిలిందేదో అదే జ్ఞానం అంటాడు ఐన్‌స్టీన్. ఆ మిగిలింది చదవగలగడం, రాయ గలగడం. కానీ వీటిని ఎప్పుడూ ఉపయోగించం. ఒక్క పుస్తకం చదవం. ఒక్క అక్షరం ముక్క రాయం. చదవడానికి రాయడానికి భయపడిపోతాం. అంతగా భయపెట్టాయి మన చదువులు. చివరకు ఏమి మిగిలింది.?



# ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య పరీక్షలు

రాష్ట్ర విభజన తరువాత జిఓ ఎంఎస్ నం.176; తేది.01.08.2003లో పేర్కొన్న నెట్‌వర్క్ ఆసుపత్రులలో అమలవుతున్న "మెడికల్ రీయింబర్స్‌మెంట్" స్థానే ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు నగదురహిత వైద్య చికిత్స పేరుతో "ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్ (ఇహెచ్‌ఎస్)" పథకాన్ని ప్రవేశ పెట్టారు. 220 కోట్ల బడ్జెట్‌లో 15% సొమ్ము దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడేవారికి కన్సల్టేషన్, మందులు, రోగ నిర్ధారణ పరీక్షలతో బాటు అవుట్‌పేషెంట్ చికిత్సనందించేందుకు నిర్ణయించారు.

బిపి, షుగర్, గుండెజబ్బు, మెదడులో రక్తనాళాలు చిట్లడం, క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధులు, డయాలసిస్‌లతో బాటు క్షయ, లెప్రసీ వ్యాధులకు సర్జరీ తరువాత అవసరమైన సందర్భాలలో ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులలో అవుట్ పేషెంట్ చికిత్స పొందేందుకు అనుమతించారు. అలాగే 40 సం॥లు దాటిన ఉద్యోగులకు యేడాదికొకసారి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఉద్యోగులు, అధికారుల కమిటీలలో పలు సందర్భాలలో జరిగిన చర్చలలో ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు ఒకసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు అంగీకరించారు.



**కె.ఎస్.ఎస్.ప్రసాద్**
**యుటియఫ్**
**రాష్ట్ర గౌరవాధ్యక్షులు**

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ యేడాదికొకసారి ఉచిత వైద్యపరీక్షలు చేయించుకునేందుకు వీలు కల్పిస్తూ వైద్య ఆరోగ్యశాఖ జిఓ ఆర్‌టి నం.492; తేది.27.09.2018న జారీ చేసింది. దీని ప్రకారం....

- తొలుత ఉద్యోగులు, పెన్షనర్లు వారి జీవిత భాగస్వాములకు పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు (మాస్టర్ హెల్త్ చెకప్) నిర్వహిస్తారు.
- దీనికోసం అయ్యే ఖర్చు రూ.4700/-, ఉద్యోగులు / పెన్షనర్లు, రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం భరించవలసి వుంటుంది.
- 40 సం॥ల వయస్సు పైబడిన ఉద్యోగులకు పూర్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న తేదీ నుండి 12 నెలల తరువాత మలి విడత ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అవకాశాన్ని కల్పిస్తారు. ఆ తరువాత ప్రతీ యేడాది వైద్యపరీక్షలు చేయించుకోవచ్చు.
- తొలిసారి నిర్వహించే పరీక్షలకు అయ్యే మొత్తం రూ.4700/-లలో సగం మొత్తాన్ని మూడు లేక ఆరు నెలల్లో ఉద్యోగి వేతనం నుండి రికవరీ చేస్తారు. (అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోవలసివుంది)
- ఆరోగ్య పరీక్షల నివేదికలను ఆన్‌లైన్‌లో ఉద్యోగులు చూసుకునేందుకు డిజిటల్ లాకర్ సౌకర్యాన్ని కల్పిస్తారు.
- ప్రతి యేడాది ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ఉద్యోగికి అవకాశం ఉంటుంది.
- ఆరోగ్యం సంపూర్ణంగా ఉన్నవారికి ఆకుపచ్చ గుర్తు గల కార్డును కేటాయిస్తారు.
- ఎన్‌టిఆర్ ఆరోగ్య వైద్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉన్న ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రులతోబాటు ట్రస్టుకు అనుబంధంగా వున్న 400 ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అవకాశం వుంటుంది.
- వీటితోబాటు హైదరాబాద్, బెంగళూరులో కూడా ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించనున్నారు.
- ఈ పథకానికి 400 కోట్లు వ్యయం అవుతుండగా, దాదాపు 15లక్షలమంది ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు ప్రయోజనం పొందుతారని అంచనా వేస్తున్నారు. మొత్తం వ్యయం 400 కోట్లలో సగంమొత్తం ఉద్యోగుల నుండి వసూలు చేయనున్నారు.

పైన పేర్కొన్న ఆసుపత్రులలో అందరికీ ఒకేసారి వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం లేనందున; మొత్తం ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు చేయించుకునేందుకు కనీసం 6 నెలలు సమయం పట్టే అవకాశమున్నందున వెబ్‌సైట్ ద్వారా సమయాన్ని కేటాయించనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య ప్రకటించారు. అయితే నగదు రహిత వైద్యం పేరుతో ఇహెచ్‌ఎస్ పథకం ప్రవేశపెట్టినా ఈనాటికీ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రులు హెల్త్‌కార్డుపై వైద్యం చేసే బదులు మెడికల్ రీయింబర్స్‌మెంట్ వైద్యమే అందిస్తున్నాయి. మరికొందరు వారు నిర్ణయించిన అదనపు సొమ్ము కట్టిన తర్వాతనే హెల్త్‌కార్డుపై వైద్యం చేయడానికి అంగీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల ఆరోగ్య పరీక్షలపై విడుదల అయిన ఉత్తర్వులు అమలుపై సందేహాలు నెలకొంటున్నాయి. కాబట్టి ఇప్పటికైనా నిర్లక్ష్యం విడనాడి ఉద్యోగులు/ పెన్షనర్లుకు ఉచిత వైద్య సదుపాయం అందించడంతోబాటు రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం పూనుకోవాలని యుటియఫ్ డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో ప్రభుత్వ, పంచాయితీరాజ్, మున్సిపల్ ఉద్యోగులతోబాటు ఎయిడెడ్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్సు, మోడల్ స్కూల్సు తదితర మేనేజిమెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లు అందరికీ ఈ సౌకర్యాన్ని వర్తింపజేయాలి.




**సిపిఎస్** విధానం రద్దు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో వాయిదా తీర్మానం ఇచ్చి చర్చకు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు సిపిఎస్ రద్దుకు సిద్ధం అని ప్రకటించాయి.

అయినా అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం సిపిఎస్ రద్దుపట్ల కఠిన వైఖరి అవలంభిస్తోంది.

శాసనసభా సమావేశాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తూ తీర్మానం చేయాలని ఫ్యాప్టో సెప్టెంబర్ 1వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్‌లు దిగ్బంధనం చేసింది. ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో 18వ తేదీన 'ఛలోఅసెంబ్లీ'కి పిలుపునిచ్చింది.

ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోగా ఉద్యమాన్ని అణిచివేయాలని ఛలో అసెంబ్లీ భగ్నం చేయాలని రాష్ట్రమంతటా ఎక్కడిక్కడ టీచర్లను అదుపులోకి తీసుకొని ఉపాధ్యాయులను ఇళ్ళవద్ద, పాఠశాలల వద్ద, రైల్వే స్టేషన్‌లలో, బస్టాండ్‌లలో టోల్‌గేట్‌ల వద్ద కాపలాకాసి అరెస్టులు చేశారు.

అయిన వేలాదిమంది రాజధానికి తరలివచ్చారు. అసెంబ్లీకి వెళ్ళే సిటి బస్సులు రద్దుచేసింది. విజయవాడ నగరం పోలీసు పహారాలోకి వెళ్ళింది. రైళ్ళు దిగివచ్చిన వారిని రైల్వేస్టేషన్ నుండి అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఉపాధ్యాయ సంఘాల కార్యాలయాలవద్ద పోలీసు కాపలా పెంచారు. ప్రధాన నాయకత్వాన్ని అరెస్టు చేయాలని ముందురోజంతా ప్రయత్నించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంవద్ద పోలీసులు మోహరించి రాష్ట్రంలో దూర ప్రాంతాల నుండి వచ్చిన వారిని అరెస్టు చేశారు.

పోలీసుల నిర్బంధాన్ని దాటి రాజధానికి చేరిన ఉపాధ్యా యులు ఫ్యాప్టో నాయకత్వంతో లెనిన్ సెంటర్ నుండి ఛలో అసెంబ్లీకి సిద్ధంగా బయలుదేరారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయులను అరెస్టులు చేయటం ప్రారంభిం చారు. పోలీసులతో ఉపాధ్యాయులు పెనుగులాట యుద్ధవాతా వరణం తలపించింది. అనేకమందిని ఈడ్చేశారు. మహిళా టీచర్లపట్ల కర్కశంగా వ్యవహరించారు. అయినా రెండు గంటలపాటు అరెస్టుల పర్వం కొనసాగింది. విజయవాడ సిటీ, చుట్టు ప్రక్కల పోలీసు స్టేషన్లు ఉపాధ్యాయులతో నిండిపోయాయి. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా అన్ని స్టేషన్‌లలో ధర్నాలు, నినాదాలతో హోరెత్తాయి.

**శాసనమండలిలో వాకౌట్ - ఎమ్మెల్సీల అరెస్టు :**

ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, సిపిఎస్ రద్దు పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, బొడ్డునాగేశ్వరరావు, రాము సూర్యారావు మరియు కత్తి నరసింహారెడ్డి శాసన మండలి నుండి వాకౌట్ చేశారు.

అనంతరం ఉపాధ్యాయులను పరామర్శించడానికి లెనిన్ సెంటర్‌కి వచ్చిన ఎమ్మెల్సీలందరిని కూడా పోలీసులు అరెస్టు చేసి వివిధ స్టేషన్‌లకు తరలించారు. అరెస్టు అయిన వారందరిని సాయంత్రం 5 సం॥ల తర్వాత స్వంత పూచీకత్తుతో వదిలేశారు.

ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తున్న ఉపాధ్యాయుల్ని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని ఫ్యాప్టో ఖండించింది. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, చాక్‌డౌన్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది.

సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాడతామని, ప్రభుత్వం తనవైఖరి స్పష్టం చేయాలని లేకుంటే తగిన మూల్యం తప్పదని ఫ్యాప్టో ప్రకటించింది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

# ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఆందోళన



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగం ప్రధాన సమస్యగా మారినది. ఇప్పటికే 34 లక్షలమంది నిరుద్యోగులు ఉండగా, సంవత్సరానికి 3లక్షలమంది డిగ్రీలు పూర్తిచేసి విద్యాలయాల నుండి బయటకివస్తున్నారు. రాష్ట్రంలో 20 యూనివర్శిటీలు, 350 ఇంజనీరింగ్ కాలేజీలు, 200 బి.ఫార్మసీ కాలేజీలు, 250 ఎంబిఏ, ఎంసిఏ కాలేజీలు, 1200 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటినుండి బయటకు వస్తున్న పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. రాష్ట్రానికి ప్రధానమైన ఐ.టి. కంపెనీలు ఏవీ ఇంతవరకు రాలేదు. పెట్టుబడుల ప్రవాహం ప్రభుత్వం ప్రకటించినట్లుగా లేదు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. రాష్ట్ర విభజన సమయంలో నియమించిన కమలనాధన్ కమిటీ వివిధ శాఖలలో 1,42,825 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తేల్చినది. గత నాలుగేళ్లుగా వివిధ శాఖలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు 70వేలకు పైగా పదవీ విరమణ చేశారు. మొత్తం 2,12,000కుపైగా ఖాళీలుంటే ప్రభుత్వం ఇప్పటికి కేవలం 18వేల పోస్టులు మాత్రమే భర్తీ చేసినది. అన్ని పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, యువజన సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి.

**డిఎస్‌సి పరీక్ష – నెరవేరని వాగ్దానాలు :**


ప్రతి సంవత్సరం డిఎస్‌సి నోటిఫికేషన్ యిస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినది. ఇప్పటికి 2014లో ఒక నోటిఫికేషన్ మాత్రమే యిచ్చినది. ఇప్పుడు రాష్ట్రంలో 22వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగాఉంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీచేస్తామని ప్రకటించినది. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో 5వేలు, మున్సిపల్ స్కూళ్లలో 1,100 పోస్టులు భర్తీ చేస్తామని చెబుతున్నారు. గుంటూరు వంటి జిల్లాలో ఎస్‌జిటి పోస్టులు కేవలం 11 మాత్రమే ఉండటంతో అభ్యర్థులు తీవ్ర నిరాశలో వున్నారు. పిఇటిలో 1056 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి, ఇప్పుడు 13 జిల్లాలకు కలిపి 47 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించటంతో పి ఇటి అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి ఇప్పటికైనా ఆ శాఖపై దృష్టిపెట్టి, మొత్తం 22 వేల పోస్టులు భర్తీ చేయాలి.

**గ్రూప్స్ పరీక్షలు – ఏ.పి.పి.ఎస్.సి:**

దాదాపు 5లక్షల మంది అభ్యర్థులు గ్రూప్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. గ్రూప్–II సర్వీస్‌లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 5వేల ఖాళీలుంటే, 2వేల ఖాళీలైనా భర్తీ చేస్తారని నిరుద్యోగులు ఆశించారు. ఇప్పుడు కేవలం 335 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ యివ్వాలని నిర్ణయించటంతో నిరుద్యోగు లు తీవ్ర ఆశాభంగం చెందారు. గ్రూప్–III పంచాయితీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా 5వేల ఖాళీలుంటే యిప్పుడు కేవలం 1000 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ యిస్తున్నాయి. గ్రూప్–I సర్వీసులు 182 పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పనితీరు నిరుద్యోగులకు, పేద అభ్యర్థులకు, గ్రామీణ ప్రాంతాల వారికి అనుకూలంగా లేదు. ఆన్‌లైన్ పరీక్షలు యిష్టానుసారం నిర్వహిస్తున్నారు. కమీషన్ విడుదల చేసిన వార్షిక షెడ్యూల్‌ను అమలు చేయలేకపోయినది. సిలబస్‌లను తరచుగా మారుస్తూ అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నారు. ఉన్న పరీక్షలకు కూడ ప్రిలిమినరీ, మెయిన్స్ పేరుతో పరీక్షలను నిర్వహించి అభ్యర్థులపై ఒత్తిడి పెంచుతున్నారు. చైర్మన్ శ్రీ పి. ఉదయభాస్కర్ ఇప్పటికైనా సామాజిక వాస్తవాలను గుర్తించి ఏ.పి.పి.ఎస్.సి. పనితీరును మెరుగుపరచాలి.

పాలిటెక్నిక్ అధ్యాపకులు 310, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు 200, జూనియర్ కళాశాలల అధ్యాపకులు 200 పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. వీటి సంఖ్యను యింకా పెంచవలసిన అవసరమున్నది. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా షుమారు సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్స్ పోస్టులు 2,500 పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించాయి. ఈ పోస్టులు షుమారు 5వేలవరకు ఖాళీలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగుల ఆందోళనను గుర్తించి అన్ని పోస్టులు భర్తీ చేయవలసిన అవసరమున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగభృతి నిరుద్యో గులకు ఎంతమాత్రం సంతృప్తి కలిగించలేదు. పోస్టులు సంఖ్యను పెంచటానికి నిరుద్యోగ, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు చేసే ఆందోళనకు అందరూ మద్దతు పలకాలి. ☯

## జిల్లా కార్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలి

# జిల్లా కేంద్రాల్లో ధర్నాలు



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 27,28,29 తేదీల్లో జిల్లాస్థాయి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్రాల్లో ధర్నాలు జరిగాయి. డిఇఓ కార్యాలయం, జిల్లా పరిషత్, ఏపిజిఎల్ఐ, డిటిఓ కార్యాలయాల్లోని పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్స్‌తో డిఇఓ, కలెక్టర్ కార్యాలయాల ఎదుట జరిగిన ధర్నాల్లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సర్వీసు రెగ్యులరైజేషన్ జరపాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో జాప్యం తొలగించాలని అవినీతికి పాల్పడుతున్న ఎంఇఓలపై చర్యలు తీసుకోవాలని, బోధనేతర పనులు తొలగించాలని విద్యాశాఖ మరియు స్థానిక కలెక్టర్‌లు పెట్టిన యాప్‌లు తొలగించి ఉపాధ్యా యులకు ఆన్‌లైన్ పనిభారం తొలగించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.

చిత్తూరు జిల్లా ఈషా, అనంతపురంలోని ప్రథమ్ సంస్థల ద్వారా ఇచ్చే ట్రైనింగ్‌లు, పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో అందించాలని, బాలికలకు సైకిళ్ళు, నాప్‌కిన్స్ అందించాలనే డిమాండ్స్‌తోపాటు ఎస్‌సిఇఆర్‌టి ఇచ్చిన అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలని, అదనపు పరీక్షలు రద్దుచేసి పరీక్షల విధానం స్పష్టం చేయాలని ధర్నాల్లో పాల్గొన్నవారు డిమాండ్ చేశారు. వర్క్ అడ్జస్టుమెంట్ పేరుతో అనేక జిల్లాల్లో విద్యాశాఖాధికారులు, అక్రమ డెప్యుటేషన్స్ పెద్దఎత్తున వేశారని అవన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర స్థాయిలో పెండింగ్‌లో ఉన్న స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కరించి పాత పద్ధతిలో వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని, ఉన్నతపాఠశాలల్లోని పండిత, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, జిల్లా పరిషత్, మున్సిపల్ టీచర్ల అంతర్ జిల్లా బదిలీలు వెంటనే చేయాలని, విద్యాశాఖ నుండి అన్ని ఖాళీలు పోస్టులు భర్తీ చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు జరిగాయి.

రాష్ట్రస్థాయి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి సమస్యలపై ఆయా కార్యాలయాల అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ధర్నాలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాల్లో డిఇఓలు ధర్నా శిబిరాల్లోకి వచ్చి తమ స్థాయి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతోపాటు యుటియఫ్ నాయకత్వంతో చర్చలు జరిపారు. కొన్ని సమస్యలు పరిష్కారం చేశారు.

విశాఖ జిల్లాల్లో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ధర్నాలో పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయినులు ఎక్కువమంది పాల్గొన్నారు. డిఇఓ కార్యాలయానికి చొచ్చుకొని వెళ్ళే ప్రయత్నం చేశారు. అనంతరం డిఇఓ అక్టోబర్ 1వ తేదీన జిల్లా శాఖతో చర్చలు జరిపారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఏ.కృష్ణసుందరరావు కృష్ణా జిల్లా జిల్లా విద్యాశాఖ కార్యాలయం సూపరిండెంట్ అనుచిత వైఖరిని మార్చుకోవాలని డిఇఓ దృష్టికి తీసుకువెళ్ళారు. సమస్యలు పరిష్కారం చేస్తామని డిఇఓ హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో జరిగిన అక్రమ డెప్యుటేషన్స్‌పై విచారణ జరిపి రద్దు చేయాలని, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిఇఓతో చర్చలు జరిగాయి.

విజయనగరం జిల్లాలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, గుంటూరు జిల్లాలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఐక్య ఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, కార్యదర్శి ప్రభాకర వర్మ, మాజీ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు, పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, కార్యదర్శి వి.కనకదురర్గ, విజయనగరం, విశాఖ జిల్లాలల్లో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఎం. వాగ్దేవి, నెల్లూరులో ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, చిత్తూరులో పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, కడపలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, కర్నూలులో రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, అనంతపురంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ జరిగిన ధర్నాల్లో పాల్గొన్నారు.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |

# ఓటర్ల నమోదుపై వర్క్‌షాప్

### శ్రీకాకుళం జిల్లా

**ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా నమోదు చేయించుకోండి**




2019 మార్చిలో జరిగే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం నవంబర్ 6వరకు ఉన్నందున ఉపాధ్యాయులు, అధ్యాపకులు వెంటనే ఓటు నమోదు చేసుకోవలసిందిగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తిని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా గెలిపించేందుకు ఇప్పటినుంచే కృషి ప్రారంభించాల్సిందిగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్‌లు పిలుపునిచ్చారు.

అక్టోబర్ 2న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్‌షాప్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది.

ముందుగా మహాత్మా గాంధీజీ 150వ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.వాగ్దేవి, గౌంటి గిరిధర్‌లు పూలమాలలువేసి నివాళులర్పించారు. యుటియఫ్ సీనియర్ నాయకులు గుల్లపల్లి రామలక్ష్మి అకాలమృతికి సమావేశం సంతాపం ప్రకటించింది.

జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ అవినీతి, అక్రమాలు చేస్తున్న వంగర ఎంఇఓ ఉపాధ్యాయులను వేధిస్తుంటే జిల్లా విద్యాశాఖాధికారి చోద్యం చూడటం సరికాదని, ఎంఇఓపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఏపి మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుంట లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి బి. సురేష్‌లు ప్రసంగిస్తూ ఏపి మోడల్ స్కూల్స్‌ను పాఠశాల విద్యారంగంలో విలీనం చేసి, మోడల్ స్కూల్స్ టీచర్ల, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

సమావేశంలో యుటియఫ్ నాయకులు పి.పద్మశ్రీ, .జి.శారద, పి.రమణి కుమారి, మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాజు, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా నాయకులు పి.ధర్మారావు, బాబూరావు, కోరాడ వైకుంఠరావు, లక్నోజీ శ్రీనివాస్, కె.చంద్రరావు, పి.సూర్య ప్రకాష్, హెచ్.అన్నాజీరావు, ఎస్.మహేష్, కె.వి.డి.ప్రసాద్, బర్రి పురుషోత్తం, జి.కోదండరావు, బి.రవికుమార్, పి.రవికుమార్, ఎ.రవి, వెంకటరమణ, ఎస్.రాజేష్ బాబు, జి.జనార్ధనరావు, కె.శ్రీహరి, ఎస్‌పి పండా, పి.కుమారస్వామి, జయరాం మాలి, పి.చిన్నారావు, కె.జయరాం, ఎ.చిన్నవాడు, ఎస్. ఈశ్వరరావు, పి.మోహనరావు, కరుణాకర్, బొడ్డేపల్లి క్రాంతి కుమార్ తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

### విజయనగరం జిల్లా

**ఎన్నికల సంస్కరణలపై విస్తృతంగా సదస్సులు**



విజయనగరం జిల్లాలో ప్రస్తుత వర్తమాన పరిస్థితులు – ఎన్నికల సంస్కరణలు అనే అంశంపై విస్తృతంగా సదస్సులు – స్టడీ సర్కిల్స్ నిర్వహించారు. దేశంలో, రాష్ట్రంలో నేటి పాలకుల విధానాలు అన్ని రంగాలపై ప్రభావం చూపుతున్నాయని, అశాస్త్రీయంగా జమిలి ఎన్నికలను ముందుకు తెస్తున్నాయని సదస్సులలో స్టడీ సర్కిల్సులో పాల్గొనే వక్తలుగా ఎం.కృష్ణమూర్తి, కె.శేషగిరి, వి.శ్రీనివాసరావు, కె.ఎస్.ఎస్.ప్రసాద్, కె.విజయగౌరి అన్నారు. పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, గజపతినగరం, విజయనగరం, రామభద్రపురంలలో స్టడీ సర్కిల్స్ జరిగాయి. గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో స్టడీసర్కిల్స్ నిర్వహించారు.

### పశ్చిమగోదావరి జిల్లా

**పిడిఎఫ్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి**




**భీమవరం :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానం నుండి పోటీచేసే పిడిఎఫ్ అభ్యర్థి విజయానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. భీమవరం డివిజన్ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్‌షాపు స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాము సూర్యారావు పాల్గొని ప్రసంగించారు. ఆయన


మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను చట్టసభల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడానికి త్వరలో జరగబోయే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి, అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి, ప్రధానంగా ఉపాధ్యాయుల, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించడానికి, వాటిని పరిష్కరించడానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేసిన కృషి అందరికీ తెలిసిన విషయమేనన్నారు. సిపిఎస్ రద్దు కోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో చేసిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం స్పందించి దాని రద్దుకోసం ఆలోచిస్తున్నదన్నారు. 2015 నవంబర్ 1వ తేదీకి పూర్వం గ్రాడ్యుయేషన్, డిప్లొమో పూర్తిచేసిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. పాత ఓటరు లిస్టులు చెల్లుబాటు కావన్నారు. యుటియఫ్ జిల్లాలోని అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ఓటర్లను ఆన్‌లైన్‌లో నమోదుచేసే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిని పట్టభద్రులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలలో పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవడానికి వర్క్‌షాపులో పాల్గొన్న వారందరూ కర్తవ్యంగా తీసుకోవాలన్నారు.

ఈ వర్క్‌షాప్‌లో జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పి.శ్రీనివాసరాజు, జెవివి జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.శివరాజు, ఎ.మణికంఠ, వినయ్, క్రాంతి, ప్రజా నాట్యమండలి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్‌వలీ, కె.నారాయణ, సిఐటియు నాయకులు బి.ఆంజనేయులు, చేబోలు సత్యనారాయణ, డివైఎఫ్ఐ అల్లూరి అరుణ్, సిఐటియు జిల్లాకార్యదర్శి బి.వి.వర్మలు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పి.ఎస్.విజయరామరాజు, జి.సుధాకర్, సురేష్, పుల్లారావు, ప్రసాద్‌బాబు, కుమార్‌బాబ్జీ, దేవిడ్ రాజు, అబ్రహాం, బుచ్చిరాజు, శ్యామలరావు, భవానీ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

## ఓటర్ల ఎన్‌రోల్మెంట్ వర్క్‌షాప్



అక్టోబర్ 2న కృష్ణాజిల్లా ఓటర్ల ఎన్‌రోల్మెంట్ వర్క్‌షాపు ఎం.బి. విజ్ఞాన కేంద్రం విజయవాడనందు యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ ముఖ్య అతిథిగా హాజరై నేడు రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను, ఉద్యోగ, ఉపాధ్యాయులకు చేయవలసిన కర్తవ్యాలను విశదీకరించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో చేసిన కృషిని వివరించారు. సిపిఎస్ రద్దు అంశాన్ని ఒక రాజకీయ ఎజెండాగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలిలో ప్రస్తావించారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని విద్యా సంస్థలు, ఫ్యాక్టరీల, సంస్థల్లో ఉన్న గ్రాడ్యుయేట్స్ 01.11.2015కు ముందు గ్రాడ్యుయేట్స్ అయిన వారందరీ ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసేందుకు కృషి చేయాలన్నారు. అన్ని మండల, పట్టణ, నగరశాఖలు ఎన్నికల ఎన్‌రోల్మెంట్ కొరకు 'కమిటీలు వేసి' ప్రజా సంఘాలను కలుపుకోవాలని, ఎన్‌రోల్మెంట్‌ను జయప్రదంగా నిర్వహించాలని కోరారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సంఖ్యను శాసనమండలిలో పెంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. శాసనమండలిలో మరియు బటయ, నిరుద్యోగులు, ప్రజలు, ఉద్యోగులు పోరాటానికి మద్దతుగా నిలిచామని, ప్రగతిశీల ఉద్యమ పోరాట యోధులు చట్టసభల్లో మరింతమంది ఉండేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ ఓటరు నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిఐటియు నాయకులు రఘు, డి.వి.కృష్ణ, జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జి.రమేష్, సహాధ్యక్షులు జె.లెనిన్‌బాబు, కె.భగీరధి, కోశాధికారి ప్రసాదరావు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రజా సంఘాలు సిఐటియు, ఎల్ఐసి, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

## పట్టభద్రుల ఓటర్లుగా నమోదవ్వాలి



కృష్ణా,గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 2019 మార్చిలో జరిగే ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం (పిడిఎఫ్) మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సూచిం

చారు. స్థానిక యుటియఫ్ కార్యాలయంలో అక్టోబర్ 2న పట్టభద్రుల ఓట్ల నమోదుపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటానికి రాజకీయాలకు అతీతంగా ఏర్పాటుచేసిన శాసన మండలిలో పిడిఎఫ్ ఫోరం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయాలను ఆచరణలో చూపారని, ప్రజల సమస్యలపై అటు శాసనమండలిలోనూ ముందున్నారని చెప్పారు. యువతే దేశానికి వెన్నెముక అని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన విధంగా ఓటర్ల నమోదుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2018 నవంబర్ 1కంటే మూడేళ్లముందు డిగ్రీ పూర్తిచేసిన వారు ఓటర్లుగా నమోదవటానికి అర్హులని తెలిపారు. ఎన్నికలంటే ధనం, కులం, ఆధిపత్యం అనే ప్రభావం నుండి నీతి, నిజాయితీ, నిబద్ధత, ప్రజలపట్ల ఆచంచల విశ్వాసం అని నిరూపించిన గొప్ప నాయకులు పిడిఎఫ్ ఎమ్మెల్సీలని పేర్కొన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి యం.హనుమంతరావు ఓటర్ల నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఫారం-18ని పూర్తిచేసి, దానికి డిగ్రీ సర్టిఫికెట్ జతచేసి, నివాస ధృవపత్రం, ఒక ఫోటో తప్పనిసరిగా జతచేసి, స్థానిక ఎంఆర్ఓ, ఎండిఓ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగి అయితే ఫారం-18లో 3వ షెడ్యూలు పూర్తిచేసి సంబంధిత శాఖ అధిపతితో సంతకం చేయించి ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో సిఐటియు బాధ్యులు పి.రామారావు, జి.చలమయ్య, కె.నాగేశ్వరరావు, ఎల్ఐసి నాయకులు వి.వి.కె.సురేష్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి, జిల్లా నాయకులు ఎం.డి.గౌస్, విజయసారథి, పి.ప్రేమ్ కుమార్, ఎన్.తాండవకృష్ణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

### యుటియఫ్ ఆధ్వర్యంలో ఎన్నికలు - సంస్కరణలు పై అవగాహన కార్యక్రమం



**మాచర్ల :** అక్టోబర్ 4న స్థానిక పెన్షనర్స్ హోమ్‌లో ఎన్నికలు - సంస్కరణలు పై అవగాహన తరగతులు మాచర్ల అధ్యక్షుడు పల్లా రామారావు అధ్యక్షతన జరిగినది.

ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ జమిలి ఎన్నికలు, ఓట్ల నమోదుకు అర్హతలు, నమోదు విధానంపై పూర్తిగా అవగాహన కల్పించారు.

కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానం మార్చికి ఖాళీ అవుతుందనీ, పిడిఎఫ్ అభ్యర్థి బొడ్డు నాగేశ్వరరావు అంగన్వాడీ, కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత, జీతాలపెంపు, ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో గట్టిగా మాట్లాడి కృషి చేశారని వివరించారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గంలో అందరూ క్రొత్తగా ఓట్లు నమోదు చేయించుకోవలసిందేనని, 31.11.2015ముందు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఫారం-18తోపాటు డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఒక ఫోటోతో ఎంఆర్ఓ / ఎండిఓ ఆఫీసులో నవంబర్ 6లోపు అందజేయాలని సూచించారు.

ఓటు నమోదు దరఖాస్తులు స్థానిక యుటియఫ్ నాయకులు గాలిబ్ సాహెబ్, సిఐటియు నాయకులు బి.మహేష్, శోభన్‌కుమార్ లు సంప్రదించవచ్చని యుటియఫ్ జిల్లా కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.వి.ఎస్. నాగరాజు, ఎం.గోవిందు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ.ఆంజనేయ నాయక్, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నాసర్ రెడ్డి, ఎ.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు నాగార్జున రాజు, జె.వి.కె.ఎస్.ప్రసాదు, రమేష్ నాయుడు, శంకర రావు, రామకృష్ణ, ఏడుకొండలు, పట్టాభిరామారావు, రమణారెడ్డి, కేశవరెడ్డి, ఉయ్యాల కోటేశ్వరరావు, చోక్లా నాయక్, ఖాదర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జిల్లా

### కమిటీల పేరుతో కాలయాపన తగదు



**కొత్తూరు :** సిపిఎస్ విధానం రద్దు చేయాలని ఫ్యాప్టో అనేక ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు, ఫ్యాప్టో జిల్లా నేత రెడ్డి మోహనరావు అన్నారు. మండలంలోని నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాల అవరణలో అక్టోబర్ 4న యుటియఫ్ మండలశాఖ కార్యవర్గ సమావేశాన్ని మండల శాఖ అధ్యక్షుడు బోద శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎస్ రద్దు చేస్తామని రాష్ట్ర ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చెప్పినా, అధికార తెలుగుదేశం స్పందించకపోవడం దారుణమన్నారు. అనేక ఉద్యమాలు చేపట్టి నప్పటికీ ప్రభుత్వ తీరు మారడం లేదన్నారు. ఈ నెల 23న ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లానుంచి ఉద్యోగులు, ఉపాధ్యా యులు హాజరుకావాలని కోరారు.

విద్యారంగంలో పలు సమస్యలున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జిల్లా కార్యదర్శి దండు ప్రకాశరావు అన్నారు. మండలశాఖ ప్రధానకార్యదర్శి బర్రి పురుషోత్తతం, మాదవరావు, దార రాజు, పి.లక్ష్మణరావు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :**

గౌరవాధ్యక్షులు దార రాజు, అధ్యక్షులు బోడ శ్రీనివాసరావు, సహాధ్యక్షులు సంతోష్‌కుమార్, స్వర్ణలత, ప్రధానకార్యదర్శి బర్రి పురుషోత్తం, కోధికారి కె.క్రాంతికుమార్, కార్యదర్శులుగా 9మంది, జిల్లా కౌన్సిలర్లుగా 7గురు ఎంపికయ్యారు. ఆడిట్ కన్వీనర్ బట్టు గణేష్, అకడమిక్ కన్వీనర్‌గా హరినాధరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలతోపాటు స్కూల్ కాంప్లెక్స్, ఉన్నత పాఠశాలల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా డి.ప్రకాశరావు వ్యవహరించారు.

### మండల యుటియఫ్ సంఘం ఎన్నిక

**ఎచ్చెర్ల :** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలశాఖ యుటియఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక అక్టోబర్ 4న జరిగింది. మండల శాఖ గౌరవాధ్యక్షుడిగా వి. అప్పారావు, అధ్యక్షుడిగా సిహెచ్.రామారావు, సహాధ్యక్షుడిగా కె.వి.ఎం.సత్యన్నారాయణ, మహిళా సహాధ్యక్షులుగా ఎస్.స్వర్ణ కుమారి, కోశాధికారిగా జి.విశ్వనాధరావు, ప్రధాన కార్యదర్శిగా బి.క్రాంతికుమార్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా కోశాధికారి అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### గండేపల్లి మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లాలో అన్ని శాఖలకంటే ముందు క్యాంపెయిన్ నిర్వహిం చడమే గాకుండా నిర్మాణం కూడా ముందు జరిపి గండేపల్లి మండలశాఖ ఆదర్శమైనది. అక్టోబర్ 1వ తేదీన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, మల్లేపల్లినందు మహమ్మద్ రఫీ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఎన్నికల పరిశీలకులుగా హాజరైనారు. జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్ ఆధ్వర్యంలో మండల శాఖకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

నూతనంగా ఎన్నికైన గండేపల్లి మండల ఆఫీస్ బేరర్స్ :

గౌరవాధ్యక్షులు ఎస్.డేవిడ్‌రాజు, అధ్యక్షులు టి.వి.వి. శ్రీనివాస్, సహాధ్యక్షులు జె.వి.వి.సత్యనారాయణ, ఐ.డి.కె.డి. రాజేశ్వరి, ప్రధానకార్యదర్శి సిహెచ్.సతీష్‌బాబు, కోశాధికారి ఎం.వీర్రాజు, కుటుంబ సంక్షేమ కార్యదర్శి బి.వీర్రాజు, పత్రికా బాధ్యులు షేక్ బాలాజీ, మహిళా కార్యదర్శి సిహెచ్.లక్ష్మీదేవి, కార్యదర్శులు వి.ఎస్.భాస్కరరావు, బి.వి.పవన్‌కుమార్, ఎ.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ కుమార్, కె.ఎస్.ఎస్.నారాయణ, ఆర్. శ్రీనివాస్, ఇ.వి.వి. సూర్యనారాయణ, ఆడిటర్ డి.రాజాబాబు, జిల్లా కౌన్సిలర్లు పి.నాగేశ్వర రావు, పి.సత్యనారాయణ, మహమ్మద్ రఫీ, వి.యస్.రామలక్ష్మి.

## పెట్రోలు, డీజిల్ ధరలను జిఎస్‌టి పరిధిలోకి తేవాలి



అడ్డూ, అదుపులేకుండా పెరుగుతున్న పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ గుంటూరు జిల్లాశాఖ నిరసన ప్రదర్శన చేసింది. సంఘ జిల్లా కార్యాలయం నుండి శంకర్ విలాస్‌వరకు జరిగిన ప్రదర్శనలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అంతర్జాతీయ మార్కెట్ ధరల హెచ్చు, తగ్గులతో నిమిత్తం లేకుండా ఎప్పుడూ ధరలు పెరుగుతూనే ఉన్నాయని, అన్ని వస్తువులను జిఎస్‌టి పరిధిలోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం పెట్రోలును మాత్రం తేలేదని, ఇప్పటికైనా పెట్రోలును జిఎస్‌టి పరిధిలోకి తెస్తే చమురు ధరలు 20 నుండి 30 రూపాయలవరకు తగ్గుతాయని, వెంటనే ఆ పని చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నుల శాతాన్ని కొంతమేరకైనా తగ్గించడానికి సిద్ధపడటం లేదని, ఒక రకంగా ప్రభుత్వాలే వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నాయని అన్నారు. ప్రజల సంక్షేమంకంటే వారి ద్వారా వచ్చే పన్నులకే విలువ ఇస్తున్నారని, ప్రజలంటే పన్నులుకట్టే వారుగా పరిగణిస్తున్నారని అన్నారు.

యుటియఫ్ ప్రచురణల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ చమురు ధరలు పెరగడం వల్ల అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరగటమే కాక, రవాణా రంగం, పారిశ్రామిక రంగం దివాలా తీసి ఆర్థిక సంక్షోభానికి కారణమవుతుందని అన్నారు. రూపాయి విలువ దారుణంగా పడిపోయిందన్నారు.

ఈ ప్రదర్శనలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల కె.నాగమల్లేశ్వరరావు, యం.హనుమంతరావు, గౌరవాధ్యక్షుడు ఎం.డి.గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.జగదీష్‌కుమార్, కేదార్‌నాధ్, జిల్లా కార్యదర్శి ఎం.డి.షకీలాబేగం, సీనియర్ కార్యకర్తలు జి.ప్రభుదాస్, కోటేశ్వరరావు, శంకర్‌సింగ్, ఉదయభాస్కర్, మదన్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా

**తూర్పుగోదావరి జిల్లా**

### విజయవాడలో ఫ్యాప్టో నాయకుల అరెస్టు

**సఖినేటిపల్లి (రాజోలు) :** సిపిఎస్ రద్దుపై సెప్టెంబర్ 18న ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్ళిన రాజోలు మండలానికి చెందిన పలువురు ఫ్యాప్టో నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఫ్యాప్టో నాయకులు నల్లి విశ్వనాథం, పి. సూర్యచంద్రరరావు, పి. చంద్రశేఖర్, జెల్లా శ్రీనివాస్, గేదెల శివశంకర్, ఎం.రాజేష్‌రాజు, పివివి సత్యనారాయణ, శ్రీనివాస్‌లతో పాటు మరికొంతమందిని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అక్కడి నుంచి బస్సులో పెనమలూరు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్టేషన్ వద్ద వారంతా ఆందోళన చేశారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి నల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు అయ్యేవరకూ తమ పోరాటం కొనసాగుతుందని విశ్వనాథ్ తేల్చిచెప్పారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండించండి




**భీమవరం :** సిపిఎస్ రద్దు చేయాలని ఫ్యాప్టో మరియు ఏపిసిపిఎస్ యుఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఛలో అసెంబ్లీలో పాల్గొన్న ఉపాధ్యాయులను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసనగా భీమవరం డివిజన్ స్థాయిలో ఫ్యాప్టో మరియు ఏపిసిపిఎస్ యుఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి మాట్లాడుతూ పాత పెన్షన్ ఇవ్వాలని అనేక పోరాటాలు చేసినప్పటికి ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేని కారణంగా ఈ నెల 18వ తేదీన ఛలో అసెంబ్లీకి పిలుపునిస్తే వేలాదిమందిని అరెస్టు చేసిందన్నారు. దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైన ఉపాధ్యాయుల అసంతృప్తిని తెలుసుకొని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, ఫ్యాప్టో జిల్లా నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.ప్రకాశం మరియు టి.సురేష్, జి. సుధాకర్, జె.విజయలక్ష్మి, మల్లుల శ్రీనివాస్, సూర్యనారాయణ, సూర్య సత్యనారాయణ, జె.వి.ఆర్. మోహనరావు, కె.త్రిమూర్తులు, కె.సత్యప్రసాద్, జె.ఎన్.వి.హనుమంతరావు, ఎం.బి.వి.పద్మాజీ, బి. నాగేశ్వరరావు, ఆర్.రామ్మూర్తి, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఏ.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### సిపిఎస్ రద్దు చేయమంటే ముందస్తు అరెస్టులు అన్యాయం

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దుచేయాలని సెప్టెంబర్ 18న ఫ్యాప్టో రాష్ట్ర శాఖ ఛలో అసెంబ్లీకి పిలుపున జయప్రదం చేయటానికి జిల్లాలోని సిపిఎస్ మరియు ఓపిఎస్ ఉద్యోగులు పాల్గొనాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేయమంటే ముందస్తు అరెస్టులు చేయటం అన్యాయమన్నారు. సమస్య పరిష్కరించకుండా అరెస్టులతో ఉద్యమాలు ఆపాలనుకోవటం తగదన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సిపిఎస్ రద్దు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 16న రాత్రి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, ఏపి సిపిఎస్ యుస్ జిల్లా అధ్యక్షుడు పి.మహేష్‌బాబును అదుపులోనికి తీసుకొని 1 టౌన్ పోలీసులు తీసుకున్నారు. ఫ్యాప్టో సిపిఎస్ రద్దుకోసం 3 దశల పోరాటాలు, 17న నల్లబ్యాడ్జీలతో నిరసన, 18న ఛలో అసెంబ్లీ, 19న చాక్‌డౌన్ కార్యక్రమాలు జయప్రదం కాబటానికి ఉపాధ్యాయులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు



**బద్వేలు అర్బన్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న విన్నపాలను, ఉద్యమాలను ఖాతరు చేయకుండా ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఏపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా సెక్రటరీ జనరల్ మాదవ విజయ కుమార్ ఆరోపించారు. సిపిఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో పిలుపు మేరకు విజయవాడకు తరలి వెళ్తున్న ఉపాధ్యా యులను పోలీసులు

అరెస్ట్‌చేసి నిర్భందించడాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.

సిపిఎస్ రద్దుకు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అరెస్టు చేయించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జి.పద్మనాభ రావు, డి.పి.నరసింహులు, సుజాత, చంద్రశేఖర్‌రాజు, సుదర్శన్, వెంకటసుబ్బయ్య, నాగసుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి**



**కడప :** నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలంటూ ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులను అక్రమ అరెస్టులు చేసి నిర్భంధించడాన్ని నిరసిస్తూ కడపలోని గంగభావాని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాళెం మహేష్‌బాబు, నాగభూషణం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాక్‌డౌన్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన్మరణ సమస్య అయిన సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్దరించే విధంగా ఆదేశాలివ్వాలని లేకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ, ఉపాధ్యాయినీలు పద్మావతి, చంద్రవతి, లీలారాణి, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులకు నిరసనగా చాక్‌డౌన్**

**బద్వేలు :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను అరెస్టుచేసి నిర్భందించడాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చాక్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 19న బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఉపాధ్యాయుల ఆందోళనకు విద్యార్థులు సైతం మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమిస్తున్నా పాలకులు స్పందించకపోవడం దారుణమన్నారు. పాలకులంతా ఒక్కటై తెచ్చిన పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టం వల్ల లక్షలాదిమంది ఉద్యోగులు పెన్షన్ హక్కును కోల్పోయారన్నారు. ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్ళకుండా ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్ట్‌లు చేసి నిర్బంధించినప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు పోలీసుల నిర్బంధాన్ని ఛేధించుకొని విజయవాడకు తరలి వెళ్ళారంటే సమస్య తీవ్రత ఏ పాటిదో ప్రభుత్వం గుర్తించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ బద్వేలు మండల అధ్యక్షుడు పి.తిరుపాల్‌రెడ్డి, గోపవరం మండల ప్రధానకార్యదర్శి సి.కంచి రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు పి.శ్రీనివాసులురెడ్డి, ఎన్.విజయభాస్కర్, ఏపి సిపిఎస్ ఉద్యోగు సంఘం తాలూకా నాయకులు కె.గంగయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, పెంచలయ్య, వరలక్ష్మి, సురేష్‌కుమార్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**డోను పట్టణం :**




కర్నూల్ జిల్లా డోను పట్టణంలో ఫ్యాప్టో డోను తాలుకా ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సెప్టెంబర్ 20న డోను పట్టణంలో 200 మంది ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ జరిగింది. సెప్టెంబర్ 18వ తేదిన ఫ్యాప్టో ఆధ్వర్యంలో సి పి యస్ రద్దు కోరుతూ నిర్వహించిన ఛలో అసెంబ్లీ ఉద్యమాన్ని నీరు కార్చేందుకు,అసెంబ్లీ ముట్టడిని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ అరెస్టులు చేయించినందుకు ప్రభుత్వ వైఖరికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో డోను తాలుకా కన్వీనర్ జె.రామ చంద్రుడు గారు పాల్గొన్నారు.కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు, జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్, సుబ్బా రెడ్డి, డోను యుటియఫ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ బాబు,ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్,ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,ఆర్థిక కార్యదర్శి చిన్నప రెడ్డి,సహాధ్యక్షులు లక్ష్మి నాయక్,బొజ్జన్న, రాజ కుళ్లాయప్ప,చంద్ర మోహన్,యేసు రాజు,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న :** ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి పాఠశాల టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి మెమోలు ఇచ్చే అధికారం వుందా?

**– జె.ఎస్.ప్రకాశం, పెనుగొండ**

**జవాబు :** ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించిన సిబ్బందికి మెమోలు ఇచ్చే అధికారం కరస్పాండెంట్‌లకు మాత్రమే ఉంటుంది.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడు 2014 ఆగస్టు 29 నుండి సస్పెండ్ చేయబడి 2016 నవంబర్ నుండి సర్వీసులో చేరినారు. పిఆర్‌సి ఫిక్సేషన్ చేసి చేరిన తేదీ నుండి ఆర్థిక లాభం వర్తింపజేసినారు. సస్పెన్షన్ కాలానికి సబ్సిస్టెన్స్ అలవెన్స్ పిఆర్‌సి ప్రకారం పెంపుదల చేయవచ్చా? సస్పెన్షన్ ముందు పీరియడ్ పిఆర్‌సి బకాయిలు చెల్లిస్తారా?

**– ఐ.పవన్‌కుమార్, నెల్లూరు**

**జవాబు :** పిఆర్‌సి అమలు నాటికి తిరిగి ఉద్యోగంలో చేరినందున సబ్సిస్టెన్స్ అలవెన్స్ పెంపుదల ఉత్పన్నంకాదు. సస్పెన్షన్ పీరియడ్‌ని క్రమబద్ధీకరణ చేసే సందర్భంలో, అదనంగా చెల్లించే మొత్తం రికవరీ చేయుట లేదా తక్కువగా చెల్లించిన మొత్తం చెల్లించుట జరుగుతుంది. సస్పెన్షన్‌కి ముందున్న పిఆర్‌సి బకాయిలు చెల్లిస్తారు.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుని భార్య ప్రసవ సమయంలోనే ట్యూబెక్టమి చేయించుకున్నారు. వారి భర్త ప్రసవ సమయ ంలో భార్య ట్యూబెక్టమి చేయించున్నప్పుడు భర్తకు ఇచ్చే ప్రత్యేక సెలవు మరియు 6 నెలలు లోపు పెటర్నిటి లీవు రెండూ వాడు కోవచ్చా? ఒకటే వాడుకోవాలని వారి హెచ్‌ఎం అభ్యంతరం పెడుతున్నారు. సమంజసమేనా?

**– ప్రసాద్, మంగళగిరి**

**జవాబు :** భార్య ట్యూబెక్టమీ చేయించుకున్నప్పుడు భార్యకు సహాయకుడిగా ఉండేందుకు ఉద్దేశించిన సెలవు, బిడ్డకు సంరక్షణగా వుండేందుకు ఇచ్చిన పెటర్నటి లీవు వేరు వేరు. ట్యూబెక్టమీ ప్రత్యేక సెలవు ఆ సమయంలోనే వాడుకోవాలి. పెటర్నటి లీవు ప్రసవం జరిగిన 6 నెలల లోపు వాడుకోవచ్చు. కాబట్టి రెండింటిని వేరువేరుగా పరిగణిస్తూ, రెండింటిని వాడుకునే అవకాశం ఉపాధ్యాయునికి కలదు.

**ప్రశ్న :** నేను 30.06.2015న ఉద్యోగ విరమణ చేశాను. నా పిఆర్‌సి బకాయిలు ఎవరు చెల్లిస్తారు?

**– బి.కృష్ణమూర్తి, శ్రీకాకుళం**

**జవాబు :** డిటిఏ ఉత్తర్వులు ఫైల్ నం.2–18023/3/2018; తేది. 09.2018 ప్రకారం 01.04.2015 తదుపరి రిటైరైన వారి పిఆర్‌సి బకాయిలు వారు రిటైరైన పాఠశాల నుండే చెల్లిస్తారు. మీకు కూడా మీ పిఆర్‌సి బకాయిలు నవంబరు మాసంలో మీరు ఉద్యోగ విరమణ చేసిన పాఠశాల నుండి చెల్లిస్తారు.

**ప్రశ్న :** నేను 28.12.2017 నుండి 25.06.2018 వరకు ప్రసూతి సెలవులో ఉన్నాను. జులై 2017 నుండి పెరిగిన డిఏ ప్రసూతి సెలవు కాలానికి చెల్లించనంటున్నారు. సరియైనదేనా?

**– పి.రమణశ్రీ, అనంతపురం**

**జవాబు :** సరియైనదికాదు. ప్రసూతి కాలంలో పెరిగిన జీత భత్యములను మాత్రమే ప్రసూతి సెలవు కాలమునకు చెల్లించరు. కాని మీరు డిసెంబర్ నుండి సెలవులో వున్నారు. డిఏ పెంపుదల జులై నుండి అంటే ప్రసూతి సెలవుకన్న ముందునుండే జరిగినందున మీ ప్రసూతి కాలానికి కూడా పెరిగిన డిఏ చెల్లించవలసి వుంటుంది.

**ప్రశ్న :** పిఆర్‌సి బకాయిలు కూడా ఆదాయపన్ను లెక్కింపులో చూపించాలా?

**– బి.విష్ణుమూర్తి, చిత్తూరు**

**జవాబు :** అవును. అయితే 2014–15 సం॥ బకాయిలు ఇప్పుడు చెల్లిస్తున్నందున పిఆర్‌సి బకాయిలు ఆ సంవత్సరం ఆదాయము క్రింద చూపిస్తూ ఫారం–10ఇ సమర్పించి పన్ను నుండి వెసులుబాటు పొందవచ్చు.

**ప్రశ్న :** కేరళ వరద బాధితులకు జీతంనుండి మినహాయింపు చేసినదికాక, విడిగా కూడా కొంత పంపటం జరిగింది. ఆ మొత్తానికి కూడా ఆదాయపుపన్ను మినహాయింపు లభిస్తుందా?

**– పి.కె.నర్సిరెడ్డి, కడప**

**జవాబు :** వర్తిస్తుంది. జీతంలోకాక విడిగా పంపిన మొత్తానికి రశీదు సమర్పించి ఆదాయపు పన్నునుండి మినహాయింపు పొందవచ్చు.

**ప్రశ్న :** నేను ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. పిఏటి పాస్ అయ్యాను. 24 సం॥ల స్కేలు తీసుకోవాలంటే ఇఓటి, జిఓటి టెస్ట్ పాస్ కావాలా? అవసరం లేదా?

**– కె.యుగంధర్, చిత్తూరు**

**జవాబు :** ఎయిడెడ్ పాఠశాలల వారికి ఇఓటి, జిఓటి అవసరం లేదు. మీరు 24 సం॥ల స్కేలు పొందాలంటే మీ జిల్లాలో మీ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత పాఠశాల ఉండి, హెచ్‌ఎం పోస్టువుంటే డిగ్రీ, బిఇడి, హెచ్‌ఎం అకౌంట్ టెస్ట్ పాస్ కావాలి. హెచ్‌ఎం పోస్టు లేకపోతే అర్హతలతో నిమిత్తం లేకుండా SAPP-II స్కేలు 24 సం॥ల స్కేలుగా ఇవ్వబడుతుంది.

**ప్రశ్న :** నేను ఎల్‌పి (హింది)గా పనిచేయుచున్నాను. ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు దరఖాస్తు చేయగా 12 సం॥ల స్కేలు తీసుకున్నానని తిరస్కరిస్తున్నారు. సరియైనదేనా?

**– బి.శ్రీకాంత్ నాయక్, కొల్లిపర**

**జవాబు :** సరియైనదికాదు. విద్యాశాఖ Memo No.7125/ SE.Gen.I/A1/2012 ; తేది.02.05.2012 ప్రకారం స్కేలుతో నిమిత్తం లేకుండా అందరు నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి. కొందరు ట్రెజరి అధికారులు ప్రభుత్వ ఉత్తర్వుల పట్ల అవగాహన లేక తిరస్కరిస్తున్నారు. స్థానిక యుటియఫ్ బాధ్యులను కలిసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయండి.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# డిఇఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు

## శ్రీకాకుళం జిల్లా

### అవినీతి ఎంఇఓపై చర్య తీసుకోవాలి



యుటియఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్రీకాకుళం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద వందలాదిమంది ఉపాధ్యాయులతో ధర్నా జరిగింది.

ఈ ధర్నా శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించకుండా చదువు లెలా సాగుతాయని ప్రశ్నించారు. సిపిఎస్ రద్దు చేయాలని, బాషా పండితులు, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చెయ్యాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి ప్రసంగిస్తూ 22000 పోస్టులకు డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ అవినీతి, అక్రమాలు చేస్తున్న వంగర ఎంఇఓపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు దుస్తులు, సైకిళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల ఏంటిసిడెంట్స్ వెరిఫికేషన్స్, సర్వీస్ రెగ్యులరైజేషన్, అదనపు తరగతుల బోధనకు అలవెన్సులను జాప్యం లేకుండా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిశోర్‌కుమార్ ప్రసంగిస్తూ మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం ధర్నా శిబిరాన్ని సందర్శించి జిల్లాస్థాయిలో పెండింగ్‌లోనున్న ఉపాధ్యాయుల సమస్యలు ఏంటిసిడెంట్స్, అలవెన్సులు చెల్లిస్తానని, అవినీతి ఎంఇఓలపై ఆర్‌జెడికి నివేదిక పంపిస్తానని హామీనిచ్చారు.

ధర్నా శిబిరంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరావు ప్రసంగిస్తూ సెకండరీగ్రేడ్ టీచర్లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, అర్హతల మేరకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శులు జి.శారద, ఆర్.సుశీల, ఎల్.బాబూరావు, బి.చిట్టిబాబు, దండు ప్రకాశరావు, కె.చంద్రరావు, హెచ్.అన్నాజీరావు, గొంటి సురేష్, కోరడ వైకుంఠరావు, జె.చినబాబు, తమ్మినేని వైకుంఠరావు, కె.వి.శ్రీరామమూర్తి, పి.వాసు, జిల్లా ఆడిట్ కమిటీ నాయకులు జి.మాధవరావు, వి.సింహాచలం, వివిధ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు బి.విజయకుమారి, సింహాచలం, శంకరరావు, శ్రీరంగనాయకులు, రవి, కోటేశ్వరరావు, టార్జాన్ బాబు, పి.మురళి, క్రాంతికుమార్, వి.సత్యంనాయుడు, జయరాం, ఎల్‌వి రమణ, మధుబాబు, కాంతారావు, పైడిరాజు, టి.పాపారావు, శ్రీహరి, బర్రి పురుషోత్తం తదితరులు ధర్నాలో మాట్లాడారు.

## విజయనగరం జిల్లా

### విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి - కలెక్టరేట్ వద్ద ధర్నా



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి డి.రాము డిమాండ్ చేశారు. పాఠశాలల్లో నెలకొన్న, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద యుటియఫ్ ఆధ్వర్యాన ధర్నా చేశారు.

ధర్నాలో జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ జిల్లాలోని విద్యాశాఖలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను నచ్చిన పాఠశాలకు పంపిస్తున్నారన్నారు. కొత్తవలస ఎంఇఓ నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యాశాఖాధికారులు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, నాయకులు మిరియాల కృష్ణారావు, జి.నిర్మల, ఎస్.మురళీమోహన్, జి.వెంకటరావు, రమేష్ చంద్ర పట్నాయక్, ఈశ్వరరావు, సత్యశ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఐటిడిఏల వద్ద నిరసనలు

సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్రంలో ఐటిడిఏల వద్ద నిరసనలు జరిగాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో ప్రాజెక్టు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పార్వతీపురం ఐటిడిఏ వద్ద జిల్లా కలెక్టరుకు, జిఓకి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు కె.విజయగౌరి, మురళీమోహన్, టి.రమేష్, చిరంజీవి, సూర్యనారాయణ, అలివేలు, లక్ష్మి పెద్ద సంఖ్యలో సిఆర్‌టిలు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### అదనపు పరీక్షలు రద్దు చేయాలి



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 28న యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంపై ఏ మాత్రం దృష్టి సారించలేదన్నారు. ఎన్ని విజ్ఞప్తులు చేసినా, వినతులు సమర్పించినా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలపై కాలం వెళ్లదీయడం తప్ప ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో శోచనీయం అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టామన్నారు. ఫోర్టునైట్ టెస్టులు, డాట్ టెస్టులతోపాటు విద్యార్థులకు సంబంధించి భద్రతాపరంగా అదనపు తరగతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న దని విమర్శించారు. విద్యార్థులు తరగతి గదుల్లో చదువుకునేందుకు అవకాశమే ఇవ్వడం లేదని ఆరోపించారు. వారిని దోమల దండ యాత్ర, ట్రాఫిక్ అవగాహన ర్యాలీలు అంటూ వీధుల్లో తిప్పుతున్న దని మండిపడ్డారు. ఇదే విధానం కార్పొరేట్ విద్యార్థులకు వర్తించక పోవడం విడ్డూరం అన్నారు. రాష్ట్రంలో విద్యా విధానంలో సమూల మార్పులు అవసరం అన్నారు. ఆ దిశగా కృషి చేయాలని సూచించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ ఇప్పటికైనా విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఉద్యమం తప్ప దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వైఎఆర్కె ప్రసాద్, యుటియఫ్ నేతలు ఆర్.రామ కొండలరావు, ఎస్.నాగరాజు, ప్రభాకర్, చినగదిలి మండల కార్యదర్శి ఎస్.రాజా తదితరులు పాల్గొన్నారు.

### డిఈఓ కార్యాలయం ముట్టడి

**దేవవరం (నక్కపల్లి) :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 28న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు ఐక్యఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటరావు, సతీష్ తెలిపారు. ఇందుకోసం ముద్రించిన కరపత్రాలను సభ్యులతో కలిసి విడుదల చేశారు. తక్షణమే డిఎస్సి ప్రకటించి ఖాళీలన్నీ భర్తీ చేయాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తున్న అదనపు తరగతులు, డాట్ పరీక్షలను రద్దు చేయాలని, పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు, యాప్‌లు తగ్గించాలని, అప్‌గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. ఇందులో ఉపాధ్యాయులంతా పాల్గొనాలని కోరారు.

## తూర్పుగోదావరి జిల్లా

### అన్ని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులకూ తక్షణమే డిఎస్సి ప్రకటించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అన్ని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులకూ తక్షణమే డిఎస్సి ప్రకటించాలని యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 27న తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట యుటియఫ్ తూర్పు గోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ అనుమతిచ్చిన పోస్టులకు క్షేత్రస్థాయిలో ఖాళీలకు పొంతనలేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులతో ఉపాధ్యాయులు, విద్యార్థు లకు న్యాయం చేయలేకపోతున్నారని, అందువల్ల బోధనేతర పనులను, వివిధ యాప్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు సంఘీభావాన్ని తెలియజేశారు. సిపిఎస్ రద్దుకొరకు శాసనమండలి వేదికగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేసిన కృషిని వివరించారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభించిన యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం అప్‌గ్రేడ్ చేసిన ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, డిఎస్సి నిర్వహించే లోపున అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించా లని డిమాండ్ చేశారు.

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ విద్యార్థినులకు సైకిళ్ళు, శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేయాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ 1996 డిఎస్సి ఉపాధ్యాయులకు 1998 పిఆర్‌సిలో ఏర్పడిన వేతన వ్యత్యాస అసంబద్ధాన్ని సరి చేయాలని, 610 ఉత్తర్వులు పరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయుల సమస్యలు పేరుకుపోయాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఆయా కార్యాలయాల వద్ద ప్రత్యక్ష చర్య జరుపుతామని అన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు మరియు ఎయిడెడ్ సబ్ కమిటీ కన్వీనర్ జోగా అప్పారావు మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఏపిజిఎల్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి యస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడిఏ పాఠశాలల్లో పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా బాధ్యులు యం. విజయగౌరి, చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, జ్యోతిబసు, విశ్వనాథ్, మోహన్, వాషింగ్టన్, సోనీ, నగేష్, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, యం.వి.సాయిరామ్, యస్.సరోజినీ దేవి, యు.వి.సత్య నారాయణ, కె.ఆదిరెడ్డి, యస్.నాగేశ్వరరావు, యస్.వీరబాబు, కె.వి. ప్రసాద్‌బాబు, ఐ.ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి. నరసా రెడ్డి, ఎస్.వి.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్‌కి, జిల్లా విద్యాశాఖాధికారికి, జిల్లా ఖజానా అధికారికి, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారికి, ఏపి జిఎల్ఐ డిప్యూటీ డైరెక్టర్‌కి, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

**అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలని కాకినాడ నగరశాఖ ధర్నా**

కాకినాడ నగరపాలక సంస్థ పాఠశాలల్లో ఎన్.సి.సి. పేరుతో వేసిన అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలని మరియు పెండింగ్ సమస్యల పరిష్కారానికి యుటియఫ్ కాకినాడ నగరశాఖ సెప్టెంబర్ 27న నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నాకు టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు హాజరై సంఘీభావాన్ని తెలియజేశారు. సమస్యలు పరిష్కరించబడేవరకు పోరాటం కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయులు చేసే న్యాయమైన పోరాటాలకు తన మద్ధతు ఉంటుందని తెలియజేశారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ అవసరమైతే పోరాట రూపాన్ని మార్పు చేసైనా డిమాండ్లు సాధించాలన్నారు. ధర్నాలో జిల్లా గౌరవాధ్యక్షులు జోగా అప్పారావు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి సిహెచ్.వి. రమణ, జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి, కాకినాడ నగరశాఖ ప్రధానకార్యదర్శి ఆర్.సూర్యచక్రం ప్రసంగించారు. నగర పాలక సంస్థ కమీషనర్ వారి ఆదేశముల మేరకు మేనేజర్ కర్రి సత్యనారాయణ ధర్నా శిబిరానికి హాజరై డిమాండ్లపై స్పష్టమైన హామీ, లిఖితపూర్వక సమాధానాన్ని ఇవ్వడానికి అంగీకరించడంతో నిరసన ముగిసింది. ఈ ధర్నాలో రాష్ట్ర కౌన్సిలర్ బి.ధర్మరాజు, నగరశాఖ బాధ్యులు ఇమ్మానియేలు, జి.గోవిందరావు, కె.యం.కె.మూర్తి, వి.డి.ఎన్.త్రిమూర్తులు, పాలెపు బాబ్జీ, యస్.జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**బోధనేతర కార్యక్రమాలు రద్దు చేయాలి**



రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు సెప్టెంబర్ 29న స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు తక్షణమే డిఎస్‌సి ప్రకటిం చాలని, పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు తగ్గించాలని, బోధనకు దూరం చేసే యాప్‌ల అప్‌లోడ్ బాధ్యతలను ఉపాధ్యాయులకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానంలో జీతాలు చెల్లింపులో తలెత్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు.

పాఠశాలల్లో విద్యార్థినులకు యూనిఫారమ్స్, బుక్స్, బాలికలకు సైకిళ్లు, శానిటరీ నాప్‌కిన్స్ ఇవ్వాలని కోరారు. ఐచ్ఛిక, స్థానిక సెలవులు స్థానిక అవసరాల దృష్ట్యా ఇచ్చుకునే అధికారం జిఓ ప్రకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉందని ఆ అధికారాన్ని హరించవద్దన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్, పిఎఫ్, ఏపి జిఎల్ఐ అకౌంట్లు అప్‌డేట్ చేయాలని, ఋణాలు, తుది చెల్లింపుల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు పి.జయకర్, వి.కనకదుర్గ, ఏకెవి రామ భద్రం, కె.హరిప్రియ, జివి సూరపరాజు, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్. శిరీష, ఐ.వీ.సత్యం, సిహెచ్ పట్టాభిరామయ్య, జివి రామానుజ రావు, పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు**



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల

సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 28న డీఈవో కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా పాల్గొన్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేయాలని లక్షలాది మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రస్థాయిలో ఉద్యమిం చినా రాష్ట్ర ప్రభుత్వానికి స్పందన లేకపోవడం దారుణమన్నారు. ఉపాధ్యా యులను బోధనేతర కార్యక్రమాలకు వినియోగించడమే కాకుండా యాప్‌ల్లో అప్‌లోడ్ చేయాలంటూ ఆంక్షలు విధిస్తుండటం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ లేకపోవడంతో సీనియర్ ఉపాధ్యాయులు పదోన్నతులు పొంద కుండానే పదవీవిరమణ చేస్తున్నారని అడ్‌హాక్‌రూల్స్‌తోనైనా పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీఎంబర్స్‌మెంట్ మంజూరులో జాప్యాన్ని నివారించాలన్నారు. పీఎఫ్, ఏపీజీఎల్ఐ అకౌంట్స్‌ను అప్‌డేట్ చేయాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: డీఈవో**

యూటీఎఫ్ నాయకులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని డీఈవో రాజ్యలక్ష్మి సందర్శించారు. యుటియఫ్ నాయకులు తెలియజేసిన విధంగా జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. డీవైఈవో సత్యనారాయణమూర్తి కూడా దీక్ష శిబిరాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.పి. మనోహర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన నిరసన ప్రదర్శనలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణ సుందరరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి, లీల, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు, సహాధ్యక్షులు లెనిన్‌బాబు, భగీరధీ, కోశాధికారి వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పదోన్నతులు, బదిలీల విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టటంలేదని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ఆరోపించారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ డిఇఓ కార్యాలయం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. డిఎస్‌సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు భారీగా చేరుతున్నారని ప్రభుత్వం చెబుతోందని, అయితే పోస్టుల భర్తీలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. జిల్లాలో ఎస్‌జిటి పోస్టులు 700 ఉండగా, ప్రస్తుతం భర్తీచేసే పోస్టులు 50లోపే ఉన్నాయని పేర్కొన్నారు. మున్సిపల్, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల బదిలీలు తక్షణం చేపట్టాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యల్ని నిర్లక్ష్యం చేస్తున్నా యని పేర్కొన్నారు. సిపిఎస్ విధానంపై స్పష్టమైన వైఖరి ప్రకటించ డం లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నేటికి అనేక పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయలేదన్నారు. డిఎస్‌సిలో ఖాళీల సంఖ్య కుదించి చిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్ళు చల్లిందన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.మల్లేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, జిల్లా నాయకులు విజయసారధి, బి.ఆదిలక్ష్మి, ప్రేమ్‌కుమార్, కె. శ్రీనివాసరెడ్డి, ఎం.కళాధర్, వెంకటరెడ్డి, కుసుమకుమారి, శాంతా రావు, సుందరరావు, ఆదినారాయణరావు, శ్రీనివాసరావు, దౌలా తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### అక్రమ డెప్యుటేషన్స్ రద్దు చేయాలి



అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయినా సిఎం చంద్రబాబు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించలేదు. ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే ఇదేనా అని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ధ్వజ మెత్తారు. ఉపాధ్యాయులు, పాఠశాలల్లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్ల సమస్యను ఇంతవరకు ప్రభుత్వం పరిష్కరించ లేదని విమర్శించారు. లాంగ్వేజ్ పండిట్లు, పిఇటిల అప్‌గ్రేడేషన్ విషయం పట్టనట్లుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విద్యాశాఖ, ఆర్థికశాఖ దోబూచులాడుతూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. సిపిఎస్ రద్దు చేయాలంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం కమిటీ పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎయిడెడ్, మున్సిపల్, ఐటిడిఏ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో మీన మేషాలు లెక్కిస్తోందన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించ కుండా కాలయాపన చేస్తే ఉపాధ్యాయులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలు తెరిచి నాలుగు నెలలు పూర్తికావస్తున్నా పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలను అందించలేదన్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్రంలో సగంమంది విద్యార్థులకు యూనిఫాం ఇవ్వలేదన్నారు. వెంటనే పెండింగ్‌లో వున్న పాఠ్య పుస్తకాలను సరఫరా చేయాలని, పూర్తిస్థాయిలో యూనిఫాం అందించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ సీనియర్ నాయకుడు ఎం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మారుస్తానంటున్న చంద్రబాబు ఉపాధ్యాయ ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయడం లేదన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పిల్లి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖాధికారి ఉపాధ్యాయుల డిప్యూటేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు పూర్తిగా లొంగిపోయారన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఫైళ్లు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి అధ్యక్షతన జరిగిన ధర్నాలో నాయకులు ఓవీ వీరారెడ్డి, పి.రాజసులోచన, కె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### ఎస్‌సిఇఆర్‌టి అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలి



డిఎస్‌సిని వెంటనే ప్రకటించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 29న ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులు రెడ్డి పాల్గొని మాట్లాడారు. సిఎం చంద్రబాబు స్వయంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని లక్షలమంది ఉపాధ్యాయులు ఉద్యమిస్తున్నా నిపుణుల కమిటీ పేరుతో కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు.

పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలన్నారు. ఎయిడెడ్ టీచర్లకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, బాలికలకు సైకిళ్లు, నాప్‌కిన్స్ తక్షణమే ఇవ్వాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను వెంటనే సరఫరా చేయాలన్నారు. డిపార్ట్‌మెంట్ టెస్ట్‌ల్లో మైనస్ పాయింట్లను తొలగించాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలకు భారంగా మారిన పునాది, సాధనపై వెంటనే పున:సమీక్షించాలని చెప్పారు. ఎస్‌సిఇఆర్‌టి విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్‌ను అమలు చేయాలని తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్న విడవలూరు, వెంకటగిరి ఎంఇఓలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలల్లో రెండు మీడియంలు అనుమతించాలన్నారు. ఎస్ఆర్ పురం టీచర్లకు సస్పెన్షన్ కాలాన్ని డ్యూటీ పీరియడ్‌గా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఏపి జిఎల్ఐ కార్యాలయం హామీ ఇచ్చిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.మస్తానయ్య, నాయకులు సుబ్బారావు, రాజశేఖర్, శేషు, శ్రీహరి, రామ్మూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### విద్యాశాఖలో ఈషా ప్రమేయం తొలగించాలి



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా అలుసుగా చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సెప్టెంబర్ 28న స్థానిక డిఇఓ కార్యాలయం ఎదుట యుటియఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. విఠపు మాట్లాడుతూ రూ.398/–ల వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి ప్రభుత్వం లెక్కలు తేల్చడంతోనే సరిపెట్టుకుంటోందని విమర్శించారు. డిఎస్‌సి నిర్వహణకు మీనమేషాలు లెక్కపెట్టడం దారుణమన్నారు. ఖాళీల సంఖ్య తేల్చడంలో ప్రభుత్వం డొల్లతనం బయటపడిందని ఎద్దేవా చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా గడపాల్సిన ఉపాధ్యాయులు సిపిఎస్ విధానం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి వస్తోందన్నారు. ఆ విధానం వల్ల సామాజిక, ఆర్థిక భద్రతను కోల్పోవాల్సి వస్తోందని చెప్పారు. డిఎస్‌సిలో తగిన పోస్టులను చూపకుండా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించిన చంద్రబాబునాయుడు ఇంతవరకు ఎందుకు వారిని రెగ్యులర్ చేయలేదని ప్రశ్నించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముత్యాలరెడ్డి, జి.వి.రమణ మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్దీకరించి సీనియార్టీ జాబితాను వెంటనే తయారుచేయాలని డిమాండ్ చేశారు. డిఎస్సి 2008 హామీ పత్రాల ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉన్న ఇషాను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు సోమశేఖర్‌నాయుడు, సోమచంద్రారెడ్డి, రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించ కూడదన్నారు. పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్లు వెంటనే చేయాలన్నారు. యుటియఫ్ గౌరవాధ్యక్షులు నిర్మల, నాయకులు పరంధామనాయుడు మునిరత్నం, శేఖర్, శివారెడ్డి, మధు, ఉదయ్‌లక్ష్మి, బాషా, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కడప జిల్లా

## కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను పాఠశాలలకు పంపాలి



ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా విమర్శించారు. సెప్టెంబర్ 27న కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంవద్ద యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధ్యాయుల, విద్యారంగ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ కడప జిల్లాశాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ ఫ్రెండ్లీ ప్రభుత్వం అనే నినాదంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా విస్మరించారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చేసిన మేలేమి లేదన్నారు. మూడు దశాబ్దాల ఉపాధ్యాయ సంఘాల పోరాటాల వల్ల సాధించుకున్న సర్వీస్‌రూల్స్ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేకపోవడం వల్ల అమలుకు నోచుకోలేదన్నారు. సర్వీస్ రూల్స్ వల్ల తమకు పదోన్నతులు లభిస్తాయని ఆశించిన వేలాదిమంది ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశ కలిగిందన్నారు. రూ.398/–లతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, దీర్ఘకాలంగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంభిస్తున్నదని విమర్శించారు. ఎలాంటి ఆర్థిక లాభం లేని జిల్లా పరిషత్, మున్సిపల్ ఉపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీలను నిర్వహించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నదని ఆరోపించారు. డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని పదే పదే ఊరిస్తూ, నిరుద్యోగ అభ్యర్థులను మోసం చేస్తున్నారేతప్ప, నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాదన విజయ కుమార్, ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ పలువురు ఉపాధ్యాయులు వివిధ కార్యాలయాల్లో డెప్యుటేషన్లపై కొనసాగుతుందన్నారని, తక్షణం వారిని రిలీవ్ చేసి పాఠశాలలకు పంపాలన్నారు. అనధికారికంగా పలువురు ఉపాధ్యాయులు పాఠశాల నిధులకు ఎగనామం పెట్టి ఎమ్మార్సీల్లో జీతపు బిల్లులు, సర్వీస్ రిజిష్టర్ల నిర్వహణ చేస్తూ ఉపాధ్యాయులపై అజమాయిషీ, పెత్తనాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిఇఓకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరులో జాప్యాన్ని నివారించాలని, చిన్న చిన్న సాకులను చూపి కొర్రీలతో బిల్లులను తిరస్కరిస్తూ ఉపాధ్యాయులను వేధించడం మానుకోవాలన్నారు. మధ్యాహ్నభోజన పథకపు నిర్వహణలో లోపాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం తగదన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, అరియర్ బిల్లులను సకాలంలో మంజూరు చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. గతంలో ఉపాధ్యాయ సంఘాలకు సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు యూనిఫాంలు, బాలికలకు సైకిళ్ళు, నాపికిన్స్ ఇవ్వాలని, పిఎఫ్, ఏపి జిఎల్ఐ అకౌంట్స్ అప్‌డేట్ చేయాలని, సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబేషనరీ డిక్లరేషన్ చేయాలని, సిఎఫ్ఎంఎస్ విధానంలోని లోపాలు సరిచేయాలి. అకౌంట్స్ అప్‌డేట్ చేయాలి.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ట్రెజరర్ బి.హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు ఎస్.జాబీర్, పి.మహేష్, వై.రవికుమార్, జి.ప్రేమ్ కుమార్, జి.శ్రీనివాసులు, డి.చెంగల్‌రాజు, సి.వి.రమణ, వై.మస్తానయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు కె.గంగన్న, జెడ్.జయరామయ్య వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

## డిఇఓ కార్యాలయంలో సమస్యలు పరిష్కరించాలి



ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్ 29న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్

మెంట్ బిల్లుల మంజూరులో జాప్యాన్ని నివారించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేసి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల అంతర్ బదిలీల ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించరాదన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప, జిల్లా నాయకులు జయరాజు, రవి, హేమంత్, ఇబ్రహీం, ముర్తుజావలి, నాగమణి పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

### విద్యాశాఖలో స్వచ్ఛంద ప్రైవేట్ సంస్థల ప్రమేయం తొలగించాలి




దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఇఓ జనార్ధనాచార్యులకు వినతి పత్రం అందజేశారు. యుటియఫ్ పిలుపు మేరకు సెప్టెంబర్ 29న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగగా గేయానంద్ మాట్లాడుతూ 29వేలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను 9వేలకు చూపుతూ అవి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. విద్యాశాఖ వ్యవహరిస్తున్న తీరును నిరసించారు. సిపిఎస్ రద్దు కోసం ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యం.సుధాకర్, ప్రధానకార్యదర్శి రమణయ్య, ఇమామ్ సాహెబ్, సిపిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లప్ప, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా సహాధ్యక్షులు గోవింద రాజులు, కోటేశ్వరరావు, ఈశ్వరయ్య, చంద్రశేఖర్‌నాయుడు, రామప్ప చౌదరి, వెంకట్రామిరెడ్డి, అనీల్‌కుమార్, రఘురామయ్య, లింగప్ప, ప్రమీళమ్మ, సరళ, ఆడిట్ కన్వీనర్ సాయినాధ్‌బాబు, యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు.

### బోధన కుంటుపడుతున్నా పట్టించుకోరా?

పాఠశాలల్లో బోధన కుంటుపడుతున్నా పట్టించుకోరా? ఇది ఏ మాత్రం సబబుకాదు...వెంటనే టర్ల్ శిక్షణ ఆపండి అని అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ అన్నారు. వెంటనే క్లస్టర్ అకడమిక్ కో–ఆర్డినేటర్లను పాఠశాలలకు పంపాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 1న సాయంత్రం నుంచి రాత్రివరకూ యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.




గౌరవాధ్యక్షుడు సి.కె.నాగేంద్రబాబు, అధ్యక్షుడు యం.సుధాకర్, ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్యలు మాట్లాడుతూ జిల్లాలో విద్యా సంవత్సరం మధ్యలో టర్ల్ శిక్షణా తరగతులు నిర్వహించడం దారుణమన్నారు. ఇప్పటికే జిల్లాలో సుమారు వెయ్యిమంది ఉపాధ్యాయుల కొరత ఉంటే, మరో 230మందిని క్లస్టర్ అకడమిక్ కో–ఆర్డినేటర్లు (సిఏసి)గా పంపడం వల్ల పాఠశాలల్లో బోధన కుంటుపడుతోందన్నారు. సిఏసిల నియామకాల్లో కూడా భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయన్నారు. నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కారన్నారు. వెంటనే సిఏసిలను పాఠశాలలకు పంపాలన్నారు.

ఇప్పటికైనా విద్యాశాఖ, ఎస్ఎస్ఏ అధికారులు విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని టర్ల్ శిక్షణ ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఏడికు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రామన్న, యుటియఫ్ జిల్లా కార్యదర్శి అనిత, ఇతర నాయకులు దేవేంద్రయ్య, సరళ, గోపాల్, సలావుద్దీన్, కొండప్ప, జాకీర్ హుస్సేన్, సాయినాధ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### కట్టావారిపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్

కడప జిల్లా పెనగలూరు మండలం కట్టావారిపల్లె ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు విధులపట్ల నిర్లక్ష్యధోరణి, పాఠశాల సమస్యలు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ వచ్చినందుకు యుటియఫ్ కడప జిల్లా కమిటీ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య (ఆర్‌జెడి) వారికి ఫిర్యాదు చేయడమైనది. రాయచోటి ఉప విద్యాశాఖాధికారికిచే విచారణ జరిపించారు. విధుల పట్ల అలసత్వం వహించినందుకు సస్పెండు చేస్తూ ఉత్తర్వులిచ్చారని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయ కుమార్, ఎస్.వి.సుబ్బరాజు తెలిపారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమెరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### సిపిఎస్ రద్దు కోసం అక్టోబర్ 23న ఛలో రాజ్‌భవన్, నవంబర్ 15న సమ్మెలతో దేశవ్యాప్తంగా ఉద్యమాలు




దేశవ్యాప్తంగా సిపిఎస్ రద్దుకోసం అక్టోబర్ 23న ఛలో రాజ్ భవన్‌ను, నవంబర్ 15న సమ్మెను నిర్వహిస్తున్నామని ఆ పోరాటాలని విజయవంతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 21న శ్రీకాకుళంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది. సంతాప తీర్మానాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు ప్రవేశపెట్టారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28న డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ ప్రసంగిస్తూ 11వ పిఆర్‌సికి సంబంధించి 34% ఐ.ఆర్.ను ప్రకటించాలని, సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కారించి ప్రమోషన్లు చేపట్టాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ భాషా పండితులు, పిఇటి పోస్టులను 100% అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు కల్పించాలని, ఎస్‌జిటిలకు శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజా స్వామ్య, అభ్యుదయవాదిని గెలిపించేందుకు యుటియఫ్ క్యాడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా కోశాధికారి పొందూరు అప్పారావు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామ మూర్తి, జిల్లా కార్యదర్శులు పి.ధర్మారావు, ఆరిక భాస్కరరావు, కె.వి. శ్రీరామమూర్తి, ఎల్.బాబూరావు, జి.కోదండరావు, హెచ్.అన్నాజీ రావు, దండు ప్రకాశరావు, జె.చినబాబు, కె.చంద్రరావు, ఆర్.సుశీల, లక్కోజి శ్రీనివాస్, జి.శారద, టి.వైకుంఠరావు, జి.సురేష్, పి.వాసు, వుమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి బి.ధనలక్ష్మి అన్ని మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సిఆర్‌టిల రాష్ట్ర సదస్సు



సెప్టెంబర్ 19వ తేదీన విశాఖపట్నంలో సిఐటియు కార్యాలయంలో ఐటిడిఏ-సిఆర్‌టిల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నూకరాజు అధ్యక్షతన జరిగింది. సీతంపేట, పార్వతీపురం, పాడేరు, రంపచోడవరం, కోటరామచంద్రాపురం ఐటిడిఏ ప్రాజెక్టుల నుండి 143మంది కాంట్రాక్టు టీచర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అప్పలనర్స పాల్గొని తాజా పరిణామాలను వివరించారు. ప్రధానంగా ఉద్యోగ భద్రత, జిఓ నం.95 అమలు, 15 సాధారణ సెలవుల అమలు, డిఎస్‌సిలో వెయిటేజి, హెల్త్‌కార్డులు తదితర సమస్యలపై చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది.

సెప్టెంబర్ 24న ఐటిడిఏ కార్యాలయాల వద్ద ధర్నాలుచేసి వినతులను ప్రాజెక్టు అధికారులకు ఇవ్వాలనే నిర్ణయం చేశారు. ఈ సమావేశంలో కార్యకలాపాల రిపోర్టును ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఇ.భాస్కరరావు ప్రవేశ పెట్టారు. తీర్మానాలను కోశాధికారి రాజ్ గోపాల్, ప్రవేశపెట్టారు. అనంతరం ఐటిడిఏల నుండి నారాయణ, వెంగళబాబు, ఎలీషా, రామకృష్ణ, సూర్యనారాయణ తదితరులు మాట్లాడారు. యుటియఫ్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

### ప్రాంతీయ సమావేశాలు



సెప్టెంబర్ 21,22,23 తేదీలలో చీపురుపల్లి, విజయనగరం, గరివిడి, పార్వతీపురం, శృంగవరపు కోటలలో ప్రాంతీయ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో విద్యారంగ పరిణామాలు, సిపిఎస్, స్థానిక సమస్యలపై పోరాటాలు, పిఆర్‌సి ప్రతిపాదనలు తదితర

అంశాలు చర్చించడం జరిగింది. ఈ సమావేశాలలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, సహాధ్యక్షులు కె.విజయగౌరి జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారావు, జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళి, జె.నిర్మల, ఎ.సత్యశ్రీనివాస్, ఎం.అప్పల నాయుడు, జె.వి.ఆర్.ఈశ్వరరావు, రమేష్‌పట్నాయక్, వెంకటరావు, పి.శ్రీనివాసరావు, నాగరాజు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

### లైంగిక వేధింపులు, శానిటరీ నాప్‌కిన్స్‌పై మహిళా టీచర్ల స్టడీసర్కిల్




దేశవ్యాప్తంగా బాలికలపై, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి అన్నారు. సెప్టెంబర్ 28న రామభద్ర పురం శాఖ మహిళా కన్వీనర్ కస్తూరి అధ్యక్షతన మహిళా టీచర్లతో నిర్వహించిన స్టడీసర్కిల్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పని ప్రదేశాలపై మహిళా రక్షణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బడ్జెట్‌లో శానిటరీ నాప్‌కిన్స్‌కు కేటాయించిన నిధులు వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జ్యోతి, స్వప్న, శ్రీదేవి, పద్మ, లలితకుమారి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### విద్యారంగ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 27న ధర్నాను విజయవంతం చేయాలి



విద్యారంగంలో అపరిష్కృతంగా ఉన్న పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 27వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజవంతం చేయాలని యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు కార్యకర్తలకు, బాధ్యులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 23వ తేదీన ఎంప్లాయిస్ హోమ్, అమలాపురంనందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.

డిఎస్‌సి నిర్వహించి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఈ లోపున అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఏజెన్సీలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు ఇచ్చి రెండు నెలలు గడిచినా తాత్సారం చేయడం గర్హనీయమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఉద్యమ సీనియర్ నాయకులు జి. చిట్టిబాబు మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమం ఈ స్థాయికి ఎదగడం వెనుక నాయకుల, కార్యకర్తల త్యాగాలున్నాయని, ఎంప్లాయిస్ హోమ్ నిర్మాణంలో భాగస్వాములైన ఉపాధ్యాయులందరూ అభినంద నీయులన్నారు.

ఉద్యమ సీనియర్ నాయకులు కె.బ్రహ్మాజీరావు మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొనడం కుటుంబ సభ్యులతో గడుపుతున్న అనుభూతి కలుగుతోందన్నారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కొరకు, సర్వీస్‌రూల్స్, స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు, అప్‌గ్రేడేషన్ సాధనకు ఐక్యకార్యాచరణ కొనసాగుతుందని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు కార్యదర్శి నివేదికను, భవిష్యత్ కర్తవ్యాలను, జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు ఆర్థిక నివేదికలను ప్రవేశపెట్టారు. ఈ కార్యవర్గ సమావేశంలో సీనియర్ నాయకులు రెడ్డి వీరాస్వామి, కొంపెల్ల సూర్యనారాయణ, జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, యం.విజయగౌరి, టి.వి.జి.జి.ఆర్. ఆర్.చక్రవర్తి, యస్.జ్యోతిబసు, నల్లి విశ్వనాథ్, యం.ఆర్.సి. మోహన్, యస్.యస్.వి.చలపతి, ఆర్.వి.రమణమూర్తి, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, యు.వి.సత్యనారాయణ, యస్.నాగేశ్వరరావు, కె.వి.ప్రసాద్‌బాబు, ఐ.ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, జె.సత్యనారాయణ, వి.వి.నరసారెడ్డి, ఎన్.వి.రత్న కుమారి, ఎంప్లాయిస్ హోమ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు డి. శ్రీరామమూర్తి, కడలి సత్యనారాయణ, జి.వి.గోపాలకృష్ణ, అప్పారి ఉమామహేశ్వరరావు, యం.వెంకటేశ్వరరావు, బొక్కా రామకృష్ణ, బి.ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


### ఉపాధ్యాయులు సమాజంలో జరుగుతున్న పరిణామాలను అధ్యయనం చేయాలి



ఉపాధ్యాయులు సమకాలీన పరిణామాలను అధ్యయనం చేసి విద్యార్థులకు బోధన చేయాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన గోకవరం సూర్యా ఫంక్షన్ హాలునందు యుటియఫ్ గోకవరం మండల శాఖ అధ్యక్షులు యస్.అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ విద్యా సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలకుల విధానాలు, విద్యాశాఖాధి కారుల అనాలోచిత ఆదేశాల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య మృత్యమైపోతోందని అన్నారు. పరీక్షల విధానాన్ని సంస్కరించ వలసిన ఆవశ్యకత ఉందన్నారు. తరగతి గదిలో బోధనకు ఉపా ధ్యాయులకు స్వేచ్ఛ ఉండాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు విద్యార్థులకు అందవలసిన ప్రోత్సాహకాలు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, సైకిళ్ళు సకాలంలో అందడం లేదన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణా బాధ్యతను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడాన్ని వ్యతి రేకించాలన్నారు. సదస్సులో జిల్లా బాధ్యులు యం.విజయగౌరి, ఎ.షరీఫ్, కె.వి.ప్రసాద్‌బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.శ్రీమణి, ఎస్.వి.రత్నకుమారి, రాష్ట్ర కౌన్సిలర్లు వై.విల్సన్‌బాబు, వై.గవర్రాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆర్.హరనాథ్, కుసంప డైరెక్టర్లు యం.నాగన్నదొర, కె.కృష్ణ, గోకవరం మండల శాఖ బాధ్యులు, ఎ.గాంధీ, వేమన వెంకటరమణ, యం.ప్రేమ్‌కుమార్, పరిసర మండల శాఖల బాధ్యులు జి.వి.శివబాబు, కె.నాగేశ్వరరావు, పి. రాంబాబు, శ్రీనివాస్‌కుమార్, ఎన్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రాంతీయ విద్యా సదస్సుకు ముందు జిల్లా కార్యవర్గ సభ్యురాలు మరియు జిల్లా మహిళా సబ్‌కమిటీ సభ్యులు డి.శ్రీలక్ష్మి బాయి పదవీ విరమణ సత్కారం జరిగింది. ప్రాంతీయ విద్యా సదస్సుకు ఆతిథ్యమిచ్చిన డి.శ్రీలక్ష్మిబాయిని సమావేశం అభినందించింది.

### రూపాయి విలువ పతనం సరళీకృత ఆర్థిక విధానాల ఫలితమే – స్టడీ సర్కిల్‌లో ఉపాధ్యాయులు



సరళీకృత ఆర్థిక విధానాలు, దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టే దిగుమతుల ఒప్పందాలు, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడి షేర్ మార్కెట్ నుండి ఉపసంహరణ వంటి కారణాలతో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనమౌడానికి కారణాలుగా సెప్టెంబర్ 28,29 తేదీలలో జిల్లాలో కపిలేశ్వరపురం, రామచంద్రపురం, కె.గంగవరం, తుని, మండపేట, కొత్తపేట, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, రౌతులపూడి, గొల్లప్రోలు, ఏలేశ్వరం, రావులపాలెం, మామిడి కుదురు, పెద్దాపురం, ప్రత్తిపాడు, పి.గన్నవరం, జగ్గంపేట, అంబాజీ పేట కేంద్రాలలో జరిగిన స్టడీసర్కిల్స్‌లో ఉపాధ్యాయులు అభిప్రాయ పడ్డారు. స్టడీసర్కిల్స్‌లో కె.సత్తిరాజు, డి.వి. రాఘవులు, పెంకే వెంకటేశ్వరరావు, యస్.జ్యోతిబసు, యం.ఆర్.సి. మోహన్, టి.జి.వాషింగ్టన్, యం.వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, కె.వి.వి.నాగేశ్వరరావు, యం.వి.సాయిరామ్, ఐ. ప్రసాద రావు, జి.హెచ్.యస్.పి.వర్మ, ఆర్.వి.రమణమూర్తి, సి.హెచ్. సూరిబాబు, జె.సోమరాజు, జి.అప్పలనాయుడు, పెన్నాడ శ్రీనివాస రావు, ఎన్.దేవిడ్‌రాజు, డి.ఏడుకొండలు, యం.ప్రదీప్‌కుమార్, ఇ.వి.యస్.ఆర్.ప్రసాదరావు, పి.సురేంద్రకుమార్, డి.శ్రీనివాసరావు, టి.విజయకృష్ణ, సి.హెచ్.కేశవరావు, వి.చంద్రశేఖరరావు, ఇ.రాంబాబు, యం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఉద్యమానికి విక్టర్ కృషి



**రాజమహేంద్రవరం :** మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్ జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమానికి ఎంతోకృషి చేశారని ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. జార్జివిక్టర్ సంస్మరణ సభను స్థానిక యుటియఫ్ హోమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ చిన్న కార్యకర్తతో సహా ఆయన అందరినీ నవ్వుతూ పలుకరించేవారన్నారు. రవాణా సౌకర్యాలు లేని సమయంలో బైకుమీదే తిరుగుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో పాల్గొ న్నారన్నారు. ఎమ్మెల్సీ అయిన తరువాత కూడా సోదర భావంతో మెలిగేవారని, ఉపాధ్యాయ ఉద్యమానికి, విద్యారంగానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని చెప్పారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు మాట్లాడుతూ జార్జివిక్టర్ ఉపాధ్యాయ ఉద్యమానికే పరిమితం కాలేదని, సామాజిక ఉద్యమాలకు కూడా అంతే సహకారం అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.సరోజాదేవి, కె. గోవింద్, బి.అంజనేయులు, ఎం.డి.అలీంబేగ్, శేషగిరి, కిషోర్, ప్రధానకార్యదర్శి ఎన్.ఈశ్వరరావు, జె.వి.వి.సుబ్బారావు, ఇ.బాలు పాల్గొన్నారు.

### జార్జి విక్టర్ సంతాప సభ

**అయినవిల్లి :** తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు సెప్టెంబర్ 10న సీనియర్

నాయకులు & మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్ సంతాప సభను జి.బంగార్రాజు అధ్యక్షతన నిర్వహించారు. సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ముఖ్యవక్త రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల నాయకుడుగా, సంఘ జిల్లా అధ్యక్షు లుగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఆయన అందించిన సేవలు అమోఘ మైనవని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్ళడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, ఎంటివి సుబ్బారావు, బిబిఆర్ ప్రసాద్, డి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, కె.కాశీపతి, ఇతర మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అధిక సంఖ్యలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### విద్యారంగ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 29న ధర్నా




**ఏలూరు :** విద్యారంగ సమస్యలు, పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27,28,29 తేదీల్లో డిఇఓ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ తెలిపారు. స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా సబ్ కమిటీ సమావేశం పి.జయకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సాబ్జీ మాట్లాడుతూ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, సర్వీస్‌రూల్స్ సమస్యను పరిష్కరించి ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని, యాప్‌ల సంఖ్యను కుదించాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, సైకిళ్ళు, బాలికలకు నాప్‌కిన్స్ అందించాలని, ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు ప్రత్యేకంగా ఉపా ధ్యాయులను నియమించి పాఠ్యపుస్తకాలు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, నిత్యావసర సరుకుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. అప్‌గ్రేడ్ చేసిన అన్ని పాఠశాలలకు సబ్జెక్టు టీచర్ పోస్టులను మంజూరు చేయాలన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సమస్యలతోపాటు డిఇఓ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.జగన్మోహనరావు, జిల్లా సహాధ్యక్షులు ఎ.కె.వి.రామభద్రం, కె.హరిప్రియ, జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎం.వి.శ్యాంబాబు, ఆర్.రవికుమార్, పి.శివప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, ఎ.విక్టర్, ఐ.వి.సత్యం, ఎస్.రత్నరాజు, కేతా వెంకటేశ్వరరావు, బి.సుభాషిణి, కె.శిరీషా పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యల పరిష్కారంకొరకు సెప్టెంబర్ 29న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



**భీమవరం :** ఉపాధ్యాయ, పాఠశాల సమస్యలు పరిష్కారం కొరకు జిల్లాలో డిఇఓ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 29వ తేదీన ధర్నా జరుగుతుందని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి తెలిపారు. ధర్నా విజయవంతానికి సన్నాహక సమావేశం యుటియఫ్ భీమవరం డివిజన్ కన్వీనర్ సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన భీమవరం యుటియఫ్ కార్యాలయంనందు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర సమస్యలతో పాటు జిల్లా డిఇఓ, జెడ్‌పి, ఏపిజిఎల్ఐ, డిసిహెచ్ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల వినియోగించుకునే సెలవులపై ఆంక్షలు విధించరాదని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి జరిగే ధర్నాలో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయకుమార్, జి.అబ్రహం, రవిచంద్రకుమార్, టి.సురేష్, పి.సత్యనారాయణరాజు,

పి.గణపతి, బ్రహ్మాజి, పి.శ్రీనివాసరాజు, ఆర్.ఆర్.శర్మ, సూర్య నారాయణ, మల్లుల శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కిషోర్, జెఎన్వి హనుమంతరావు, ఎం.ఎం.భాషా, ఎల్ఆర్ శ్రీనివాస్, జి.ఆర్.కె.రాజు, పి.సత్యనారాయణ, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### కేరళ వరద బాధితుల సహాయార్ధం



**గుడ్లవల్లేరు :** యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం నందు సెప్టెంబర్ 6న గుడ్లవల్లేరు మండల శాఖ తరపున అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.శ్రీనివాస్, కె.రత్నం, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శి కెవిల్ శ్రీనాధ్‌కు కేరళ వరద బాధితుల సహాయార్ధం రూ.10116/–లు అందజేశారు. జిల్లా కార్యదర్శి కెవిల్ శ్రీనాథ్ మాట్లాడుతూ యుటియఫ్ ఇచ్చిన పిలుపుమేరకు సామాజిక స్పృహతో స్పందించిన ఉపాధ్యాయులకు మరియు గుడ్లవల్లేరు మండల శాఖకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.గోవర్ధన్, మండల కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### సిపిఎస్ రద్దు కోసం పోరాడుదాం



సిపిఎస్ రద్దయ్యే వరకు పోరాటం ఆపేదిలేదని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో కలిసి నవంబర్ 15న సార్వత్రిక సమ్మె చేయనున్నట్లు రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. యుటియఫ్ గుంటూరు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం సెప్టెంబర్ 23న పిడుగురాళ్ళ మండలంలో నిర్వహించారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.విజయసారధి ఆహ్వానం పలుకగా జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించి పెద్దఎత్తున పోరాటాలు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధిగా వ్యవహరించడం లేదన్నారు. సిపిఎస్ రద్దు కోరుతూ సుదీర్ఘ పోరాటం చేస్తే ప్రభుత్వం దానిని సీరియస్‌గా తీసుకొని దానిని రద్దు చేయకుండా సాగదీసే విధంగా అధ్యయన కమిటీ వేయటం తగదని అన్నారు. ప్రభుత్వం నియమించిన ఆ కమిటీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. డిఎస్సిని ప్రకటించి పూర్తి స్థాయిలో ఖాళీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి మాట్లాడుతూ జిల్లాలో, రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఉద్యమాల్లోకి వస్తున్నారని, సిపిఎస్ పోరాటంలో మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. అఖిలభారత మహిళా ఉపాధ్యాయుల ఫోరం తరుపున దేశవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.


జిల్లా ప్రధానకార్యదర్శి యం.హనుమంతరావు జిల్లా రిపోర్టును ప్రవేశపెట్టారు. ప్రధానంగా కాలాకాలంగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 29న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెద్దఎత్తున పెండింగ్‌లో ఉంటున్నాయని, సిఎఫ్ఎంఎస్, ఎయిడెడ్, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు, పని సర్దుబాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ జిల్లా ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ ఎల్ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 11వ వేతన సంఘం 68% ఫిట్‌మెంట్ ఇవ్వాలని, 34% మధ్యంతర భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, జిల్లా గౌరవాధ్యక్షులు యం.డి.గౌస్, సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ ఖాసీంపిరా, ఎ.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం




జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం యుటియఫ్ జిల్లా కార్యాలయం ఒంగోలునందు జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి అధ్యక్షతన సెప్టెంబర్ 29న నిర్వహించబడినది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్‌పై ఫ్యాప్టో పోరాటం,

శాసనమండలిలో సిపిఎస్ రద్దు కోరకు పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి వివరించారు. రాబోయే రోజులలో సిపిఎస్ రద్దుకొరకు జరిగే అన్ని ఉద్యమాలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియ జేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ అక్టోబరు నెలాఖరులోపు అన్ని మండల / పట్టణ శాఖలు ఆడిట్ మరియు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై డిఇఓ స్పందించకపోతే తరువాతి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుపట్ల ప్రభుత్వం తన వైఖరి ప్రకటించాలని, 34% ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ లు ఇవ్వాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీగడ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో జాప్యాన్ని నివారిం చాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్ టీచర్లకు వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, సహాధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి, పి.రాజసులోచన, కోశాధికారి కె.లక్ష్మి, నారాయణ, జిల్లా ఆఫీసు బేరర్లు, ఆడిట్ కమిటీ, కుటుంబ సంక్షేమ కమిటీ, మండల / పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### శిక్షణా తరగతులు



**కనిగిరి :** యుటియఫ్ కనిగిరి ప్రాంతీయ మండలాల మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లకు సెప్టెంబర్ 16న కనిగిరి ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రామచంద్రారెడ్డి అధ్యక్షతన శిక్షణా తరగతులు జరిగాయి. రాష్ట్ర కౌన్సిలర్ రామిరెడ్డి ఏపిజిఎల్ఐ, జెడ్‌పిపిఎఫ్, జిఐఎస్, హెల్త్‌కార్డ్స్, మెడికల్ బిల్స్ మొ॥ అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమయణారెడ్డి లీవ్‌రూల్స్‌పై, కృష్ణమూర్తి పెన్షన్ రూల్స్, ఎం.వెంకటేశ్వరరెడ్డి కరెంట్ ఎఫైర్స్, మాలకొండారెడ్డి ఉద్యమ తరగతులు నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిలర్ ఖాజారహంతుళ్ళ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తిరుపతిరెడ్డి, మండల శాఖల బాధ్యులు సురేంద్రరెడ్డి, ఖాజా నాయబరసూల్, మాధవ, కొండయ్య, కొండలరావు, రమణారెడ్డి, జిలాని, నారాయణరెడ్డి, షరీఫ్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### విద్యారంగ - ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల అత్యవసర సమావేశం సెప్టెంబర్ 23న జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచటానికి ప్రయత్నిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించటంలో వైఫల్యం చెందిందన్నారు. పదోన్నతులు గత 2 సం॥లుగా ఆగిపోవటంతో ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత ఏర్పడిందన్నారు. దీంతో తాత్కాలిక సర్దుబాటు పేరుతో ప్రాథమి కోన్నత ప్రాథమిక పాఠశాలలనుండి సర్దుబాటు చేయటం హాస్యా స్పదం అన్నారు.



### సెప్టెంబర్ 27న జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా

యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా మాట్లా డుతూ ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల వద్ద విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులం దరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, సహాధ్యక్షుడు డి.క్రిష్ణారెడ్డి, ట్రెజరర్ ప్రసాద్, కార్యదర్శులు చెంగల్ రాజు, పి.మహేష్, మస్తానయ్య, జాబీర్, జి.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటిరియమ్ రిలీఫ్ 34% ప్రకటించాలి
### పిఆర్‌సి 68% ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలి
### పిఆర్‌సి డిసెంబరులోపు వర్తింపచేయాలి

యుటియఫ్ ప్రాంతీయ మండలాల సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 68% ఫిట్‌మెంట్‌తో కలిపి వేతన సవరణ చేయుటకు కమీషనర్‌కు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. అందులో ప్రధానంగా ఐఆర్ 34% ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, సి.వి.రమణ, ఎస్.రామాంజనేయులు, జిల్లా కౌన్సిలర్లు టి.మురళి, చెన్నకేశవ, లక్ష్మినారాయణ, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

### గురజాడ జయంతి ఉత్సవాలు

మహాకవి, సంఘ సంస్కర్త, హేతువాది అయిన గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జయంతోత్సవం జరిగింది. ఈ సందర్భం

గా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ గురజాడ తన రచనలతో సంఘంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలు, బాల్య వివాహాలను తూర్పారపడుతూ ప్రజలను చైతన్య పరచాడనీ, కన్యాశుల్కం నాటకం ద్వారా ఆనాటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న దారుణమైన సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చూపించా డనీ, జనం మాట్లాడే భాషలోనే రచనలు వ్రాయాలనీ, రాజ్యంకంటే దేశమే గొప్పదని భావించి "దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా" అంటూ దేశభక్తి గేయాన్ని రచించాడనీ, "దేశ మంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అంటూ మానవతా వాదాన్ని ప్రపంచానికి తెలియజెప్పాడని అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, మస్తానయ్య, ప్రేమ్‌కుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ మురళీ, కో–కన్వీనర్ మజ్జారి చెన్నకేశవులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దుకై ఆమరణ నిరాహారదీక్షలు




ప్రభుత్వ, ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట గొడ్డలిపెట్టులాంటి సిపిఎస్‌ను రద్దుచేసుకోవడానికి గాంధీ జయంతి అక్టోబర్ 2 నుంచి విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద ఆమరణ నిరాహారదీక్షలు చేస్తున్నట్లు సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాళెం మహేష్‌బాబు, నాగభూషణం మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలిరెడ్డి తెలిపారు. ఎన్‌జిఓ హోమ్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు క్షేత్ర స్థాయి నుండి దేశ రాజధాని వరకు ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుండా కమిటీలంటూ కాల యాపన చేయడం దుర్మార్గమని దీనిని తీవ్రంగా ఖండిస్తూ సిపిఎస్ రద్దు ప్రకటన చేసేవరకు ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. ఉద్యోగుల ఈ ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలుస్తోందని, ఇలాగే మొండి వైఖరితో వెళితే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మనోజ్‌కుమార్, రాజేష్, నరసింహారెడ్డి, బాబు, సుబ్బారెడ్డి, టి.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు, కె.రాజమోహన్, టి.చంద్రశేఖర్ రెడ్డి, అంజాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### అక్టోబరు 23న సిపిఎస్ రద్దుకోసం ఛలో రాజ్‌భవన్



యుటియఫ్ సిపిఎస్ సబ్ కమిటీ సమావేశం జిల్లా కార్యాలయ ంలో నిర్వహించారు. ఈ సమావేవంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి, ఛలో అసెంబ్లీలాంటి అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు అసెంబ్లీలో తీర్మానం చేయకపోవటం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.

సిపిఎస్ రద్దుకోసం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) సిపిఎస్ రద్దుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపా ధ్యాయ సంఘాలతో కలిసి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ కన్వీనర్ మురళీ, కో–కన్వీనర్స్ బి.నాగేశ్వర రావు, చెన్నకేశవులు, జిల్లా కార్యదర్శి వై.మస్తానయ్య, నాయకులు సుజిత్, వీరనారాయణ, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### 29న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా



ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి నిరసనగా యుటియఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప, సహాధ్యక్షులు ఎన్.నాగమణి, రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘవేంద్ర పిలుపు నిచ్చారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో బి.నల్లారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. జిల్లాస్థాయిలో డిఇఓ కార్యాలయంలో ఉపాధ్యాయులు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో వున్నాయని, సమస్యల పరిష్కారం కొరకు జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వీరభద్రయ్య, కౌలన్న, రాజు, రవి, దేవపాలు, దావీదు, పెద్దారెడ్డి, సుధాకర్, రామాంజి, లక్ష్మన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం జిల్లా

### ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాలి



జిల్లాలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డిని యుటియఫ్ ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి వంగర ఎంఇఓపై చర్యలు తీసుకోవాలని, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేయాలని కోరారు. స్వచ్ఛదూత్‌లను కొనసాగించాలని, రెగ్యులరైజేషన్, యాంటిసిడెంట్ వెరిఫికేషన్, హయ్యర్ క్లాస్ అలవెన్సు వంటి విషయాల్లో జాప్యం తగదన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్. మోహనరావు, సిహెచ్.రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్. కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అవినీతి, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయని మండల విద్యాశాఖాధిరులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టండి



అవినీతి, అక్రమాలకు పాల్పడిన వంగర మండల విద్యాశాఖాధి కారి, ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ చైల్డ్‌కేర్ లీవ్ మంజూరును తిరస్కరిస్తున్న పోలాకి మండల విద్యాశాఖాధికారి, పాఠశాల సమయంలో ఉపా ధ్యాయులను ఎంఇఓ కార్యాలయంలో విధులకు వినియోగిస్తున్న కొత్తూరు మండల విద్యాశాఖాధికారి పైన క్రమశిక్షణలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారిని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, యుటియఫ్ రాష్ట్ర డిట్ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, జిల్లా కార్యదర్శి వై.ఉమాశంకర్‌లు డిమాండ్ చేశారు.

సత్వరం సమస్యలు పరిష్కారం చేయకపోతే యుటియఫ్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని గిరిధర్, రవీంద్రలు హెచ్చరించారు.

## తూర్పుగోదావరి జిల్లా

### జీతాల చెల్లింపుకు మార్గం సుగమం



**రాజమహేంద్రవరం :** ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు మార్గం సుగమం అయిందని యుటియఫ్ నగరశాఖ అధ్యక్షులు బి.ఆంజనేయులు తెలిపారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల బిల్లులను ట్రెజరీకి సమర్పించే అధికారాన్ని ఎంఇఓ, డిఓలకు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంజ నేయులు హర్షం ప్రకటించారు. డిడిఓ అధికారాలు వచ్చిన సందర్భంగా అర్బన్ రేంజ్ డిఐ ని కలిసి ఇకపై ఎయిడెడ్ ఉపా ధ్యాయుల జీతాలు ఒకటో తేదీని జమ అయ్యేలా చూడాలని కోరడం జరిగింది. డిఐ దిలీప్ కుమార్ సానుకూలంగా స్పందించా రని, రెండు రోజుల్లో జీతాలు జమ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారని ఆంజనేయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగరశాఖ అధ్యక్షులు బి.ఆంజనేయులు, కార్యదర్శి అలీంబేగ్, జి.కె.ఎన్.వి.రమణ మూర్తి, వరాహగిరి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం సెప్టెంబర్ 29న యుటియఫ్ ధర్నా



విద్యారంగ సమస్యలు, పాఠశాలల సమస్యలు పరిష్కారం కోసం యుటియఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సెప్టెంబర్ 29వ తేదీన యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారికి నోటీసు ఇచ్చినట్లు యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, జిల్లాలో ఉపాధ్యాయులకు భారంగా ఉన్న యాప్‌ల సంఖ్యను కుదించాలని, సర్వీస్ రెగ్యులరైజేషన్, డిక్లరేషన్ ప్రక్రియను చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిఎఫ్ఎంఎస్‌లో ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించడంలో జరుగుతున్న లోపాలను సవరించి వెంటనే ఆగస్టు నెల జీతాలు చెల్లించాలని కోరారు.

జిల్లాలో రేషనలైజేషన్ అదనంగా అవసరమని రేషనలైజేషన్‌లో గుర్తించిన స్కూల్ అసిస్టెంట్స్, పిఇటి పోస్టులు భర్తీ చేయుటకు డిఎస్‌సిలో చేర్చుటకు ప్రతిపాదనలు పంపించాలని కోరారు. నోటీసు అందించిన బృందంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహా రావు, యుటియఫ్ జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### 29న డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా



రాష్ట్ర, జిల్లాస్థాయిలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 29న డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నాగేమల్లేశ్వరరావు, హనుమంతరావులు తెలిపారు. డిఇఓ కార్యాలయంలో ధర్నా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలపై అనేకమార్లు వినతులు అందించినా కొన్ని సమస్యలు పరిష్కారంకాక ఉపాధ్యాయులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీచేయలని, సిఎఫ్ఎంఎస్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెడికల్ బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారి పి. ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.కళాధర్, పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### సిపిఎస్ అరియర్స్ చెల్లింపులు చేయాలి

జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సి–2015 అరియర్స్ చెల్లింపుల్లోని అలసత్వాన్ని తొలగించి సత్వరమే బిల్లులు మంజూరు చేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాళెం మహేష్ బాబు, నాగభూషణం జిల్లా ఖజానాధి కారిని కోరారు. జిల్లా ఖజానా అధికారిని కలిసి క్రింది సమస్యలపై వారు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా సహాధ్యక్షులు మనోజ్‌కుమార్, ఉపాధ్యాయ సిపిఎస్ జిల్లా కన్వీనర్ తుపాకుల మురళీ, కో–కన్వీనర్ చెన్నకేశవులు, ఉపాధ్యాయులు శ్రీధర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### మండల వనరుల కేంద్రాలకు, ఎంఆర్‌సిలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఇవ్వాలి



మండల వనరుల కేంద్రాలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఆవశ్యకత మరియు మంజూరుకు కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ బండ్లపల్లి ప్రతాప్ రెడ్డిని యుటియఫ్ నాయకులు కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ మండల వనరుల కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు 20 సం॥లు గడుస్తున్నా ఉపాధ్యాయుల సర్వీస్ రిజిష్టరు మరియు జీత భత్యాలు చేయుటకు గుమస్తాలను నియమించకపోవటం రాష్ట్ర విద్యాశాఖ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. ఎంఆర్‌సిలలో ఎంఐఎస్ కో–ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఇచ్చిన ప్రభుత్వం గుమస్తాలను ఇవ్వక పోవటం అన్యాయమన్నారు. దీంతో కొన్ని మండల వనరుల కేంద్రాలలో ఉపాధ్యాయ సంఘాలు అండదండలతో గుమస్తాలుగా ఉపాధ్యాయులు చలామణి అవుతున్నారు. దీనిపై ఇటీవల వార్తా పత్రికలలో అనేక కథనాలు వచ్చాయని తెలిపారు. మండలాల్లో గ్రూపులు, ముఠా తగాదాలు, కక్షలు, వేధింపులకు గుమస్తాలుగా ఉన్న ఉపాధ్యాయులు పాల్పడుతున్నట్లు పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం కండ్లుతెరచి ఎంఆర్‌సి గుమస్తాల పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ ఎంఆర్‌సిలలో గుమస్తా లేకపోవటం వలన ఉత్పన్నమవుతున్న సమస్యలను ప్రభుత్వం విద్యాశాఖ కమీషనర్ దృష్టికి తీసుకొనిపోయి గుమస్తా పోస్టులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, గౌరవాధ్యక్షుడు పి.చంద్రశేఖర్, కార్యదర్శులు పి.మహేష్‌బాబు, సి.వి. రమణ, జిల్లా కౌన్సిలర్లు టి.మురళి, శ్రీధర్, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### జిల్లా కేంద్రంలో యుటియఫ్ ధర్నా



ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా యుటియఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29 తేదీన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, ఆన్‌లైన్ యాప్‌లు భారంగా మారడం వల్ల బోధనా కార్యక్రమాలు కుంటు బడుతున్నాయని అన్నారు.

### పాఠశాలల గ్రాంట్ విడుదల చేయాలి



**శిరివెళ్ల :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు 2018-19 విద్యా సంవత్సరానికిగాను పాఠశాల గ్రాంట్ విడుదల చేయాలని యుటియఫ్ నాయకులు కలెక్టర్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. పాఠశాల నిర్వహణకు, బోధనోపకరణాల తయారీకి, కరెంట్ బిల్లుల చెల్లింపు, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా పాఠశాలలో జరిగే కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటివరకు ఎలాంటి గ్రాంట్ అందలేదని వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 4 నెలలు గడుస్తున్నా నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎంసి ఖాతాల్లో ఉన్న అరకొర నిధులను సైతం విద్యా సంవత్సరం ప్రారంభంలో వెనక్కు లాగేసుకున్నారని కలెక్టర్‌కు వివరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ శిరివెళ్ల మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి ప్రసాద్, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, చక్రవర్తి, శివశంకరుడు, రమణకుమార్, రమేష్, యాసిన్‌బాబు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### డిఇఓ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 29న జరుగు ధర్నాను విజయవంతం చేయండి

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని, అందుకు నిరసనగా యుటియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రశాఖ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 29న ధర్నా నిర్వహించనున్నట్లు ధర్నా నోటీసును జిల్లా విద్యాశాఖాధికారికి అందచేసినట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, గౌరవాధ్యక్షుడు నాగేంద్ర బాబు, కార్యదర్శులు కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్, రూత్, దేవేంద్రమ్మ, ప్రమీలమ్మ, ఆడిట్ కన్వీనర్ సాయినాధ్‌బాబులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రం పిలుపు మేరకు రాష్ట్రములోని అన్ని జిల్లాల విద్యాశాఖ కార్యాలయాల ఎదుట రాష్ట్ర, జిల్లా సమస్యల పరిష్కారం కొరకై ధర్నా కార్యక్రమము నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ 2002 సం॥ నుంచి ఎస్.జి మరియు స్కూల్ అసిస్టెంట్ల సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొహిబిషన్‌ను డిక్లరేషన్ సమస్య పరిష్కరించాలని కోరారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్, సిద్ధన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

## 01.04.2018 నుండి 30.06.2018 వరకు
## రిటైరైన / మరణించిన వారి గ్రూపు ఇన్స్యూరెన్స్ లెక్కింపు పట్టిక
## (జిఓ ఎంఎస్ నం.156 ఆర్థిక; తేది.28.09.2018)

| UNIT | Andhra Pradesh State Employees Group Insurance Scheme | | | | | |
|---|---|---|---|---|---|---|
| start year | Accumulated Saving Fund of one unit up to June 2018 | | | | | |
| ↓ | ↓ closing month in the year 2018 ↓ | | | | | |
| | **Jan-18** | **Feb-18** | **Mar-18** | **Apr-18** | **May-18** | **Jun-18** |
| 1984 | 21404.26 | 21550.35 | 21696.49 | 21842.71 | 21991.57 | 22140.50 |
| 1985 | 19607.76 | 19742.46 | 19877.24 | 20012.07 | 20149.34 | 20286.67 |
| 1986 | 17980.21 | 18104.61 | 18229.08 | 18353.61 | 18480.37 | 18607.20 |
| 1987 | 16505.74 | 16620.80 | 16735.93 | 16851.12 | 16968.36 | 17085.68 |
| 1988 | 15169.94 | 15276.54 | 15383.20 | 15489.94 | 15598.56 | 15707.26 |
| 1989 | 13959.77 | 14058.71 | 14157.71 | 14256.77 | 14357.59 | 14458.47 |
| 1990 | 12863.42 | 12955.41 | 13047.47 | 13139.59 | 13233.33 | 13327.14 |
| 1991 | 11870.17 | 11955.87 | 12041.64 | 12127.48 | 12214.81 | 12302.20 |
| 1992 | 10970.35 | 11050.35 | 11130.42 | 11210.55 | 11292.07 | 11373.66 |
| 1993 | 10155.14 | 10229.98 | 10304.89 | 10379.86 | 10456.12 | 10532.45 |
| 1994 | 9389.24 | 9459.20 | 9529.23 | 9599.33 | 9670.63 | 9741.99 |
| 1995 | 8377.90 | 8441.46 | 8505.09 | 8568.78 | 8633.55 | 8698.39 |
| 1996 | 7479.34 | 7537.21 | 7595.15 | 7653.15 | 7663.65 | 7722.69 |
| 1997 | 6680.98 | 6733.80 | 6786.68 | 6839.62 | 6893.44 | 6947.32 |
| 1998 | 5971.65 | 6019.97 | 6068.36 | 6116.81 | 6166.05 | 6215.36 |
| 1999 | 5341.42 | 5385.75 | 5430.15 | 5474.61 | 5519.78 | 5565.02 |
| 2000 | 4780.45 | 4821.23 | 4862.07 | 4902.98 | 4944.53 | 4986.15 |
| 2001 | 4276.14 | 4313.72 | 4351.37 | 4389.08 | 4427.38 | 4465.74 |
| 2002 | 3817.08 | 3851.75 | 3886.50 | 3921.30 | 3956.64 | 3992.04 |
| 2003 | 3397.26 | 3429.28 | 3461.36 | 3493.51 | 3526.14 | 3558.83 |
| 2004 | 3012.49 | 3042.06 | 3071.71 | 3101.42 | 3131.56 | 3161.77 |
| 2005 | 2657.26 | 2684.59 | 2711.98 | 2739.45 | 2767.30 | 2795.21 |
| 2006 | 2329.09 | 2354.34 | 2379.65 | 2405.04 | 2430.77 | 2456.57 |
| 2007 | 2025.90 | 2049.24 | 2072.63 | 2096.10 | 2119.87 | 2143.71 |
| 2008 | 1745.81 | 1767.37 | 1788.99 | 1810.68 | 1832.65 | 1854.68 |
| 2009 | 1487.05 | 1506.97 | 1526.95 | 1547.00 | 1567.30 | 1587.66 |
| 2010 | 1247.99 | 1266.40 | 1284.87 | 1303.40 | 1322.16 | 1340.98 |
| 2011 | 1027.14 | 1044.15 | 1061.22 | 1078.36 | 1095.69 | 1113.08 |
| 2012 | 823.72 | 839.44 | 855.22 | 871.07 | 887.09 | 903.17 |
| 2013 | 637.20 | 651.74 | 666.34 | 681.01 | 695.82 | 710.70 |
| 2014 | 466.08 | 479.53 | 493.05 | 506.63 | 520.34 | 534.12 |
| 2015 | 309.06 | 321.52 | 334.05 | 346.64 | 359.33 | 372.09 |
| 2016 | 164.84 | 176.38 | 187.99 | 199.67 | 211.43 | 223.27 |
| 2017 | 31.70 | 42.40 | 53.17 | 64.00 | 74.91 | 85.88 |
| 2018 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. సమగ్రశిక్షా అభియాన్‌లో స్కూల్ అసిస్టెంట్ (ప్రత్యేక విద్య) సబార్డినేట్ సర్వీస్ రూల్స్
   **జిఓ ఎంఎస్ నం.65 పాఠశాల విద్య; తేది.28.09.2018**
2. 01.04.2018 నుండి 30.06.2018 వరకు రిటైరైన వారికి జిఐఎస్ చెల్లింపు పట్టిక
   **జిఓ ఎంఎస్ నం.156 ఆర్థిక; తేది.28.09.2018**
3. ఉద్యోగుల, పెన్షనర్లు మరియు వారి స్పౌజ్‌లకు మాస్టర్ హెల్త్ చెకప్
   **జిఓ ఆర్‌టి నం.492 హెచ్ఎం & ఎఫ్‌డబ్ల్యు; తేది.27.09.2018.**
4. పాఠశాలలకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడంపై సూచనలు
   **ఆర్‌సి నం.622788/డిఎస్ఇ/డిపి/2018 సిఎస్ఇ తేది.26.09.2018**
5. 01.04.2015 తదుపరి రిటైరైన / పొడిగించిన ఉద్యోగులకు పిఆర్‌సి బకాయిల చెల్లింపుపై వివరణ
   **సర్క్యులర్ మెమో నం.ఫైల్ నం.2-18023/3/2018-హెచ్ ఎస్ఇసి-డిటిఏ; తేది. .09.2018**
6. ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టు భర్తీపై సూచనలు
   **ఆర్‌సి నం.999/ఇఎస్‌టిటి-2-1/2014 సిఎస్ఇ; తేది.25.09.2018**
7. పిపిఓల డిజిటలైజేషన్‌పై ఉత్తర్వులు
   **జిఓ ఆర్‌టి నం.1784 ఆర్థిక; తేది.25.09.2018**
8. 01.07.2017 నుండి పెన్షనర్లకు డిఆర్
   **జిఓ ఎంఎస్ నం.154 ఆర్థిక; తేది.20.09.2018**
9. ఎంఇఓలకు ఎఫ్‌టిఏ పెంపుదల
   **ఆర్‌సి నం.939/ఇఎస్‌టిటి-2/2017 సిఎస్ఇ; తేది.16.08.2018**
10. 01.09.2018 మాస్ క్యాజువల్ లీవు, సాధారణ సెలవుగా పరిగణన
    **ఆర్‌సి నం.ఇఎస్ఇ02-30/20/208-ఏ&ఐ సిఎస్ఇ; తేది.19.09.2018**
11. నేరుగా నియామకం ద్వారా వివిధ శాఖలలో 18450 పోస్టుల భర్తీకి ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్ నం.153 ఆర్థిక; తేది.19.09.2018**
12. 10వ తరగతి ఇంటర్నల్ మరియు ఎస్ఏ-1 పరీక్ష నిర్వహణపై సవరణ ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్ నం.62 విద్య; తేది.18.09.2018**
13. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 01.07.2017 నుండి డిఏ పెంపుదల
    **జిఓ యంఎస్ నం.150 ఆర్థిక; తేది.17.09.2018**
14. ఎంప్లాయి హెల్త్ స్కీమ్‌లో ప్యాకేజి రేట్ల పెంపుదల
    **జిఓ ఎంఎస్ నం.12 హెచ్ఎం & ఎఫ్‌డబ్ల్యు; తేది.10.09.2018**
15. మున్సిపల్ ఉపాధ్యాయుల, ఉద్యోగుల పిఎఫ్ అకౌంట్ల ప్రారంభానికి సూచనలు, విధానాల రూపకల్పనకు కమిటీ ఏర్పాటు
    **ప్రొ.ఆర్.ఓ.సి. నం.6125/2010/జె3 డిఎంఏ; తేది.05.09.2018**
16. మున్సిపాలిటీలో పనిచేసే అవుట్‌సోర్సింగ్ / కాంట్రాక్ట్ ఉద్యోగుల అంత్యక్రియ ఖర్చులు చెల్లింపు పెంపుదల
    **జిఓ ఆర్‌టి నం.837 మున్సిపల్; తేది.04.09.2018**

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

### కరువు భత్యం పట్టిక

**జిఓ ఎంఎస్ నం.150 ఆర్థిక; తేది.17.09.2018**

| వేతన స్కేళ్ళు | డిఏ 24.104% | నూతన డిఏ 25.676% | తేడా |
|---|---|---|---|
| 13000 | 3134 | 3338 | 204 |
| 13390 | 3228 | 3438 | 210 |
| 13780 | 3322 | 3538 | 217 |
| 14170 | 3416 | 3638 | 223 |
| 14600 | 3519 | 3749 | 230 |
| 15030 | 3623 | 3859 | 236 |
| 15460 | 3726 | 3970 | 243 |
| 15930 | 3840 | 4090 | 250 |
| 16400 | 3953 | 4211 | 258 |
| 16870 | 4066 | 4332 | 265 |
| 17380 | 4189 | 4462 | 273 |
| 17890 | 4312 | 4593 | 281 |
| 18400 | 4435 | 4724 | 289 |
| 18950 | 4568 | 4866 | 298 |
| 19500 | 4700 | 5007 | 307 |
| 20050 | 4833 | 5148 | 315 |
| 20640 | 4975 | 5300 | 324 |
| 21230 | 5117 | 5451 | 334 |
| 21820 | 5259 | 5603 | 343 |
| 22460 | 5414 | 5767 | 353 |
| 23100 | 5568 | 5931 | 363 |
| 23740 | 5722 | 6095 | 373 |
| 24440 | 5891 | 6275 | 384 |
| 25140 | 6060 | 6455 | 395 |
| 25840 | 6228 | 6635 | 406 |
| 26600 | 6412 | 6830 | 418 |
| 27360 | 6595 | 7025 | 430 |
| 28120 | 6778 | 7220 | 442 |
| 28940 | 6976 | 7431 | 455 |
| 29760 | 7173 | 7641 | 468 |
| 30580 | 7371 | 7852 | 481 |
| 31460 | 7583 | 8078 | 495 |
| 32340 | 7795 | 8304 | 508 |
| 33220 | 8007 | 8530 | 522 |
| 34170 | 8236 | 8773 | 537 |
| 35120 | 8465 | 9017 | 552 |
| 36070 | 8694 | 9261 | 567 |
| 37100 | 8943 | 9526 | 583 |
| 38130 | 9191 | 9790 | 599 |
| 39160 | 9439 | 10055 | 616 |
| 40270 | 9707 | 10340 | 633 |

| వేతన స్కేళ్ళు | డిఏ 24.104% | నూతన డిఏ 25.676% | తేడా |
|---|---|---|---|
| 41380 | 9974 | 10625 | 650 |
| 42490 | 10242 | 10910 | 668 |
| 43680 | 10529 | 11215 | 687 |
| 44870 | 10815 | 11521 | 705 |
| 46060 | 11102 | 11826 | 724 |
| 47330 | 11408 | 12152 | 744 |
| 48600 | 11715 | 12479 | 764 |
| 49870 | 12021 | 12805 | 784 |
| 51230 | 12348 | 13154 | 805 |
| 52590 | 12676 | 13503 | 827 |
| 53950 | 13004 | 13852 | 848 |
| 55410 | 13356 | 14227 | 871 |
| 56870 | 13708 | 14602 | 894 |
| 58330 | 14060 | 14977 | 917 |
| 59890 | 14436 | 15377 | 941 |
| 61450 | 14812 | 15778 | 966 |
| 63010 | 15188 | 16178 | 991 |
| 64670 | 15588 | 16605 | 1017 |
| 66330 | 15988 | 17031 | 1043 |
| 67990 | 16388 | 17457 | 1069 |
| 69750 | 16813 | 17909 | 1096 |
| 71510 | 17237 | 18361 | 1124 |
| 73270 | 17661 | 18813 | 1152 |
| 75150 | 18114 | 19296 | 1181 |
| 77030 | 18567 | 19778 | 1211 |
| 78910 | 19020 | 20261 | 1240 |
| 80930 | 19507 | 20780 | 1272 |
| 82950 | 19994 | 21298 | 1304 |
| 84970 | 20481 | 21817 | 1336 |
| 87130 | 21002 | 22371 | 1370 |
| 89290 | 21522 | 22926 | 1404 |
| 91450 | 22043 | 23481 | 1438 |
| 93780 | 22605 | 24079 | 1474 |
| 96110 | 23166 | 24677 | 1511 |
| 98440 | 23728 | 25275 | 1547 |
| 100770 | 24290 | 25874 | 1584 |
| 103290 | 24897 | 26521 | 1624 |
| 105810 | 25504 | 27168 | 1663 |
| 108330 | 26112 | 27815 | 1703 |
| 110850 | 26719 | 28462 | 1743 |

గమనిక : 01.07.2017 నుండి 31.08.2018 వరకు బకాయిలు పిఎఫ్‌కు జమ. నగదు చెల్లింపు 01.09.2018 నుండి

# ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## యు.టి.యఫ్. తూర్పుగోదావరి జిల్లా శాఖ

### తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు


చిట్టూరి వీర వరప్రసాద్, సామర్లకోట


ఎన్. నాగేశ్వరరావు, ఐ.పోలవరం


అంబటి శ్రీనివాసరావు, కపిలేశ్వరపురం


చింతా శ్యాంకుమార్, ఆత్రేయపురం


పి.వి.వి.సత్యనారాయణ, జగ్గంపేట


వి.వి.ఆర్.కె. అర్జునరావు, అమలాపురం


ముత్యాల మాణిక్యాంబ, కపిలేశ్వరపురం


ఎన్. రామకృష్ణ కిరణ్, గొల్లప్రోలు


బి. కామరాజు, సీతానగరం


పి.కొండలరావు, అల్లవరం


సి.హెచ్. వెంకట సూర్యావతి (సుజాత), ప్రత్తిపాడు


కొమ్ము వీరాస్వామి, అనపర్తి


సి.హెచ్.ఎస్.వి.రమణమూర్తి, రాజమండ్రి రూరల్


జి.సుందర్రావు, ఏలేశ్వరం


బిక్కిన వీర్రాజు, గండేపల్లి


గంధం. అనంతలక్ష్మి, కిర్లంపూడి


కె.పద్మావతి, కరప


పి.శ్రీనివాసరావు, అడ్డతీగల


నాదెళ్ల కన్నబాబు, కిర్లంపూడి


వి. రత్నం, పి.గన్నవరం


కేశవరపు అప్పారావు, తాళ్ళరేవు

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 08/10/2018 Dt. of Posting 11,12/10/2018 No.of Pages : 44 Licence No. D/VJ/159/2018-20

# పెండింగ్ సమస్యల పరిష్కారానికై జిల్లా కేంద్రాలలో ధర్నాలు



ఏలూరులో



ఒంగోలులో



చిత్తూరులో



కాకినాడలో



విశాఖపట్నంలో



విజయనగరంలో



మచిలీపట్నంలో



గుంటూరులో



అనంతపురంలో



కర్నూలులో



నెల్లూరులో



శ్రీకాకుళంలో



సిపిఎస్ రద్దుకోసం ఫ్యాప్టో ఛలో అసెంబ్లీ

To

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao